పీఎం 'మిత్ర'లో

కేఎంటీపీ ఎంపిక

- రూ.500 కోట్లు 5ఎఫ్ విజన్‌తో అభివృద్ధి
- విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు రంగం సిద్ధం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో గీసుగొండ మండలంలో శాయంపేట, సంగెం మండలం చింతలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ (కేఎంటీపీ)ను కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ రీజియన్ అండ్ అప్పారెల్ (పిఎం మిత్ర) పథకం కింద ఎంపిక చేసింది. దీంతో పార్క్ అభివృద్ధిపై ఆశలు చిగురించాయి. ఈ పథకం కింద ఇక్కడ మౌళిక వసతుల కల్పనకు సుమారు రూ.500 కోట్లు రానున్నాయి. ఈ పార్కుకు 2017లో సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసిన నాటి నుండి ఈ పార్క్ అభివృద్ధిపై స్థానికులు పెద్ద ఎత్తున ఆశలు పెంచుకున్నారు. 2,000-3,000 ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలిదశలో 1,200 ఎకరాల భూమిని సేకరించింది. నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్ర ప్రభుత్వానికి మౌళిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూనే వుంది. 4 ఏండ్ల అనంతరం కేంద్ర ప్రభుత్వం పిఎం మిత్ర పథకం కింద ఈ పార్క్‌ను ఎంపిక చేయడం పట్ల స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతుంది. 5ఎఫ్ విజన్‌తో ఈ పిఎం మిత్ర పథకానికి రూపకల్పన చేశారు. 5ఎఫ్ అంటే ఫామ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్‌గా పేర్కొన్న కేంద్రం ఈ మేరకు టెక్స్‌టైల్స్ పార్క్‌ల అభివృద్ధికి ఈ పథకాన్ని ప్రకటించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించేలా పిఎంమిత్ర పథకాన్ని రూపొందించారు. ఈ పథకం కింద కెఎంటిపికు మరో రూ.300 కోట్లు కాంపిటేటివ్ ఇన్‌సెంటివ్ సపోర్ట్ (సిఐఎస్) కింద ఇవ్వనున్నారు.

వరంగల్ జిల్లా గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో 1,200 ఎకరాల్లో తొలి దశలో ఏర్పాటైన కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ రీజియన్ అప్పారెల్ (పిఎం మిత్ర) కింద ఎంపిక కావడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో హర్షం వ్యక్తమవుతుంది. దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల నుండి 18 ప్రతిపాదనలు ఈ పథకాన్ని వర్తింప చేయాలని రాగా 7 రాష్ట్రాల్లోని టెక్స్‌టైల్స్ పార్క్‌లను ఎంపిక చేశారు. ఇందులో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ ఒకటి. ఈ పథకం కింద రూ.500 కోట్లు మౌళిక వసతుల కల్పనకు మంజూరు కానున్నాయి. మరో రూ.300 కోట్లు కాంపిటేటివ్ ఇన్‌సెంటివ్ సపోర్ట్ (సిఐఎస్) కింద రానున్నాయి. ఈ పథకం కింద 1000 ఎకరాల భూమిని సేకరించాల్సి వుండగా, కెఎంటిపికి తొలిదశలో ఇప్పటికే 1,200 ఎకరాల భూమిని సేకరించి పెట్టారు. రెండో దశలో మరికొంత భూమిని సేకరించనున్నారు. రాష్ట్రంలో ప్రతియేటా 60 లక్షల పత్తి బేళ్లను ఉత్పత్తి చేస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే 3వ రాష్ట్రంగా తెలంగాణ అగ్రస్థానంలో వుండడం గమనార్హం. ఈ పార్క్‌ను అభివృద్ధి చేసి ఫామ్ నుండి ఫైబర్, ఫ్యాక్టరీ, ఫ్యాషన్, ఫారిన్‌కు ఎగుమతి చేసేలా వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కసరత్తు చేస్తున్నారు. ఈ పార్క్ అభివృద్ధితో స్పిన్నింగ్, వీవింగ్, నిట్టింగ్, ప్రాసెసింగ్, డైయింగ్, ప్రింటింగ్ తదితర యూనిట్లన్నీ ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు.

22 కంపెనీలతో ఒప్పందాలు

కెఎంటిపిలో పెట్టుబడులు పెట్టడానికి ఇప్పటికే 22 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ మేరకు ఆ కంపెనీలు రూ.3,900 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చి ఒప్పందాలు చేసుకున్నారు. తద్వారా 27 వేల ప్రత్యక్ష, 50 వేల పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

యంగ్ వన్ కార్పొరేషన్

దక్షిణ కొరియా దేశానికి చెందిన ప్రసిద్ధ యంగ్ వన్ కార్పొరేషన్ కంపెనీ కెఎంటిపిలో 267 ఎకరాల భూమిలో రెండు ప్లాంట్‌లను ఏర్పాటు చేయనుంది. సుమారు రూ.3,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 20 వేల మందికి ఈ కంపెనీలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కంపెనీ తొలి దశలో ఇక్కడ రెండు కంపెనీలు పెడుతుండగా, రెండో దశలో మరో మూడు కంపెనీలను ఏర్పాటు చేయనుంది.

ఈ ఏడాది నుండే 'కైటెక్స్' ఉత్పత్తి..

కేరళకు చెందిన కైటెక్స్ గార్మెంట్స్ కంపెనీ ప్రపంచంలోనే చిన్నారుల వస్త్ర ఉత్పత్తిలో రెండోస్థానంలో వున్న కంపెనీ. ఈ కంపెనీ కెఎంటిపిలో 177 ఎకరాల్లో ఫ్యాక్టరీని నిర్మిస్తుంది. రూ.2,400 కోట్ల పెట్టుబడులు ఈ కంపెనీ పెట్టనుంది. మరో రూ.600 కోట్లతో చిన్నారుల సాక్స్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయనుంది. 2023 జూన్ లేదా జూలై నాటికి ఉత్పత్తి ప్రారంభించడానికి వేగంగా పనులు జరుగుతున్నాయి. ఈ కంపెనీలో 28 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇందులోనూ అత్యధికంగా మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ప్రారంభమైన గణేష్ ఎకోస్పియర్ కంపెనీ

పార్క్‌లో ఇప్పటికే ఏర్పాటైన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గణేష్ ఎకోస్పియర్ కంపెనీని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఇది పాలి ఇథైల్ తెరాప్తాలేట్ (పిఇటి) బాటిల్ రీసైక్లింగ్ కంపెనీ. ఈ పరిశ్రమ రూ.350 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైంది. ఇక్కడ ఈ కంపెనీ 50 ఎకరాల్లో రెండు ప్లాంట్‌లను ఏర్పాటు చేసింది. ఇక్కడ పాలిస్టర్ ఫైబర్, యార్న్‌ను ఉత్పత్తి చేస్తుంది.

నందన్ డెనిమ్ కంపెనీ (చిరిపాల్ గ్రూప్)

పార్క్‌లో నందన్ డెనిమ్ కంపెనీని ఏర్పాటు చేయడానికి ఆ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ కంపెనీ ఇక్కడ రూ.700 కోట్ల పెట్టుబడులను పెట్టనుంది. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

సోలాపూర్ నుండి తిరుగుముఖం

మహారాష్ట్రలోని సోలాపూర్‌కు గతంలో వలస పోయిన పలువురు చేనేత కార్మికులు కెఎంటిపిలో చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు చేసుకున్నారు. సుమారు 35 మందికి 500 నుండి 700 గజాల ప్లాట్లను ఏర్పాటు చేసి ఇవ్వడానికి టిఎస్‌ఐఐసి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పిఎంమిత్ర పథకం కింద నిధులు మంజూరైతే పార్క్‌లో పనులు మరింత వేగవంతం కానున్నాయి. గత నాలుగేండ్లుగా ఉపాధి అవకాశాలు వస్తాయని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న స్థానికులకు పిఎం మిత్ర పథకం వర్తింపు ఆనందాన్నిచ్చింది. ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజావాణి అర్జీలు పరిష్కారించాలి : కలెక్టర్

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



ప్రజావాణి అర్జీలను వేంటనే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్, లోకల్ బాడీ ఇలా త్రిపాఠీ, డిఆర్వో రమాదేవితో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ నేరుగా స్వీకరించారు. సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 36 రాగా అందులో 15 రెవిన్యూ శాఖకు సంబంధించినవి, జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ కు సంబంధించినవి 7 ఇతర శాఖలకు సంబంధించినవి 14 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివద్ధి పనులపై శాఖల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రతి మండలంలోని పెండింగ్లో ఉన్నా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నివేదికలు రూపొందించాలన్నారు. ప్రతిరోజు ఇంటింటికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చిన్న పిల్లల ఎదుగుదల కోసం, పౌష్టికాహారం లోపంతో ఉన్న విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ సూచించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ప్రెస్క్రిప్షన్ కళ్ళ అద్దాలు పంపిణీ ఎలా జరుగుతున్నది, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ప్రతి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో జ్వర సర్వే నిర్వహించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. బండారుపల్లి గ్రామంలో నిర్మాణం చేస్తున్న మినీ స్టేడియం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారిని ఆదేశించారు.పదవ తరగత పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల హాజరు శాతం పరిశీలించాలని , హాస్టల్లోనూ విద్యార్థులకు అందిస్తున్న వసతులను పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగ పద్మజ, జెడ్పి సిఈఓ ప్రసూన్నరాణి, సీపీఓ ప్రకాష్, డీసీఓ సర్దార్ సింగ్, డివైహెచ్ఓ విజయభాస్కర్, ఎస్సి వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఎంవి ఐ శ్రీనివాస్, డివైయస్ఓ వెంకటరమణ చారి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపిఓ ఆశాలత, సిపిఓ కె.శామ్యూల్, డీఆర్‌డీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

- సమావేశానికి మంత్రి సత్యవతి రాథోడ్ హాజరు

నవతెలంగాణ - ములుగు



జిల్లా కేంద్రంలో నేడు జరిగే ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంఛార్జి మంత్రి సత్యవతి రాథోడ్, పర్యవేక్షకులు అరికే నర్సారెడ్డి హాజరవుతారని జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ సోమవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్ లో మంగళవారం ఉదయం 10 గంటలకు సమ్మేళనం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, మండల ఇంచార్జీలు ,జడ్పిటిసిలు, ఎంపీపీలు,మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు,డీసీసీబీ సభ్యులు ,పిఎసిఎస్ చైర్మన్లు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు , రైతుబంధు మండల అధ్యక్షులు, జిల్లా ప్రోటోకాల్ నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు, ఆత్మ చైర్మన్లు, దేవాదాయ చైర్మన్లు అందరూ తప్పక హాజరు కావాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి అందరూ తప్పక సకాలం లో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
మంగళవారం 20 మార్చి 2023

నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-చిట్యాల

పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని నార్ల రాజు ఇంటి ఆవరణలో గ్రామానికి చెందిన చిలుముల శ్రీనివాస్ నేపాలి రాజేష్ సాదా మొగిలి పిట్టల రవి గుర్రం అరవిందు అయిదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేశామన్నారు.వారిని పట్టుకుని వారి నుండి 1450 రూపాయలు స్వాధీన పరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు .

వడగళ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం



నవతెలంగాణ-చిట్యాల

మూడు రోజుల నుండి వడగండ్ల వానలతో మిర్చి, మొక్కజొన్న,మామిడి రైతులు మండల వ్యాప్తంగా తీవ్రంగా నష్టపోయారు. చేతికందొస్తుందనుకున్న పంట నేలపాలైందని రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. మండలవ్యాప్తంగా చిట్యాల రామచంద్రాపురం ముచినిపర్తి చల్లగరిగ గోపాలపురం కైలాపూర్ చింతకుంట రామయ్యపల్లి జూస్ సింగ్ పల్లి గ్రామాల్లో మిర్చి, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా రైతులు కొంగర సదాశివరావు, క్యాతం భూమయ్య క్యాతం రాజయ్య, అల్లం రాములు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి పంట పెట్టుబడులు పెట్టామని తెలిపారు. నేడు పంటలు దెబ్బతిన్నాయని అప్పులు ఎలా తీర్చాలని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

: అల్లం రాములు, మిర్చీ రైతు, చిట్యాల



5 ఎకరాల మిర్చి తోట వేయడం జరిగింది అని తెలిపారు రాళ్ల వానతో పంట పూర్తిగా నాశనం అయిందని వ్యక్తం చేశారు ప్రభుత్వం ఎలాగైనా ఆదుకోవాలి.

రెండెకరాల్లో మొక్కజొన్న నేలపాలైంది

: కొంగర సదాశివరావు, రైతు



నేను రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాను. వడగండ్ల వాన కారణంగా పూర్తిగా నేలపాలైంది. ఏమి చేయాలో దిక్కుతోచట్లేదు. ప్రభుత్వం ఎలాగైనా మమ్మల్ని ఆదుకోవాలి.

ఐదెకరాల్లో నష్టం వాటిల్లింది

: క్యాథమ్ రాజయ్య, రైతు



నేను 5 ఎకరాల్లో మామిడి తోట వేశాను. అకాల వర్షం వడగళ్ల వాన కారణంగా మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయి. దీంతో మాకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. రైతులను ప్రభుత్వం ఎలాగైనా ఆదుకోవాలి.



ప్రభుత్వం పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతుల్ని ఆదుకోవాలని కోరారు. అలాగే రామచంద్రాపురం మిర్చి రైతులు ఖ్యాతం భూమయ్య, వరలక్ష్మి మాట్లాడుతూ ఒక ఎకరం మిర్చి పంట వేసామని,సుమారు రెండు లక్షల 50 వేల వరకు పెట్టుబడి అయిందని తెలిపారు. మిర్చి తోట ఆలస్యంగా పెట్టడం వల్ల 20 క్వింటాళ్ల పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. సుమారుగా 15 గంటల మిర్చి రాలిపోయిందని, ఐదు లక్షల రూపాయల నష్టం వాటిలిందని పేర్కొన్నారు.

గుడిసె వాసులు, రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-సుబేదారి



మార్చి 18న రాత్రి కురిసిన అకాల వర్షంతో పేదలు వేసుకున్న గుడిసెలు నీటమునిగి కూలిపోయిన వారికి ప్రభుత్వం 25 కిలోల బియ్యం, ప్రతి ఇంటికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి గుడిసె కాలనీలను అభివద్ధి చేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు.సోమవారం పార్టీ జిల్లా ప్రతినిధి బందం జిల్లా కలెక్టర్‌ని కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ పాలకులు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో ఇండ్ల కిరాయి కట్టలేక గత సంవత్సరం నుండి పేదలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. అక్కడి నుండే కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాగా అకాల వర్షం వల్ల గుడిసెలు కూలిపోవడమేకాకుండా గుడిసెల్లోకి వర్షం నీళ్లచేరి పేదల బట్టలు, బియ్యం, నిత్యవసర సరుకులు నీటిమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా కోట చెరువు, పిఎఫ్ ఆఫీస్, గోపాలపురం చాపల కేంద్రం పెగడపల్లి రింగురోడ్డు,ఎల్కతుర్తి తదితర భూ పోరాట కేంద్రాలలో పేదలు వర్షంతో ఇబ్బంది పడ్డారన్నారు. ప్రభుత్వం తక్షణమే వారిని ఆదుకోవాలని మన డిమాండ్ చేశారు. గుడిసె కాలనీలను అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. 58 జీవో ప్రకారంగా ఇంటి పట్టాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో జిల్లాలో రైతులు వేసిన పంటలు దెబ్బతిన్నాయని, జిల్లా వ్యాప్తంగా సర్వే చేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి,వాంకుడోత్ వీరన్న, జి రాములు, మంద సంపత్, నాయకులు రాజేందర్, వెంకటేష్ ,కిషోర్ కుమారస్వామి సుకర్ల తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్ల అరెస్ట్.. 3 కిలోల ఎండుగంజాయి స్వాధీనం

- వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్


నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వరంగల్‌కు అక్రమంగా గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న 3గ్గురు గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి నుండి రూ.60వేల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ పోలిస్ కమిషనర్(సీపీ) ఏవీ రంగనాథ్ తెలిపారు. సోమవారం హన్మకొండలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది, మిల్స్‌కాలనీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఖిలావరంగల్ రాతికొండ వద్ద కమ్మంపాటి సుమంత్, పాకాల సాయికుమార్, ములుగు వికాస్ ఎలియాస్ విక్కీల నుండి 3వ కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారన్నారు. కమ్మంపాటి సుమంత్ వరంగల్ శివనగర్ వాసి అని, ఇతనిపై గతంలో కేసులున్నాయన్నారు. వృత్తిరీత్యా కరీంనగర్‌లో వుంటూ కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకుంటూ ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాడు. గంజాయి కొనుగోలు చేసేందుకు కరీంనగర్ నుండి బయలుదేరే ముందు తన పాత స్నేహితుడు పాకాల సాయికుమార్, ములుగు వికాస్‌లకు సమాచారం తెలిపి ముగ్గురు కలిసి వరంగల్ నుండి మహబూబాబాద్, భద్రాచలం మీదుగా కలిమెల ఒరిస్సాకి స్కూటి మీద చేరుకున్నారు. అక్కడ మొద్దు ఎలియాస్ భాయి దగ్గర గంజాయి కొనుగోలు చేసి తిరిగి వరంగల్‌కు చేరుకుని అవసరమైన వారికి 100 గ్రాముల గంజాయి ప్యాకెట్‌ల రూపంలో రూ.500, రూ.700, రూ.1000 చొప్పున అమ్మేవారు. శివనగర్, కాశిబుగ్గ, కరీమాబాద్, ఖిలా వరంగల్, చింతల్, లేబర్ కాలనీ ప్రాంతాలలో విక్రయాలు జరిపారు. వారిని విచారించగా 15 మంది గంజాయిని విక్రయించే వారిని, 50 మంది గంజాయి తాగే వారిని గుర్తించారు. వారు ఖిలావరంగల్ రాతికొండ వద్దకు వస్తున్నారనే పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. ముగ్గురు గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.60 వేల విలువైన 3 కిలోల గంజాయి, 2 సెల్‌ఫోన్లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అమ్మేవారిపై కమిషనరేట్ వరంగల్ డివిజన్ పరిధిలో కేవలం ఈ ఒక్క నెలలోనే 6 పోలీసు స్టేషన్‌లలో 14 మందిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సీపీ తెలిపారు. స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనిబరిచిన ఎసిపి డాక్టర్ జితేందర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎస్సైలు లవన్‌కుమార్, నిస్సార్ పాషా మరియు కానిస్టేబుళ్లు రాజేశ్, రాజు, భిక్షపతి, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, నవీన్‌లను పోలీసు కమిషనర్ అభినందించారు.

నకిలీ వే బిల్లులతో అక్రమంగా ఇసుక తరలింపు

- ఘరానా ముఠాలోని10 మంది అరెస్ట్,
- పరారీలో మరో నలుగురు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



నకిలీ వే బిల్లులను రూపొందించి అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఖజానకు గండి కొడుతున్న 14 మంది సభ్యులు గల ఘరానా ముఠాలో 10 మందిని అరెస్ట్ చేయగా, మరో 4గురు పరారీలో వున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. సోమవారం హన్మకొండలోని పోలీసు కమిషనరేట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. వీరిలో ఎక్కువ మంది లారీ డ్రైవర్లు, ఓనర్లున్నారని తెలిపారు. ఆ వాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరి నుండి 65 నకిలీ వే బిల్లులు, 16 టిఎస్‌ఎండిసి స్టాంప్స్, 1 లాప్‌టాప్, 11 సెల్‌ఫోన్లు, రూ.41 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అక్రమ వే బిల్లులను రూపొందించి రూ.30 కోట్ల ప్రజాధనానికి గండికొట్టారన్నారు. మంచిల్ల వెంకటేశ్, పర్లపల్లి శ్రీకాంత్, ఎదుల కిరణ్‌కుమార్, గంట ప్రదీప్‌రెడ్డి, రాజశేఖర్ గౌడ్, షేక్ ఇమ్రాన్, బండమీది స్వామి, ఆరుట్ల రాజు, బూడిద శివ, జోగు సైదులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారన్నారు. చరణ్‌గౌడ్, ఎన్నమల్ల రాకేశ్, ముత్యాల రామన్న, బచనగోని యాదగిరి పరారీలో వున్నారన్నారు. వీరిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన టాస్క్‌ఫోర్స్ జితేందర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మట్టెవాడ, కాకతీయ యూనివర్సిటీ, ధర్మసాగర్, ఎస్సైలు శంకర్, ఫిలిప్‌రాజు, విజయ్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు లవణ్ కుమార్, నిస్సార్ పాషా, టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ స్వర్ణలత, కానిస్టేబుళ్లు సురేష్, శ్యామ్, నవీన్, కరుణాకర్, ప్రభాకర్, రాజేందర్‌రెడ్డి, భిక్షపతి, రాజేశ్, రాజు, శ్రీను, శ్రవణ్, నాగరాజులను పోలీసు కమిషనర్ అభినందించారు.

నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులని ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పస్రాలో రాత్రి కురిసిన భారీ వర్షం ఈదురు గాలులకు మిర్చి, వరి రైతులు నష్టపోయిన పంటల్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల ములుగు జిల్లాలో వేలాది ఎకరాల్లో కోసిన మిర్చి, మిర్చి మొక్కలు పడిపోయి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకు లక్ష రూపాయలు దాకా పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల పూర్తిగా దెబ్బ తిందని అన్నారు. జిల్లాలో వరి కూడా పొట్ట దశలో ఉన్నదని రాత్రి పడిన ఈదురు గాలులు వడగండ్ల వానకు పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో అన్ని మండలాలలో నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, ఖ్యాతం సూర్యనారాయణ, అశోక్, సంకినేని రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వమే ఆదుకోవాలి : జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

మండలంలో వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. బుద్దారం గ్రామానికి చెందిన బూడిగొండ రవి 4 ఎకరాలల్లో మిర్చి పంట వేయగా 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి 80 శాతం పంట నష్టం జరిగిందని వాపోయాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులందరికీ మిర్చి ఎకరాకు రూ.70,000, మొక్కజొన్న ఎకరాకు రూ.50,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, సర్పంచ్ గండ్ర ఆగం రావు,నాయకులు మాల భద్రయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.40వేల ఆర్థికసాయం అందించాలి

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల కురిసిన వడగండ్ల వాన కారణంగా పంట నష్టపోయిన రైతులకు 40 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో వడగండ్ల వాన కారణంగా నష్టపోయిన రైతుల పంటలను ఆయన పరిశీలించారు రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగండ్ల వాన రైతులకు తీవ్ర చేకూర్చిందన్నారు రైతుల మిరప మొక్కజొన్న మామిడి పంటలకు ఎకరాకి రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు కొద్ది రోజుల్లోనే చేతికద్దుతుంది అనుకున్న పంట వడగండ్ల వాన రైతుల నట్టేట ముంచిందన్నారు వడగళ్ల వానల వల్ల నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం ఆదుకొని ఎకరానా 40000 చొప్పున రైతు సహాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి : ప్రజా సంఘాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల అకాలంగా కురిసిన వడగాండ్ల వానతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పీక కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో రెండు మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా వివిధ మండలాలలో రైతులు వేసుకున్న మిర్చి, మొక్కజొన్న, తదితర పంటలు నేలకొరిగి తడిసి ముద్దై నష్టం వాటిల్లిందన్నారు. మూడు సంవత్సరాలకాలంగా అకాల వర్షాలకు గాని, వివిధ చీడ పీడలకు గురి ఐన, పంటలకు నష్టపరిహారం ఇవ్వడం లేదని అన్నారు. కేంద్రం నష్టపరిహారం ఇవ్వడానికి రూ.188 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినా నష్టపరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా కూడా అమలు చేయడం లేదన్నారు. కౌలు రైతులకు మాత్రం పూర్తిగా నష్టం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు బుర్రి కుమారస్వామి, శంకర్ పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-రేగొండ

నాలుగు రోజులుగా మండలంలో కురిసిన అకాల, వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులు పసుల వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మొక్కజొన్న, వరి పంటలకు అధిక మొత్తంలో నష్టం వాటిల్లిందని, రైతులకు పంట చేతికి వచ్చే సమయానికి ఇలా జరగడం బాధాకరం అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

వడగండ్ల వానతో భారీగా పంట నష్టం

నవతెలంగాణ-గణపురం

మండలంలో గత మూడు రోజులుగా వడగండ్ల వాన, రాళ్ల వర్షం కురియడంతో మండలమంతా అతలాకుతలంగా మారింది. రైతుల పంటలు దెబ్బ తినడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మండలంలోని మిర్చి పంటలు 90 శాతం వరకు నష్టపోయినట్లు రైతులు విలపిస్తున్నారు. మామిడి తోటల్లో కాయలు మొత్తం నేలరాలిపోయాయి. వరి పంట నేలకొరిగింది. పలువురి రేకుల ఇండ్లు పగిలిపోయాయి. నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

సర్వే చేపట్టి నష్టపరిహారం చెల్లించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మూడు రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను అగ్రికల్చర్, ఆర్టికల్చర్ శాఖలతో ప్రత్యేక కమిటీలు వేసి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఎండి దావూద్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. పంట నష్టాన్ని అంచనా వేసి వివరాలన్నీ ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కోరారు. అలాగే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోయాయని, వెంటనే మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించాలని కోరారు.


అనునిత్యం ఉద్యమస్వరం
నవతెలంగాణ
2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
మంగళవారం 21 మార్చి 2023





కిరాణం షట్టర్‌ను ఢీ కొట్టిన బూడిద లారీ

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన కిరాణం షెటర్‌ను సోమవారం బూడిద లారీ ఢీ కొట్టింది. విద్యుత్ కేంద్రం సమీపం పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి సమీపంలో ఓ వ్యక్తి కిరాణం డబ్బాను ఏర్పాటు చేసుకొని షాపును నడుపుతున్నాడు. ఈ క్రమంలో షాపు షట్టర్లు తాళాలు వేసుకొని ఉండగా అతివేగంగా వచ్చిన బూడిదలారి ఆ డబ్బాను ఢీకొట్టింది. దీంతో కిరాణం షాపు డబ్బా కొంత దెబ్బతిందని చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు.



ఒక్క అవకాశం ఇవ్వండి : జీఎస్ఆర్

నవతెలంగాణ-రేగొండ

ప్రజలు తనకు ఒక అవకాశం ఇస్తే పాలేరుగా, సేవకుడిగా పని చేసి భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్రసత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని హాత్ సే హాత్ జోడు యాత్ర లింగాల, కోటంచ, జోగయ్యపల్లి, పోషంపల్లి, మడత పల్లి, పొనగల్లు గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో కొనసాగింది. ముఖ్యఅతిథిగా సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ అన్ని వర్గాలను మోసం చేసిందని అన్నారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వాల వైఫల్యాలను రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప ఎలాంటి ప్రయోజనాలు లేవని దుయ్యబట్టారు.కేంద్రం బీజేపీ సర్కారు దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో చేపట్టబోయే మేనిఫెస్టో వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు పర్సెంటేజీల మీద, ఏకాగ్రత గ్రామాల అభివద్ధిపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూటోజు కిష్టయ్య, కనకం రమేష్, మేకల భిక్షపతి, పత్తి తిరుపతి, బానోత్ రవీందర్, మొట్టే కిరణ్, సూరం వీరేందర్, పొనుగోటి వీరబ్రహ్మం, గండి తిరుపతి, ములుకనూరి భిక్షపతి, కూతురు దేవేందర్, బొజ్జం రవి, నాంసాని రాంబాబు, నాయకులు ఉన్నారు.



కనీస వేతన నిర్ణయం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ములుగు

పశుమిత్ర కార్మికుల వెట్టిచాకిరి రద్దు చేసి,వారికి కనీస వేతనం నిర్ణయం చేసి ఇవ్వాలని, షర్ఫ్ డిపార్మెంట్ కార్మికులుగా గుర్తించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, డీఆర్డిఏ పీడీ నాగపద్మజకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది, జిల్లాలో 48 మంది పశుమిత్రలు 8 సంవత్సరాలుగా మూగజీవాలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. కానీ, రూపాయి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వేట్టి చాకిరీ చేయించుకుంటున్నదన్నారు. వారికి ప్రభుత్వం ట్రైనింగ్ ఇచ్చి ఉచితంగా సేవ చేయించుకోవడం అన్యాయం అన్నారు. వారికి గుర్తింపు కార్డులు, యూనిఫామ్స్, గ్లోజులు, మెడికల్ కిడ్స్, ప్రయాణ ఖర్చులు, కత్రిమ గర్భాదరణ శిక్షణ అందరికీ ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎలక్ట్రిక్ బైకులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జీ నాగ కళ్యాణి ,ప్రధాన కార్యదర్శి నాగుల రమాదేవి, పి వెంకట లక్ష్మి, టీ సుమలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



గీతా కార్మికుడికి ఎక్స్‌గ్రేషియా అందించాలి

- కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ - ములుగు

మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాళ్లపల్లి శంకరయ్యగౌడ్ తాటి చెట్టుపై నుంచి ప్రమాదవాశాత్తు కిందపడి గాయాల పాలయ్యాడని, అతనికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ కోరారు. ములుగు ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శంకరయ్యగౌడ్‌ను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి మోలుగురి మొగిలి గౌడ్, అబ్బాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు అనగొండ శంకరయ్య గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ తక్షణ సహాయం కోసం టాడి కార్పొరేషన్ చైర్మన్‌కు దరఖాస్తు చేశామని, ఇచ్చే సాయాన్ని రూ.15వేల నుండి రూ.50 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల కు ప్రమాదాలు జరుగకుండా సెప్టీ మోకులు అందించాలని కోరారు. సమస్య ల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్ వెంకటేష్, గౌడ్మంద జనార్ధన్ గౌడ్, అరెల్లి సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



'ఏరియా ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా లోని సింగరేణి ఆసుపత్రి నెలకొన్న సమస్యలను, సిబ్బంది అపరిష్కృత సమస్య లను వెంటనే పరిష్కరించా లని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకే ఎస్) ఆధ్వర్యంలో సోమవా రం ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజాకు వినతి పత్రం అందించారు. అనంతరం ఏరియా ఇంచార్జ్ ఏఋసి ఆగయ్య మాట్లాడుతూ యాజమాన్యం చొరవ తీసికొని ఏరియా ఆసుపత్రిలో కార్మికుల సౌకర్యార్థం సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని, ఆదివారాలలో స్పెషలిస్ట్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు చేయిం చాలన్నారు. గనుల వద్ద ఇసిజి, రక్త పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆస్పత్రి సిబ్బంది నర్సులకు,వార్డ్ అసిస్టెంట్ లకు రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేర్వేరుగా బాత్రూం లు ఏర్పాటు చేయాలని,టీ టైంలో టిఫిన్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు. సింగరేణి కార్మికులకు గుర్తింపు సంఘంగా టీబీజికేఎస్ అనేక హక్కులు సాధించిందని అన్నారు. పార మెడికల్ సిబ్బంది సమస్యలు తీరుస్తామని , సీనియర్ నర్సుల డిజిగ్నేషన్‌లో మార్పుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రిలో నూతనంగా ఎన్నికైన టీబీజీకేఎస్ పిట్ కమిటీని డివైస్సిఎంఓకు, ఆసుపత్రి సిబ్బందికి ఆయన పరిచయం చేశారు. పిట్ సెక్రెటరీగా కొండి కుమార్ ,అసిస్టెంట్ పిట్ సెక్రెటరీగా డి రాజేందర్ ,నర్సుల ఇంచార్జి గా జె.రమణ ,వార్డ్ అసిస్టెంట్ ల ఇంచార్జ్ గా ఓ.రమేష్ ను నియమించి నట్లు తెలిపారు. హాస్పిటల్ యాజమాన్యానికి ,కమిటీ సభ్యుల ఎన్నిక లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకెఎస్ నాయకులు మండ సంపత్, రత్నం సమ్మిరెడ్డి, రఘోత్తమ్ రెడ్డి,జగత్ రావ్, దేవరకొండ మధు, బాగోతుల కుమారస్వామి, గడప చక్రపాణి, అవినాష్, కొండి కుమార్, రమణ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పరిశీలించి నివేదిక ఇస్తాం

- డీఏఓ విజయభాస్కర్

నవతెలంగాణ-చిట్యాల



రైతులు ఆందోళన చెందవద్దని పంట నష్ట నివారణను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ సోమవారం మండలంలోని అకాల వర్షానికి పంట నష్టాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, చిట్యాల జడ్పిటిసి గొర్రె సాగర్ ఎంపీపీ దావూ వినోద వీరారెడ్డి జయశంకర్ భూపాల పల్లి చిట్యాల మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, జడ్పిటిసి గొర్రెసాగర్ ఎంపీపీ దావూ వినోద వీరారెడ్డి కలిసి అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించారు. మండలంలోని ముచినిపర్తి, చల్లగరిగ, బావుసింగ్ పల్లి, కైలాపూర్, చింతకుంటరామయ్యపల్లి, రామచంద్రాపూర్, గోపాలపూర్ తీర్మాల పూర్ గ్రామాల్లో రైతుల పంతులను పరిశీలించారు గ్రామాల్లో అధికంగా మొక్కజొన్న, మిర్చి పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత రైతులు ఆందోళన చెందొద్దని మండల పరిధిలోని వంట నష్ట నివేదికను ఏఈవోలు పరిశీలించి ఎన్ని వేల ఎకరాలు నష్టపోయిందో అంచనా వేస్తారని తెలిపారు నష్టపోయిన రైతుల పంట పరిశీలనకు వస్తారని, మండలంలో పంట నష్ట పరిశీలన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని డిఏఓ విజయభాస్కర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముచిని పర్తి సర్పంచ్ నందికొండ కవిత పాపిరెడ్డి బావు సింగ్ పల్లి సర్పంచ్ దమరవేన నారాయణరావు %ూాజూ% వైస్ చైర్మన్ ఏరు కొండ గణపతి మాజీ సర్పంచ్ కూర మహిపాల్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సెక్యూరిటీ వ్యవస్థను ఎత్తివేసే యోచనలో యాజమాన్యం

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గట్టయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



సింగరేణి యాజమాన్యం సెక్యూరిటీ గార్డ్ వ్యవస్థను (ఎస్ అండ్ పిసి) ఎత్తివేసే ఆలోచనలో ఉన్నదని కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలం గాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య ఆరోపించారు. సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాతల రాజు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2012 సంవత్సరం నుండి ఇప్పటి వరకు దాదాపు 11 సంవత్సరాలుగా సింగరేణిలో సెక్యూరిటీ గార్డ్ శాశ్వత నియమకాలు చేపట్టలేదన్నారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న దాదాపు 1000 సెక్యూరిటీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల గడువు ముగిసినప్పటికీ గుర్తింపు సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, ప్రాతినిధ్య సంఘంగా ఏఐటీయూసీ సింగరేణిలో కొనసాగుతున్నాయని అన్నారు. ఇవి కేవలం పైరవీలు, స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి 5 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ యాజమాన్యంతో స్ట్రక్చర్ మీటింగ్ కూడా పెట్టలేదన్నారు. సింగరేణిలో ప్రైవేటీకరణ లేదంటూనే రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ గుర్తింపు కార్మిక సంఘం టిబి జి కేఎస్ కార్మికులను తప్పుదోవ పట్టిస్తు ప్రైవేటు కార్మికులను నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ప్రైవేటు కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తానని ప్రగల్భాలు పలికి నేడు విస్మరించారన్నారు. దాదాపుగా సింగరేణిలో 30, 000మంది ప్రవేట్ కార్మికులు పనిచేస్తున్నారని, సింగరేణిలో ప్రైవేటు కార్మికులు లేరని మాట మారుస్తున్న ప్రభుత్వ వైఖరిని కార్మికులు గుర్తెరగాలని తెలిపారు. ప్రైవేటు కార్మికులకు పర్మినెంట్ కార్మికులతో సమాన పనికి సమాన వేతనం ఇవ్వట్లేదని, కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. గనుల పై ఫైబర్ వుడ్‌తో పర్మనెంట్ షెల్టర్లను, చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, నాణ్యమైన బూట్లు, పోలీస్ సిబ్బందికి ఇచ్చిన విధంగా యూనిఫాం అలవెన్స్, పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్, నాయకులు కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాపు, జయశంకర్, కలకోటి లింగయ్య, ఈ శ్రీధర్, పి. నరసయ్య, ఈ. రవి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతరులు హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

- తహసీల్దార్‌కు అంబేద్కర్ యువజన సంఘాల వినతి

నవతెలంగాణ-మంగపేట





మండలంలోని గిరిజనేతరులు తమ హక్కుల సాధనకు వెనుతిరగని ఐక్య ఉద్యమం చేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సోమవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండలంలోని 25 గ్రామపంచాయతీల నుండి సుమారు రెండు వందల మంది గిరినేతర నాయకులు, యువకులు, మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో కొందరు వ్యక్తులు గిరిజన సంఘాల పేరుతో గిరిజనేతరులను బెదిరిస్తూ భూ ఆక్రమణలు, బెదిరింపులకు పాల్పడుతూ ఎల్టీఆర్, 1/70 చట్టాల పేరుతో అక్రమ నోటీసులు అందజేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఫలితంగా గిరిజనేతరుల జీవించే హక్కును హరిస్తున్నారని ఆరోపించారు. మండలంలోని గిరిజనేతర, గిరిజన కేసు కోర్టులో ఉండగా ప్రభుత్వ అధికారులు గిరిజనులకు ఏకపక్షంగా ఏజన్సీ సర్టిఫికెట్లు, భూమి పట్టాలు ఇస్తూ వారికి సహకరిస్తూ కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నారని అన్నారు. వారిపై మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పెసా చట్టం పేరుతో గ్రామ పంచాయతీల్లో మీటింగులు పెట్టి చెరువులను, గోదావరి రేవు పాటలను, గోదవరి ఇసుక రీచ్ లను గిరిజనులకు కట్టబెట్టే అధికారులపై సాక్ష్యాదారాలతో కోర్టు ధిక్కరణ కేసు వేయాలని తీర్మాణించినట్లు తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వై శ్రీనివాసులకు అందజేశారు. గిరిజనేతరులు ఇల్లు కట్టుకున్నా ఇసుక, మట్టి వంటివి తెచ్చుకున్నా ఓ గిరిజన ఉపాధ్యాయుడు బెదిరింపులకు పాల్పడుతూ లక్షల్లో డబ్బులు వసూళ్లు చేస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో వేదిస్తున్నాడని ఆరోపించారు. అలాంటి వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. డబ్బు ప్రలోభాలకు అకారణంగా కేసులు పెట్టడంతో పాటు మండల కేంద్రంలో 1/70, ఎల్టీఆర్ చట్టాల పేరుతో గహ యజమానులకు నోటీసులు పంపుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. మధ్య దళారులతో సంప్రదింపులు చేస్తూ వారి నుండి లక్షల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిపై కేసులు నమోదు చేస్తామని నోటీలందుకున్న వారికి గిరిజనేతరుల సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

హాజరుకాని నాయకులపై ఆగ్రహం

సోమవారం అంబేద్కర్ భవన్ లో జరిగిన గిరిజనేతరుల సమావేశానికి హాజరుకాని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులపై గిరిజనేతరుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. మండలంలో మెజార్టీగా ఉన్న గిరిజనేతరులు తమ హక్కుల సాధనకు ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజాప్రతినిధులుగా రాజకీయాల్లో ఉన్న నాయకులు హాజరుకాకపోవడం ఏంటని నిలదీశారు. ములుగు నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో గిరిజనేతరులకు న్యాయం చేసే గిరిజన నాయకులకే పని చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రారం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉన్న నాయకులు గిరిజనేతరుల ఓట్లతో గెలిచి కంచే చేను మేసిన చందంగా వ్యవహరిస్తున్నారని వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలోనే ములుగు జిల్లా కేంద్రంలో పార్టీలకు అతీతంగా గిరిజనేతరుల సంఘం సమావేశం భారీ ఎత్తున ఏర్పాటు చేసి తమ ఎజండా ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో బండ జగన్మోహన్ రెడ్డి, చింతా పున్నారావు, పగిడిపల్లి వెంటేశ్వర్లు, చిట్టిమల్ల సమ్మయ్య, బసారికారి హరికష్ణ, ధీగొండ కాంతారావు, పరికి శ్రీనివాస్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యంపల్లి వీరస్వామి, గుగ్గిల్ల సురేష్, మురుకుట్ల నరేందర్, రాఘవరెడ్డి, బండ్ల మధుబాబు, ఎల్పీ.ముత్యాలు, ముత్తినేని ఆదినారాయణ, రాంబాబు, కాటూరి సుగుణ, యంపల్లి సమ్మయ్య, కోడెల నరేష్, నిమ్మగడ్డ ప్రవీణ్, శ్రీనివాసరెడ్డి, చిల్కమర్రి శ్రీనివాస్, నర్రా కిషోర్, భానుచందర్, పూసల నర్సింహారావు, పగిడిపల్లి చంద్రం, దాసరి ఎల్లయ్య, పయ్యావుల నర్సింహారావులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఎంపీడీవో తనిఖీ

నవతెలంగాణ- కాటారం

ఆధార్ అప్డేషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్త పెల్లిలో ఏర్పాటుచేసిన ఆధార్ అప్డేషన్ కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ తనిఖీ చేశారు. కొత్తపెల్లి, మేడిపల్లి అంకుశ పూర్ గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శంకర్ కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. 2016 కు ముందు ఆధార్ కలిగి ఉన్నవారు నూతనంగా నవీకరణ చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



మహిళ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో మండలంలోని కొండంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళ నూతన కమిటీ వేసినట్లుగా తెలిపారు. అధ్యక్షురాలుగా బద్ది సమ్మక్క, ఉపాధ్యక్షురాలుగాగా శెనిగరం పుష్ప, కోశాధికారిగా కోడిశాల లక్ష్మి,సంయుక్త కార్యదర్శిగా కొలకాని శ్రీలత, సలహా దారులుగా కొలకాని రాజమణి, గుంటి లక్ష్మి కార్యవర్గ సభ్యులుగా రొడ్డ సరిత, బెల్లం కొండా తిరుమల 3)పోటు విజయలక్ష్మి ,ఏనుగు నాగమణి, శెనిగరం లక్ష్మి , రొడ్డ మనమ్మ, శెనిగరం అంజలి, శెనిగరం, సువర్ణ ,ముంత రాజక్క,,జేకు సారక్కఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వల్లే%శీ%కుంట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ,మాజీ సర్పంచ్ పోటు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.

ఘనంగా లక్ష్మిదేవర బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవ పూర్ మండల కేంద్రంలోని తెనుగువడలో సోమవారం లక్ష్మి దేవి బోనాల ఉత్సవాలు ఘనం గా జరిగాయి. మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. లక్ష్మి దేవి బోనాల ఉత్సవా కమిటీకి తనవంతుగా ఆర్థిక సహాయంగా రూ.5000 అందజేశారు.



గ్రామీణ వైద్యుల హడక్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చాగర్తి లక్ష్మీనారాయణ అధ్యక్షతన సోమవారం జిల్లా కార్యవర్గ సమా వేశం జిల్లా ప్రధాన కార్యదర్శి దోర్ల అశోక్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై చర్చ నిర్వహించారు. ఈ సదర్భంగా జిల్లా కమిటీని రద్దు చేస్తుమనట్లుగా,త్వరలో నూతన కమిటీని వేయనున్నట్లుగా పేర్కొన్నారు. తాత్కాలికంగా హడక్ కమిటీ వే స్తున్నట్లుగా ప్రకటించారు. కన్వీనర్ వంగ కుమారస్వామి, కో కన్వీనర్లుగా జంబోజు రవిందర్,ఏరుకొండ సాంబయ్య లను నియమించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అర్బన్ అధ్యక్షుడు గన్నరపు రమేష్, గ్రామీణ వైద్యులు రవి,శ్రీనివాస్, చింతల కుమార్ యాదవ్,సంతోష్,రమేష్,అజయ్,రాజు పాల్గొన్నారు.



జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోఅంబటి పెల్లి గ్రామపంచాయతీకి భవనం మంజూరు కావడంతో సోమవారం ఎంపీపీ బి రాణి బాయ్, సర్పంచ్ విలాస్‌రావుతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ జయశ్రీ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్స్ గుజ్జుల శంకర్, పత్తి భారతి అశోక్, ఏతః రవీందర్, కార్యదర్శి సతీష్, గ్రామానికి చెందిన యువకులు. దామరకుంట శ్రీకాంత్. పట్టి రాజబాబు కష్ణమూర్తి పాల్గొన్నారు.

రామప్ప హుండీ ఆదాయం రూ.3,23,886

నవతెలంగాణ-వెంకటాపూర్



మండలంలోని ప్రపంచ వారసత్వ గుర్తింపు గాంచిన రామప్ప దేవాలయం హుండీ అధికారుల సమీక్షంలో సోమవారం లెక్కించారు. రూ.3లక్షల23 వేల886 ఆదాయం సమకూరినట్లు ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన భక్తులు రామలింగేశ్వరునికి దర్శించుకుని వేసిన కానుకలను లెక్కించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు దేవదాయ శాఖ క్లర్క్ సాంబయ్య, సంతోష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సాధనే లక్ష్యంగా చదవాలి

- రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్ సింగ్

నవతెలంగాణ-మంగపేట



నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమై ఉద్యోగ సాధనే లక్ష్యంగా చదవాలని రిటైర్డ్ మున్సిపల్ కమీషనర్ భూక్యా దేవ్ సింగ్ అన్నారు. సోమవారం మండలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 120 మందికి గ్రూప్ 2, గ్రూప్ 4 ఉద్యోగాల కోసం అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందజేసి దేవ్‌సింగ్ మాట్లాడారు. ములుగు నియోజకవర్గంలో ఎంతో మంది యువత చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని, ప్రస్తుత పోటీ పరీక్షలకు సిద్ధమైన ప్రతి ఒక్కరికి కావలసిన అన్ని రకాల స్టడీమెటీరి యల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమా లు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేందర్‌రెడ్డి, సేవాలాల్ రాష్ట్ర నాయకులు రాహుల్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం : ఎంపీపీ వినోద వీరారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల



చిరుధాన్యాల వంటకాలతో ఎంతో ఆరోగ్యమని ఎంపీపీ దావువినోద వీరారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఐసిడి ఎస్ అధికారులు సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని అంగన్వాడి టీచర్లకు వివరించారు మహిళలలో, కిశోర బాలికలలో, పిల్లలలో రక్త హీనత తగ్గించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, తక్కువ బరువు తో పుట్టే పిల్లల శాతాన్ని తగ్గించడం కోసం మార్చి 20నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు ప్రతి గ్రామాల్లో చిరుధాన్యాల వంటకాలపై, వ్యక్తిగత శుభ్రత పై స్కూల్స్, హాస్టల్స్, గ్రామాల్లో ఉన్న ప్రజ లందరికీ 5 శాఖల సమన్వయంతో కల్పించాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఒడితల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మౌనిక ఐకేపీ మండల ప్రెసిడెంట్ నవత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

మిషన్ అంత్యోదయ ప్రత్యేక గ్రామ సభ

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన మిషన్ అంత్యోదయ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని అన్ని రకాల మౌలిక సదుపాయాల వివరాలను సేకరించి మిషన్ అంత్యోదయ ప్రత్యేక వెబ్ సైట్ లో నమోదు చేస్తామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. మిషన్ అంత్యోదయ ద్వారా గ్రామ సమగ్ర సామాజిక ఆర్థిక భౌగోళిక స్వరూపం తెలుస్తుందని, గ్రామ అభివద్ధికి ప్రణాళికలు వేయడానికి సమగ్ర వివరాలు ఉపయోగపడతాయని అన్నారు. 2023-24 వార్షిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ తైబజార్ వార సంత ఆదాయ వసూళ్ల కోసం వేలం నిర్వహించామన్నారు. గడ్డం నగేష్ రూ.3.85లక్షలకు తైబజార్ టెండర్ దక్కించుకున్నారని గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి అన్నారు. వేలం పాట మొత్తం సొమ్ముతో సగం వారంలోగా చెల్లించాలని,మిగితా సొమ్ము రెండు రెండు దఫాలో జనవరి1వరకు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్,వార్డు సభ్యులు ఉస్మాన్ ఖాన్,పోత రామకష్ణ, పంచాయతీ పారిశుధ్యస్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, కో ఆప్షన్ సభ్యులు రాజ్యలక్ష్మి, నాయకులు కారెంగుల బాపురావు, మెరుగు లక్ష్మణ్, చిలుక రమేష్, చింతకుంట్ల సతీష్, అంగన్వాడీలు,ఆశాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



అంధత్వము నివారణయే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బపేట గ్రామ సర్పంచ్ ప్రమీల రాజునాయక్ కోరారు.సోమవారం పంచా యతీ కార్యదర్శి ప్రవీన్‌తో కలిసి పంచాయతీ కార్యాలయంలో కంట వెలుగు ప్రారంభించారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కంటి వెలుగు క్యాంపులో వైద్యులు అవసరమైన వారికి మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,ఐకెపి,ఐసిడీఎస్, రేషన్ డీలర్లు, కంటి వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటగుళ్ళకు పట్టువస్త్రాలు బహుకరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల కు గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిలి అనసూర్య రమేష్ చందర్ రెడ్డి, దీప్తి సాధన్ రెడ్డి దంపతులు.రూ.21 వేలతో సంవత్సరానికి సరిపడా పట్టు వస్త్రాలను సోమవారం ఆలయానికి అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అనసూర్య రమేష్ చందర్ రెడ్డి, దీప్తి సాధన్ రెడ్డి దంపతులు ఆలయానికి పట్టు వస్త్రాలను బహుకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పట్టు వస్త్రాలను అందజేసిన రమేష్ చందర్ రెడ్డి సాధన్ రెడ్డి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.



పరిచయ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానము కాళేశ్వరం దేవస్థానం కార్యాలయంలో సోమవారం చైర్మన్ శ్రీనివాసరావు ధర్మకర్తల మండలి కార్యనిర్వహనాధికారి ఆలయ అర్చక సిబ్బంది పరిచయ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడుతూ ఆలయ అర్చక సిబ్బంది భక్తులకి ఎలాంటి ఇబ్బంది పడకుండా చూసుకోవాలని, భక్తులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఆలయ అభవృద్ధికి ధర్మకర్తల మండలి కృషి చేస్తుందని తెలిపారు. సీఎం ప్రకటించిన 25 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పరిశీలించి ఇంకా చేయాల్సిన పనులపై అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తి చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యస్ మహేష్ ధర్మకర్తలు కలికోట దేవేందర్ , అడప సమ్మయ్య, కామిడీ రాంరెడ్డి కుంబం పద్మ సిద్ధాంతి భానుప్రకాష్, మండ వెంకటస్వామి, బండి రాజయ్య, ఆరెల్లి సత్యనారాయణగౌడ్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.







కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని ఒకటవ వార్డు పరిధిలోని స్థానిక సీఎస్ఐ తామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వార్డు కౌన్సిలర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్పర్సన్ అనిత రామకష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈనెల 20 ,21 ,23 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది కాబట్టి స్థానిక ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి జయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషు, వార్డు కౌన్సిలర్లు, కంటి వెలుగు ఇన్చార్జి వైద్యులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు పాటించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు పాటించాలి అని పర్వతగిరి ఏ డి ఈ చంద్రమౌళి తెలిపారు.మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు వచ్చాయని అకాల వర్షాలతో పిడుగులు పడి కరెంటు వైర్లు తెగిపడే ప్రమాదం వుందని అందరూ రైతులు తమ తమ పొలాల్లో,చేలల్లో నడిచి వెళ్ళే దారిలో తెగిన కరెంటు వైర్లు,విరిగిన స్థంబాలు, పింగాణీలు,సర్వీస్ వైర్లు కనిపించినా ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని ముట్టుకోవద్దని,అలాగే పశువులను (మూగ జీవాలను) కూడా అలాంటి ప్రాంతాలకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.సంబంధిత మండల ప్రజలు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు.

వడగండ్లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సీపీఐ (ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య



నవతెలంగాణ-వరంగల్

వడగండ్ల వానతో రైతంగం చాలా నష్టపోయిందని దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి జాతీయ విపత్తుగా భావించి రైతులకు నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాలంగా వడగండ్ల వర్షం వరంగల్ జిల్లాలోని పలుమండలాల్లో కురవడం వలన చేతికొచ్చే పంటలు నేల మట్టం కావడంతో రైతులు తీవ్రఆందోళనలో ఉన్నారని వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వడగండ్లవానతో పత్తి, ఆకుకూరలు, కూరగాయలు, మిర్చి, మొక్కజొన్న , మామిడి తోటల రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కావున ప్రభుత్వం వెంటనే పంటలను పరిశీలించి ఎంత మేరకు జరిగిందో వారికి నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీడీ యాక్ట్ నమోదు చేస్తాం : సీఐ



నవతెలంగాణ-కాశిబుగ్గ

భూకబ్జాలు, కొట్లాటలు, బెదిరించి డబ్బులు వసూలు చేయడం లాంటి చర్యలకు పాల్పడితే రౌడీషీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఏనుమాముల సిఐ మహేందర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్, ఈస్ట్ జోన్ డిసిపి, మామునూరు ఏసిపిల ఆదేశాల మేరకు సోమవారం ఏనుమాముల పోలీస్స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు సీఐ మహేందర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎవరు కూడా కేసుల్లో జోక్యం చేసుకోకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు పోగుల శ్రీకాంత్, రాజన్ బాబు పాల్గొన్నారు.

త్వరిత గతిన రీసైక్లింగ్ పనులు చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

మడికొండ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ పి.ప్రావీణ్య అన్నారు. డంపింగ్యార్డ్ పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ పి.ప్రావీణ్య, మేయర్ గుండు సుధారాణి పరిశీలించారు. అనంతరం వారుమాట్లాడుతూ రెండు షిఫ్టులలో పని చేయలని కాంట్రాక్టర్కు సూచించారు.చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు ఇబ్బందిగామారిన డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కొరకు మూడునెలల్లో రీసైక్లింగ్ పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్, ఎస్ఇ ప్రవీణ్ చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఈఈ సంజయ్ కుమార్, ఏఈ వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడు మృతి

నవతెలంగాణ-కాజీపేట

గుర్తుతెలియని రైలుకిందపడిన యువకుడి మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం ఉదయం కాజీపేట రైల్వే జిఆర్పి పోలీస్స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. కాజీపేట జిఆర్పి ఎస్ఐ అశోక్ కుమార్ తెలిపిన వివరాల మేరకు సోమవారం ఉదయం వచ్చిన రైల్వే డెత్ మెసేజ్ ప్రకారం 1:15 గంటలకు ముందు కేయం నంబర్ 360/24-26, కేయంటిపి హసన్పర్తి రైల్వే స్టేషన్ మధ్య గుర్తు తెలియని మగ వ్యక్తి శవం డౌన్లైన్లో గుర్తు తెలియని రైలు బండి క్రింద పడి ఉందని సమాచారం రాగ సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా, శవమును గుర్తించుటకు ఎలాంటి ఆధారములు లభించలేదన్నారు. మృతి చెందిన యువకుడి వయసు 25 నుండి 30 ఏళ్లమధ్యలో ఉంటుంది. మృతుడి మెడలో నలుపు రంగు పుసాలదండ, చమనఛాయ రంగు, కుడి వైపు పొట్ట మీద పుట్టుమచ్చ, తల వెంట్రుకలు నలుపు,ఒంటిపై తెలుపు పింకు పువ్వులు గల చొక్కా,నీలం రంగు జీన్స్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రికి తరలించడం జరిగిందని పూర్తివివరాల కొరకు కాజీపేట జీఆర్పీ పోలీసులను సంప్రదించాలన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వస్తున్న ధరకాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలనిహనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంభందిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని వివిధశాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, ఆర్డివో వాసుచంద్ర, డీఆర్డిఎ పీడి ఆకవరం శ్రీనివాస్కుమార్లు ఇట్టి దరఖాస్తులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగాఅధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 82 ధరకాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సాంబశివరావు, కలెక్టరేట్ ఎవో కిరణ్ ప్రకాష్, డీపి వో జగదీశ్వర్, డిఎండబ్ల్యూవో మేన శ్రీను,జీఎం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, ఎస్సి కార్పొరేషన్ ఈడి మాధవి లత, డీటిడివో ప్రేమకళారెడ్డి, ఎల్డిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎర్త్ అవర్ను విజయవంతం చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఎర్త్ అవర్ను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రతీసంవత్సరం మార్చి నెలలో చివరి శనివారం రోజున ఎర్త్ అవర్ 2007 సంవత్సరం నుండి ఈ ఎర్త్ అవర్ ప్రపంచ పర్యావరణనిధి ఆధ్వర్యంలో జరుపుతున్నట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఎర్త్ అవర్ సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ వాతావరణ మార్పులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గురించి అవగాహన పెంచడానికి గృహాలు,వ్యాపార కేంద్రాలు,ఇతర కార్యాలయాల్లో ఒక గంటపాటు విద్యుత్ కాంతులను ఆపివేసి ప్రకృతిని కాపాడే విధంగా చేయాలని దీని ద్వారా కరెంటు వలన జరిగే నష్టాన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేయడమే దీని ఉద్దేశమని అన్నారు. మన దేశగృహ అవసరాల నిమిత్తం దాదాపు 30 శాతం విద్యుత్ శక్తిని వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈఎర్త్అవర్ కార్యక్రమం మారి స్వచ్ఛంద సేవాసంస్థ, ప్రజ్వల్ రైతు ఉత్పదారుల సంఘం, వాకర్స్ అసోసియేషన్ నిర్వహణలో మార్చి చివరి శనివారం 25న అందరం రాత్రి 8:30 నుండి 9:30 ప్రాంతంలో కలిసికట్టుగా ఒక గంటపాటు విద్యుత్తును ఆపి సంఘీభావం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ నిధి ప్రాజెక్టు ఆఫీసర్ హర్ష శంకర్, మారిస్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ప్రాజెక్ట్ ఇన్చార్జ మండల పరశురాములు, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆరోగ్య రాజ్ డేవిడ్, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి ప్రజ్వల్ సీఈవో ప్రతినిధి రామ్మూర్తి, అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్ట్ : సీపీ రంగనాథ్



నవతెలంగాణ-మట్టెవాడ

సోమవారం తెల్లవారుజామున రెండు గంజాయి రవాణా చేయడంతో పాటు విక్రయాలు చేస్తున్న గంజాయి స్మగ్లింగ్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. స్మగ్లింగ్ ముఠాకు సంబంధించిన వివరాలను వరంగల్ సీపీ ఏవి రంగనాథ్ తెలియజేశారు. ఎండుగంజాయి అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మిల్స్ కాలనీ పోలీసులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎం జితేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, మిల్స్కాలనీ పోలీసులు సంయుక్తంగా ఖిలా వరంగల్ రాతికోట దగ్గర తనిఖీలలో పాల్గొన్నారు. ఈతనిఖీల్లో కంభంపాటి సుమంత్, పాకాల సాయికుమార్, ములుగు వికాస్ అలియాస్ విక్కీ, అనే ముగ్గురు అనుమానాస్పదంగా తర్చాడుతో కనిపించడంతో వారిని తనిఖీ చేయగా ముగ్గురు వద్ద మూడు కిలోల ఎండు గంజాయి కనిపించడంతో నిందితులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. పై ముగ్గురిని పోలీసులు విచారించగా శివనగర్ కు చెందిన కంభంపాటి సుమంత్ పై అనేక కేసులు యిప్పటికీ నమోదు అయి ఉన్నాయి.

సుమంత్ కరీంనగర్లో ఉంటూ కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకుంటూ ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్నాడు. గంజాయి కొనుగోలు చేసేందుకు కరీంనగర్ నుండి బయలు దేరే సమయాన తన పాత స్నేహితులు పాకాల సాయికుమార్, విక్కిలకు సమాచారం అందించి వరంగల్, మహబూబాద్, భద్రాచలం మీదుగా ఒరిస్సాలోని కలిమెలా కి స్కూటర్ మీద చేరుకొని అక్కడ గంజాయి కొనుగోలు చేసి అక్కడ నుండి వరంగల్కి చేరుకొని అవసరమైన వారికి 100 గ్రాముల చొప్పున గంజాయిలను ప్యాకెట్ల రూపంలో తయారుచేసిఒక్కోప్యాకెట్ రూ.500 నుండి రూ. 100ల చొప్పున అమ్మకాలు కొనసాగిస్తున్నారనీ పేర్కొన్నారు. ఎవరికి అనుమానం రాకుండా శివనగర్ కాశిబుగ్గ కరీమాబాద్ ఖిలా వరంగల్ చింతల్ లేబర్ కాలనీలలో యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయిని విక్రయిస్తునారు. అక్కడితో ఆగకుండా ఇంకా డబ్బులు ఎక్కువగా సంపాదించాలనే ఉద్దేశంతో స్కూలు, కాలేజ్ విద్యార్థులకు గంజాయి తాగడం అలవాటు చేస్తూ ఆ విద్యార్థులతోనే గంజాయి ప్యాకెట్లను విక్రయించేలా తయారుచేసి వారితో అక్రమ గంజాయి విక్రయాలను కొనసాగిస్తున్నారు.

అలాంటి వారిని 15 మందిని గుర్తించినట్లుగా సిపి వెల్లడించారు. ఇప్పటికే 13 మందిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని కీలక సమాచారం రాబట్టడం జరిగిందని అన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో గంజాయి తాగే వారిని 150 మందిని గుర్తించినట్లు తెలిపారు. గంజాయి తాగే వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా పెట్టడం జరిగిందని గంజాయి అమ్మే వారు వరంగల్ డివిజన్ పరిధిలో కేవలం ఈఒక్క నెలలో 6 కేసులు నమోదు చేశామని 14 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వరంగల్ నగరంలో గంజాయి ఉత్పత్తులు అక్రమ రవాణా, అమ్మకాలు, చేసే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తల్లిదండ్రులు కళాశాలల యాజమాన్యం పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

వారి ప్రవర్తనలో ఏదైనా తేడా గమనిస్తే మాదాకా ద్రవ్యాలు వినియోగించినట్లయితే ప్రారంభంలోనే పోలీసులకు తెలి యజేయాలని తద్వారా ఆదిలోనే పిల్లలు మాదకద్ర వ్యాలకు బానిసలు కాకుండా చూడవచ్చని పేర్కొన్నా రు. గంజాయి స్మగ్లింగ్ ఉంటాను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎసిపి జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎస్సైలు లవన్కుమార్, నిస్సార్ పాష, కానిస్టేబుళ్లు రాజేష్, రాజు, బిక్షపతి, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, నవీన్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఈనెల 24న విద్యుత్ సౌదముట్టడి

1104 యూనియన్ రాష్ట్ర చైర్మన్ సాయిబాబా



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణతో పాటు ఈపీఎఫ్ జిపిఎఫ్ విధానాలు మరియు ఆర్టిజెన్సును క్రమబద్దీకరించాలని కోరుతూ ఈనెల 24న విద్యుత్ సౌధను ముట్టడిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ పవర్ జాయింట్ యాక్షన్ కమిటీ స్పష్టం చేసింది. సోమవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని విష్ణు ప్రియ గార్డెన్లో టీఎస్పిఇజెఏసి ఆధ్వర్యంలో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ అధ్యక్షత వహించిన 1104 యూనియన్ రాష్ట్ర చైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చొరవతో రెండు పిఆర్సిలు ఎలాంటి ఉద్యమాలు చేయకున్న యాజమాన్యం ఉద్యోగులకు అనుకూలంగా ఇచ్చారన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఉద్యోగులు ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారం 24 గంటలు కరెంటు అందిస్తున్నామని విద్యుత్ ఉద్యోగుల పిఆర్సి 1-4-2022 తో పూర్తయిందని యాజమాన్యంతో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎస్పీడీసీఎల్సిఎండి ఎండి ప్రభాకర్ రావుతో మాట్లాడినప్పటికీ జాప్యం జరిగిందని అన్నారు.యాజమాన్యం పిఆర్సి జాప్యానికి నిరసనగా భోజనం విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్యాలయాల ముందు నిరసన తెలిపామని ఫిబ్రవరి 2022 సంవత్సరంలో ఎండి ప్రభాకర్ రావుకు అప్పీల్ చేస్తామనిన్నారు.

విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్రెడ్డితో యాజమాన్యంతో చర్చించడం జరిగినది అయినప్పటికీ నూతన పిఆర్సి గురించి ఎలాంటి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని జేఏసీ నిర్ణయం తీసుకుని ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఈనెల 24న హైదరాబాదులోని విద్యుత్ సౌధ ముట్టడించడానికి ఉద్యోగుల సన్నాక సమావేశం జరుపుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఈ క్రింది డిమాండ్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. కొత్త పిఆర్సి ద్వారా వేతనం 35శాతం నుండి 45శాతం వరకు పెంచాలి,ఆర్టిజన్ కార్మికులకు పిఆర్సి అమలు చేయాలి,కార్మికులకు ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ అమలు చేయాలి, కొత్త పిఆర్సిలో ఐదు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి,ఐటిఐ చేసిన కార్మికులకు జేఎల్ఎం పోస్టుఇవ్వాలి, ఎస్ఎస్సీ చదివిన వారికి అటెండర్పోస్ట్ ఇవ్వాలి.డిగ్రీ చదివిన కార్మికులకు ఎల్డిసి పోస్ట్ ఇవ్వాలని తీర్మానం చేశారు.

ఈ సమావేశంలో 1104 నాయకులు శేషగిరిరావు 327 మహేందర్ రెడ్డి, టీఎస్పీఏ సౌమ్య నాయక్, సిఐటియు ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వర రావు ,జ్యోతిర్మయినాద్, ఆనందం, శశి కుమార్ ,రాజేందర్ ,కళాధర్ రెడ్డి, శ్రీ రామ్ నాయక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రజల సమస్య లను పరిష్కరించడం లో ప్రతీ అధికారి శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వినతులను స్వీకరించిన అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులను కలెక్టర్ ఉద్దేశిస్తూ జిల్లాలో ప్రజల సమస్యలపైన ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు జిల్లా కార్యాలయాల చుట్టు తిరిగే పనిలేకుండా ప్రతి సోమవారం రోజున వివిధ శాఖల జిల్లా అధికారు లు అందుబాటులో ఉండేలా ప్రజావాణి వేదికగా అక్కడికక్కడే ప్రజల సమస్యలు పరిష్కరించుటకు వీలుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరు గుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో జిల్లాఅధికారులు పర్యటించినప్పుడు అందుకు సంబంధించిన ఫోటోలు తీసి జిల్లా అధికారుల వాట్సప్ గ్రూప్ లో పోస్టులు చేయాలని, అలా చేయడం వలన పనులు పారదర్శకంగా జరుగుటకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువచేసేలా జిల్లా అధికారులు బాధ్యతయుతంగా ఉండాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 45 ధరఖాస్తులు వచ్చాయాని వాటిని త్వరిత గతిన పరిష్కరించుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి సంబందిత శాఖలకు ఎండార్స్ చేయడం జరుగుతుందని, అట్టి దరఖాస్తులను పరిష్కరించి ప్రజల పట్ల జవాబుదారితనాన్ని కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం దరఖాస్తులు-45రాగా అవి భూసమస్యలు-19, నీటి పారుదలశాఖ 1, జిల్లా పంచాయితీ శాఖ-2, మున్సిపల్ కార్పొరేషన్ న ర్సంపేట, వరంగల్ 3, సిహెచ్ఎస్ఐ వర్ధన్నపేట్ 1, ఆర్డీవో వరంగల్, నర్సంపేట 5, సివిల్ సప్లయ్ 1, కమిషనర్ ఆఫ్ పోలీసు1, డిఆర్డీవో 2. ఈ కార్యక్రమంలో జి ల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్విని తానాజీ వాకాడే, ఆర్డిఓ మహేందర్ జి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలని కదిలిన ఎర్రదండు

తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 633 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసె వాసులు అందరూ మండల కేంద్రంలోని బీసీ కాలనీ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఎర్రదండులా కదిలి, భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసిల్దార్ కార్యాలయం చేరుకొని ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ చల మల్ల రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ పెద్దకోడెపాక రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 633 ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని నిరుపేదలందరూ సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్నట్లు తెలిపారు. నేటికీ 75 రోజులు పూర్తి అయినట్లు తెలిపారు. వామపక్షాల ఆధ్వర్యంలోని నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, ఎర్రజెండా నీడలోనే భూపోరాటం సక్సెస్ అవుతుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 58 ప్రకారం గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు సాధించేంతవరకు ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారిఅశోక్,అరికిల్లదేవయ్య,మారపల్లిక్రాంతికుమార్, గుడిసెవాసులు పాల్గొన్నారు.





నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి











నవతెలంగాణ-ఐనవోలు

తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎమ్. చుక్కయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఐనవోలు మండలం లోని ముల్కలగూడెమ్, వెంకటాపురం, వనమాలకనిపర్తి, ఒంటిమామిడిపల్లి గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం ఐనవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో వడగళ్ల వర్షానికి నెలమట్టమైన మొక్కజొన్న పంటలను ముల్కలగూడెం సర్పంచ్ బండి పర్వతాలు, అగ్రికల్చర్ ఏఈఓ అరుణ్తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మామిడి పండ్లతోటలు, మిర్చి వరి మొక్కజొన్న తదితర పంటలు వేసిన రైతులు లక్షల రూపాయల్లో నష్టపోయారన్నారు. అప్పులు చేసి పంట పండించిన రైతు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు, నీళ్ల సమస్యలను అధిగమించి పంటలను పండించి పంటనోటికొచ్చే సమయానికి చెడగొట్టు వానల వల్ల రైతులు ఆర్థికంగ తీవ్రంగ నష్టపోవడమ్ జరిగిందన్నారు. అగ్రికల్చర్ అదికారులు పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పంటనష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా రైతులను మోసం చేయాలని చూస్తే రైతులందరిని ఏకం చేసి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేయా ల్సి వస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా సహాయకార్యదర్శి మేకిరి మోహన్ రావు, మండల అధ్యక్షుడు మడిగే నాగరాజు, రైతులు నాయిని మల్లయ్య, కుసుంబరాజు, అనుష, సోమేశ్వర్ రావు, కుసుంబ మల్లయ్య, రవి, దోమల వెంకటయ్య, దోమల హేమలత, దోమల కొమురయ్య, దోమల రాజు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ : వడగండ్లవానకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసి తెలంగాణ రైతు సంఘం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈసంపల్లి బాబు మాట్లాడుతూ గతరెండు రోజులుగా జిల్లాలో కురిసిన వడ గండ్ల వర్షం రైతాంగాన్ని నిలువున ముంచిందన్నారు.జిల్లాలో సుమారుగా లక్ష ఎకరాల పంటలు రాళ్ళ వర్షానికి చేతికి రాకుండా పోయిం దని,వందలగొర్రెలు మేకలు చనిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కే రెడ్డి, రాష్ట్రకమిటీ సభ్యుడు కొరబోయిన కుమారస్వామి,జిల్లా నాయకులు ఆకుల మురళి,అమరేందర్ రెడ్డి, కటకూరి శ్రీనివాస రెడ్డి,బేంబీర మలహర్ రావు,గొర్రె సంజీవ రెడ్డి,లెంకలపల్లి రాజు,భరత్ సింహారెడ్డి పాల్గొన్నారు.

గత నాలుగురోజులుగా అల్పపీడన ద్రోని తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ని కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్య అఖిలభారత రైతు సంఘం సుదమల్ల భాస్కర్, అఖిలభారత కిసాన్ సంయుక్త సభ జిల్లా నాయకులు వల్లందాసు కుమార్, ఏన్నంనేనీ వెంకటేశ్వరరావు, రాజేష్ హరిబాబు ఉన్నారు.

సంగెం : ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో, పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని తహశీల్దార్ రాజేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గోనె రామచం దర్, జితేందర్,సోమిడి సాంబయ్య, ఎనబోతుల సాంబయ్యరౌతుశ్రీను,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి : బిఎస్ఎస్

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలతో పంటలు నేలమట్టం అయ్యాయని, పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం అయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంబర్తి హరీష్, రమేష్, రాజు, మొగిలి పాల్గొన్నారు.

రైతుల నష్టపరిహారం కోసం రాస్తారోకో

సంగెం : గీసుకొండ మండలంలో వడగండ్లవానకు నష్టపోయిన మొ క్క జొన్న రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని రైతులు గీసుకొండ స్టేజివద్ద రాస్తారోకో చేశారు. కలెక్టర్ మండలంలో పర్యటించి నష్టపోయిన మొక్క జొన్న రైతులకు భరోసా కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణ మే రైతు లను ఆదుకొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులందరూ కలిసి పెద్ద ఎ త్తున రాస్తారోకో చేసి ఆందోళన చేయడం జరిగింది.అధికారులు వచ్చేదాకా రైతు లు నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. వరంగల్ నర్సంపేట రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

కలెక్టర్ను కలిసిన రైతులు

కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కి వెళ్లిన రైతులు అక్కడ కూడా నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం కలెక్టర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, మండల కాం గ్రెస్పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, రైతునాయకులు చాడ కొమరారెడ్డి, యూత్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్, రైతులు వజ్రరాజు, మల్లేష్, పీసల రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ కార్యవర్గం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కే.విద్యాసాగర్, వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, పాలక మండల సభ్యులు సోమవారం మానుకోటలో ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను కలిశారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను శంకర్ నాయక్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమ్మోహన్ రెడ్డి, జెడ్పీ కో-అప్షన్ ఎండి ఖాసీం, వర్కింగ్ ప్రెసిడెంట్ లునవత్ అశోక్, నున్నా వెంకటరమణ, బాలు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.







సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



అనారోగ్య బాధితులకు అండగా సీఎం కేసీఆర్ నిలబడి వారి వైద్య ఖర్చులు చెల్లించడం అభినందనీయమని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సోమవారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఎంపీ కవిత సీఎం సహనిధి చెక్కులను 60 మంది లబ్దిదారులకు 18 లక్షల 50 వేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడి, కేఎస్ఎన్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ విద్య సాగర్, డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న, కోటిలింగం, డోర్నకల్ మండల అధ్యక్షులు నున్న రమణ, కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, కురవి ఆలయ చైర్మన్ రాము నాయక్, వార్డు కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, వెంకట్ రెడ్డి, భూక్య ప్రవీణ్ నాయక్, లక్ష్మణ్, యుగేందర్, శ్రీనివాస్, రాజేష్, రాము నాయక్ పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి అన్నబోయిన రాజు

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట హమాలీ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి అన్న బోయిన రాజు డిమాండ్ చేశారు. సోమవారం హమాలీ సంఘం మండల అధ్యక్షులు భావనపల్లి పెంటయ్య ఆధ్వర్యంలో మండలతహశీల్దార్ కార్యాలయం ముందు హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్లు నెరవేర్చాలని నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేకపోవడంతో నష్టపోతున్నటువంటి హమాలీ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు 6000 పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఐకెపి కేంద్రాల్లో హమాలీలకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహశీల్దార్‌కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం మండల కార్యదర్శి ఏల కొమురయ్యపి.సత్తయ్య, గుండ సిద్దులు, కుక్క సావు నర్సింలు, పి.కనకయ్య, నరసింహులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి : సుంచు విజేందర్

నర్మెట్ట : ఏళ్ల తరబడి హమాలి కార్మికులు వారికి సొంత ఇండ్లు లేక గుడిసెలలో అద్దె ఇండ్లలో ఉండి జీవనం సాగిస్తున్నారని అర్హులైన అమలు కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీఐటీయూ జనగామ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నర్మేట మండల కేంద్రంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జ్ డిప్యూటీ తహసిల్దార్ దేవాకు అందించారు. ఈ కార్యక్రమానికి విజేందర్ ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో వివిధ కంపెనీలలో రైస్ మిల్లులో పనిచేస్తున్న హమాలీ కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి హమాలి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే హమాలి కార్మికులకు సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొన్ని రవీందర్, ప్రజ్ఞపురం రాములు, ప్రజ్ఞపురం మల్లేశం, నేతవత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని నాలుగు లేబర్ కోడ్ రద్దుకై కార్మికులు సంఘటితమై ఉద్యమాన్ని కొనసాగించాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి లింగన్న పిలుపు నిచ్చారు. ఐఎఫ్టియు మహాసభ పర్వత కోటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రథమ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించిన అనంతరం మానుకోట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పర్వత కోటేష్, ఉపాధ్యక్షులుగా ఎండి జబ్బర్, ప్రధాన కార్యదర్శిగా హలవత్ లింగన్న, సహాయ కార్యదర్శిగా రాసమల్ల ఉప్పలయ్య, కోశాధికారిగా కామ్రేడ్ జాటోత్ బిక్షపతితో పాటుగా 14 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహాసభలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రధానంగా మోటార్ రంగంలో ఎదుర్కొంటున్న కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వయోభారంతో బాధపడుతున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనాల చట్టం అమలు చేయాలని తదితర తీర్మానాలను మహాసభ ఏకగ్రీవ ఆమోదించడం జరిగింది. మహాసభలో మోటర్ అండ్ ఆటో, భవన నిర్మాణ, హమాలి, హోటల్ కార్మికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎం.డి జబ్బార్, ఎస్‌డి నిజాముద్దీన్, కొలిపాక ఐలయ్య, గండాల పూణేష్,మాచర్ల వెంకన్న, చంద్రమౌళి, సరస్వతి, సురేష్, వెంకటేష్, రమేష్, కుక్కమూడి యాకయ్య తదితరులుతో పాటు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు డిమాండ్


నవతెలంగాణ-మహబూబాబాద్



మహబుబాబాద్ జిల్లాలోని ఎస్సీ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ రెగ్యులర్‌గా జమ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. సోమవారం హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ గత ఏడు నెలలుగా హాస్టల్ వర్కర్లకు వేతనాలు చెల్లించడం లేదని, ఈ విషయం గురించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని పోయిన పట్టించుకోవడంలేదని తెలిపారు. అధికారులు నిధులు లేవనే పేరుతో జాప్యం చేస్తున్నారని, అందుకని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ స్పందించి తక్షణం వీరి వేతనాల కోసం నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పిఎఫ్, ఈఎస్ఐ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ సక్రమంగా చెల్లించడం లేదని వారి మీద చర్యలు తీసుకోవాలని కోరగా ఈవిషయం గురించి తక్షణంచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రాబోయే కాలంలో ప్రతినెల ఐదో తారీకులోపు వేతనాలు వచ్చే విధంగా చూడాలని అదేవిధంగా హాస్టల్ వర్కర్లకు కనీస వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తప్పెట్ల వీరన్న, పి.వెంకట్ నారాయణ, బండి వసంత, గట్టయ్య, ఉష, కళావతి, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట



సీపీఎం జనచైతన్య యాత్ర జయప్రదం చేయాలని సీపీఎం కార్యాలయం ముందు జనచైతన్య యాత్ర పోస్టర్‌ను పార్టీ మండల నాయకుల అధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం... సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుదాం... అనే నినాదంతో చేపడుతున్న సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నెల27 న జిల్లా కేంద్రంలో నిర్వహించే జన చైతన్య యాత్రబహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిన్నాలపురం యెల్లయ్య, బైరగొని బలరాములు,రామగల్ల అశోక్, గంగరబొయిన సమ్మయ్య, అన్నెబొయిన రాజు, మహంకాలి జనార్దన్, బొదాసు సుధాకర్, బొడపట్ల బాలరాజు, తాడెం రాములు, జెరిపోతుల రవి, బుర్రి సుధాకర్, పెంటయ్య, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూరు ప్రాథమిక సహకార సంఘం సందర్శన

నవతెలంగాణ-బయ్యారం

సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అధ్యక్షతన ముల్కనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గం సభ్యులు, రైతులు సందర్శించారు. ఆసియా ఖండంలోనే ముల్కనూరు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం నెంబర్‌వన్ సంఘంగా గుర్తింపు పొందిందని, ఈ సంఘంను సందర్శించి సంఘం, సిబ్బంది చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఏవిధంగా రైతులకు ఉపయోగపడుతున్నాయో,సంఘం లాభదాయకం అనే అంశాల మీద జనరల్ మేనేజర్ రాంరెడ్డి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలక వర్గం సభ్యులు వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బండారి మల్లయ్య, చేరుకుపల్లి నాగమణి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, కసనబోయిన శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, గాడుదుల కేతమల్లు, వేముల కళింగ రెడ్డి, నద్దునూరి యశోద, తెల్లం బిక్షం, సర్పంచ్ దస్సరి కోటమ్మ, ఎంపీటీసీ తిరుమల శైలజ, సంఘం సీఈఓ రేగళ్ల సురేందర్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య

నవతెలంగాణ-జనగామ



జీవో 58 ప్రకారం పేదలు ఆక్రమించుకొని గుడిసెలు వేసుకున్న పేదలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సింగారపు రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి వరకు ప్రభుత్వ భూముల్లో ఉంటున్న పేదలందరికీ అవకాశం ఇవ్వాలని, కట్ ఆఫ్ తేదీని తీసివేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా, ప్రతి పేదవాడికి మౌలిక సమస్య అయినటువంటి ఇంటి సమస్యను పరిష్కరించాలన్నారు. జూన్ రెండు 2020 సంవత్సరం కటాఫ్ తేదీని కాకుండా నేటి వరకు ప్రభుత్వ భూముల్లో నివాసం ఏర్పరచుకొని ఉంటున్న పేదలందరికీ ప్రభుత్వం ప్రకటించినట్టుగా ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి దరఖాస్తు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.ఇలా చేస్తేనే మంత్రివర్గ ఉప సంఘం అన్నట్టు కోటి మంది ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. లేని పక్షంలో పేద లందరినీ సమీకరించి ఆందోళనలను చేపట్టాల్సి వస్తుందని నాగయ్య హెచ్చరించారు.ఇంటి స్థలం పట్టాతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల నగదును ప్రభుత్వమే సమకూర్చాలన్నారు. ప్రభుత్వం వచ్చే వారం నుంచి తలపెట్టిన మూడు లక్షల పథకాన్ని అయినా వీరందరికీ వర్తించే టట్లు చర్యలు తీసుకోవాలని నాగయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ఏదునూరి వెంకట్రాజం, ఆఫీస్ బేరర్లు వెన్న పూస కుమార్, పోతకనూరు ఉపేందర్, సాంబరాజు దుర్గాప్రసాద్, గంగాపురం మహేందర్, వడ్లకొండ సుధాకర్, సోమసత్యం, జిల్లా కమిటీ సభ్యులు కోసంగి శంకరయ్య, మబ్బు వెంకటేష్, చిరంజీవి, రాజేశ్వరి, రేణుక, సరిత, రామ్ నాగేష్, కొప్పుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట తమ్మడపల్లి (జి) గ్రామస్థుల ధర్నా

నవతెలంగాణ-జనగామ



ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే రాజయ్య ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలంటూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో తమ్మడపల్లి జి గ్రామస్తులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూతమ్మడపల్లి జి గ్రామంలో అధిక మంది పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఈ గ్రామంలో సర్పంచ్ ఎంపీటీసీ, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఈ గ్రామానికి 500 బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తానని ప్రజల సమక్షంలో ప్రమాణం చేసి ఏళ్ళు గెలిచిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే రాజయ్య మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇవ్వాలని అన్నారు. లేదా ఇల్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు, ఇల్లు లేని పేదలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, సీపీఎం మండల నాయకులు గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, ఎండి శంసోద్దీన్, వేల్పుల పెద్ద రాములు, చిలువేరు ఎల్లయ్య, యశోద, ఎల్లమ్మ, వెంకటమ్మ, సరిత, శోభ, పద్మ, శృతి, బుచ్చమ్మ, సమ్మక్క, కోమల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం

జనగామ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి, డాక్టర్ టి.రాజయ్య

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్రంలో జనగామ వ్యవసాయ మార్కెట్‌యార్డును మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ టి.రాజయ్యలు అన్నారు.శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్నే సిద్దులు, వైస్ చైర్మన్ విజయ్‌లతోపాటు కమిటీ సభ్యులతో సెక్రటరీ జీవన్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరైమాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రైతుల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. రైతుల సంక్షేమాన్ని పట్టని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలు తమిష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల మీద సోయిలేని కేంద్ర బిజెపి ప్రభుత్వం వారి అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు కేటాయించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక దేశమంతటా అమలు చేస్తామన్నారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ దేవాదుల ద్వారా ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమై రైతులకు అధిక పంటలు పండుతున్నాయన్నారు. రైతులు సుభిక్షంగా సంతోషంగా ఉన్నారన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు రూ.5 ల భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్నే సిద్ధి లింగం మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, రైతు సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ బుజ్జ సంపత్ రెడ్డి, జిల్లాలోని పాలకుర్తి, స్టేషన్‌గన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.



కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆల్ అమాలీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

హాల్ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హమాలీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ముందు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. సోమవారం హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ భవానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ధర్నాను ఉద్దేశించి ఆల్ అమాలి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరిగుంట నాగన్న మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకమంది కార్మికులు మిల్లులో గోడౌన్స్‌లో మార్కెట్లలో పనిచేయడం జరుగుతుందని, వారికి ఏదైనా ప్రమాదం జరుగుతే నష్టపరిహారం ఎవరు ఇవ్వటం లేదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వమే అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తద్వారా హమాలీలకు నష్టపరిహారం అందేలా చూడాలని,ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, ఏదైనా కార్మికుని ప్రమాదం జరిగితే ప్రభుత్వమే వైద్యం ఖర్చులు కల్పించే విధంగా వారికి కార్డులు ప్రభుత్వమే జారీ చేయాలని, తెలంగాణ ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో కార్మికులకి కష్టజీవులకు అనేక పథకాలు పెడతామని చెప్పి ఇప్పటివరకు వారికి ఎలాంటి పథకాలు పెట్టలేదని, ఇప్పటికైనా తక్షణమే వారికి అనువైన పథకాలు పెట్టి వారిని ఆదుకోవాలని అయిన డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తోట శ్రీను, లక్ష్మణ్, వెంకన్న, సతీష్, రవి, హేమ, సేవ్య, రాజు, శ్రీను, సతీష్, పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురం 4వ వార్డు గుమ్ముడూరు శివారులోని దాదాపు 180 ఎకరాల సాగుభూమికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, రైతు బంధు భీమా వర్తించేలా చూడాలని రైతుల రైతుల తరపున ఎంపీ మాలోత్ కవిత జిల్లా కలెక్టర్ శశాంకకు విన్నవించారు. సోమవారం గాంధీపురం గ్రామ రైతులు ఎంపీని కవితను కలిసి విన్నవించుకోగా ఎంపీ కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్,బూర్ల ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గుణమల తిరుపతి,రైతులు యాకయ్య దేవేందర్, హుస్సేన్ నాయక్, భూక్య రవి, బావుసింగ్, యాకుబ్ రైతులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అకాల వర్షం కారణంగా నేలరాలిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన పంటలను గుర్తించి, ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అధ్యక్షురాలు విజయ మేరీ, రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, మండల ఉపాధ్యక్షులు కోరుకొప్పుల మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడవద్దు : ఎమ్మెల్యే రెడ్యా నాయక్

నవతెలంగాణ-దంతాలపల్లి

అకాల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలో పూర్ణచందర్, వెంకట్ రెడ్డి ఆయా రైతుల మిర్చి, మొక్కజొన్న, మామిడి, జామ తోటలను సోమవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఇన్చార్జి తహసిల్దార్ శివాని మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలో మొక్కజొన్న 80ఎకరాలు, వరి 650 ఎకరాలు, మామిడి తోట 750 ఎకరాలు, మిర్చి 51 ఎకరాలు, జామతోట 10 ఎకరాలు, పుచ్చతోట 6 ఎకరాలు నేలకొరిగాయన్నారు. రెండు రోజుల నుంచి పంటలను పరిశీలిస్తున్నామన్నారు. పూర్తిగా వర్షాలు తగ్గాక నష్టం అంచనా వేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని వారు తెలిపారు. కాగా వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారుల సర్వే ప్రకారం పంట నష్టం వివరాల్లో తేడా ఉండటం వలన రైతులు ఏమన్నా నష్టపోతామేమోననీ ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ అధికారులు ఆదివారం వెల్లడించిన వివరాల్లో 1715 ఎకరాలు నష్టం అంచనా తెలుపగా, సోమవారం రెవెన్యూ అధికారులు వెల్లడించిన వివరాల్లో 1547 ఎకరాలుగా ఉంది. అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి అన్యాయం జరగకుండా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

పంట నష్టం అంచనా నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలి

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అకాల వర్షాల కారణంగా జరిగిన పంట, పశు, విద్యుత్ అంచనా నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల కారణంగా ప్రధానంగా వరి, మక్కజొన్న, మిర్చి, మామిడి, పంటకు తీవ్ర నష్టం జరిగిందని ఈ నష్ట నివారణకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచనల మేరకు గ్రామ స్థాయిలో పూర్తి వివరాలతో కూడిన సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు అందజే యాలని జెడ్పిఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారులతో కలిపి మూడు బృందాలుగా ఏర్పడి సర్వే నిష్పక్షపాతంగా సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేంద్రప్రసాద్, మండల పరిషత్ అధికారి కుమార్, వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీలు డోనుక ఉప్పలయ్య, గణేష్, పల్లె దేవమ్మ, వల్లపు మల్లయ్య గోపమ్మ సర్పంచులు యాకయ్య, అచ్చమ్మ ,పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై నివేదికలు అందించాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

అకాల వర్షాలకు కోల్పోయిన పంటల వివరాలపై నివేధికలు తక్షణం అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం పై సంబంధిత రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలకు పంటలు, ఆస్తి ప్రాణ నష్టం జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, కూలి పోవడం, ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతులు చేపట్టి విద్యుత్తు సరఫరా నిలిచిన ప్రదేశాలను తక్షణం సందర్శించి పునరుద్ధరించాలన్నారు. జిల్లాలో తొర్రూర్, దంతాలపల్లి, పెద్ద వంగర, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు తదితర మండలాలలో పంటనష్టం వివరాలు ఇస్తూ గూడూరు మండలంలో ప్రాణ నష్టం జరిగినట్లు, పెద్ద వంగర మండలంలో చనిపోయిన పాడి పశువు వివరాలు అందించాలన్నారు. మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర సమాచారంతో నివేదికలు అందించాలన్నారు.అలాగే ఉద్యాన శాఖ పంట నష్టంపై నివేదిక అందజేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఆర్డీఓలు కొమరయ్య, రమేష్, వ్యవసాయ, ఉద్యానవన, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగించాలి

ఎస్పీశరత్ చంద్ర పవార్


నవతెలంగాణ-మహబూబాబాద్



పోలీస్ వ్యవస్థ పై నమ్మకం పెరిగేలా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు.సోమవారం ప్రజావాణిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాధుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సిఫారసు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.పోలీస్‌వ్యవస్థపై బాధిత ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించాలి అని ఎస్పీ అన్నారు. ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదు స్వీకరించి వెంటనే సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజూ పని దినాలలో ఉదయం 11:00 నుండి 2:00ల వరకు ఫిర్యాదుదారులు వారి సమస్యల పరిష్కారం కోసం కలవచ్చు అన్నారు.

మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు వ్యవసాయ శాఖ భరోసా

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి మహబూబాద్ బి చత్రు నాయక్ కేసముద్రం మండలం,కాలనీ తండా, వెంకటగిరి,గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, తహసిల్దార్ కేసముద్రం ఎండి ఫరీరుద్దీన్‌తో ఆయా గ్రామాల సర్పంచులు ఆధ్వర్యంలో పంట నష్టపోయిన మొక్కజొన్న క్షేత్ర పర్యటన చేసి రైతులకు తగు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో టీములను ఏర్పాటుచేసి పంటనష్టం సర్వేను కండక్ట్ చేయనున్నట్లు వారు తెలిపారు. రైతు వేదిక కేసముద్రం యందు వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలపై ఆయా క్లస్టర్ల వ్యవసాయస్థానాధికారులు, వీఆర్ఏలు, పంచాయతీ సెక్రెటరీ మండల స్థాయి కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మాదారపు సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు కే.రవివర్మ, బి.సుమన్ పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకున్న సిబ్బందిని అభినందించిన ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు 2022 సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా (75) మంది మెరిటోరియస్, ఉత్తమ పనితీరు కనబరిచిన రిసెప్షన్ ఆఫీసర్‌లను సత్కరించడానికి ముందుకు వచ్చారని రిసిప్షన్ వర్టికల్ పనితీరు 2022 సంవత్సరంలో వారి క్రియాత్మక సామర్థ్యాలు, ప్రవర్తన అంశాలు, కీర్తి, సమగ్రత ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా (75) మంది మెరిటోరియస్ ఫంక్షనల్ వర్టికల్ ఆఫీసర్‌లను ఎంపిక చేశారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు రిసిప్షన్ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ చేతుల మీదుగా రివార్డ్ పురస్కారం అందించడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ (75) మంది మెరిటోరియస్, ఉత్తమ పనితీరు కనబరిచిన రిసెప్షన్ ఆఫీసర్‌లలో మహబూబాబాద్ జిల్లా నుండి ముగ్గురు రిసిప్షన్ మహిళా కానిస్టేబుల్ ఆఫీసర్ ఎంపికయ్యారని ఈ సందర్భంగా వారిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అ సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి పాత్ర కీలకమైనదని, ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థపై నమ్మకం విశ్వాసం కల్పించడంలో రిసెప్షన్ అధికారి ముఖ్య పాత్ర వహిస్తారని తెలిపారు. రిసెప్షన్ అధికారి బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ఎంపికైన వారి వివరాలు కొత్తగూడ పోలీస్ స్టేషన్ చెందిన బి.శోభారాణి, కొరవి పోలీస్ స్టేషన్ చెందిన గాడిపెల్లి అనితరాణి, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ చెందిన డి.నాగమణి ఉన్నారు.

విభజన హామీలు అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ అధ్వర్యంలో చేపడుతున్న ప్రజా పోరు మహా పాదయాత్ర పోస్టర్లను సోమవారం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టే విధంగా తెలంగాణ విభజన హామీలను అమలు చేయాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన బయ్యారంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి మహా పాదయాత్ర ప్రారంభం అవుతుంది అని అన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభించడానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వస్తున్నారని తెలియజేశారు. ఈ ప్రజాపోరు యాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సీపీఐ బయ్యారం, గార్ల మండల కార్యదర్శులు సారిక శ్రీనివాస్, జంపాల వెంకన్న, కలింగ రెడ్డి, రాజు, వీరమల్లు, కృష్ణ మూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వర్ష బాదిత రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ అకాల వడగండ్ల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకో వాలని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు ప్రకృతి కోపంతో కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి, పత్తి, వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు రుణమాఫీని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తూ రైతులను ఆత్మహత్యల పాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని ఆయన అన్నారు. మొసలి కన్నీరు కారుస్తున్న అధికార పార్టీ మాటలు కాకుండా యుద్ధ ప్రాతిపదికన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాలలో పంట నష్టం సర్వే చేస్తున్న అధికారులు పారదర్శకంగా చేయాలని అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా నష్టం జరిగిన రైతులకు సహాయపడే విధంగా సర్వేలు రిపోర్టు ఇవ్వాలని రవి కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలు, వెంకన్న, అక్బర్, వీరు తదితరులు పాల్గొన్నారు.





కంటి వెలుగు తో ప్రతి ఇంటికి వెలుగు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం ప్రతి ఇంటికి వెలుగు ను ఇస్తుందని ధౌలత్ నగర్ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం లో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఎం కేసీఆర్ దేశం లోనే ఎక్కడా లేని విధంగా కేవలం మన రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారాన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, యంపీటీసీ కాంతమ్మ, వైద్యాధికారి సుమన్,పంచాయతీ కార్యదర్శి సుమలత,ఏ యన్ యం సుమలత, వార్డు సభ్యులు బ్రహ్మచారి, కాంతమ్మ నాయకులు దొనికి కొమురయ్య, కనకయ్య ,భూపాల్, లక్ష్మీ కాంతంలు పాల్గొన్నారు.

స్లాట్ బుకింగ్ పెంచాలని డిఆర్‌డీవోకు వినతి

నవతెలంగాణ-నల్లబెల్లి

సదరన్ క్యాంపులో స్లాట్ బుకింగ్ పెంచాలని ఏబీఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి సంపత్ రావుకు, ఎంపీపీ గుడుగుల సునీతకు వినతి పత్రం అందించారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన పెన్షన్ మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన వెలువడిన తరుణంలో జిల్లాలోని, మండలంలోని ప్రజలకు, వారి కుటుంబాలకు పెన్షన్ పెను భారంగా మారుతుందని స్లాట్ బుకింగ్ సమయాన్ని పెంచాలని ఎంపీపీ ఉడుగుల సునీతను కోరగా జిల్లా అధికారులతో మాట్లాడి నర్సంపేటలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజులు పాల్గొన్నారు.

సమాచారం పొందడం ప్రజల హక్కు

నవతెలంగాణ-కాశిబుగ్గ



కావలసిన సమాచారం ప్రభుత్వ శాఖల నుండి పొందడం ప్రజల హక్కు అని సమాచార హక్కు వికాస సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాదుల పూర్ణ చందర్ అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడపత్రికను సోమవారం వరంగల్ తహసిల్దార్ కుందూరు సత్యపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వికాస సమితి వరంగల్ మండల అధ్యక్షుడు చిదిరాల ముఖేష్ కుమార్, కార్యదర్శి కందగట్లకృష్ణ, జన్ను ప్రతాప్, గుటోజు వేణు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిల తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు గండ్ర గౌతంరెడ్డి ఏర్పాటు చేసిన జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారని ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో జిఎంఆర్ఎం ట్రస్ట్‌విన్ మోటార్స్ ఆధ్వర్యంలో గ్రామ యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిబత్తినిరజని సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు భూషబోయిన సురేష్, కో ఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్, మాజీ ఎంపిటిసి బొమ్మకంటి ఆనందం, బుస్స సంపత్, నాయకులు రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ జీఎంను కలిసిన సర్పంచ్ ప్రసాద్

నవతెలంగాణ-శాయంపేట



హైదరాబాదులోని డిఎస్ఎస్ ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్‌కుమార్‌ను సోమవారం మైలారం సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జీఎం ఈ నెల 29న మైలారం గ్రామానికి వస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మసికె కళ్యాణ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు



నవతెలంగాణ-సంగెం

సెర్ప్ ఉద్యోగులకు జీవో నెంబర్ 11 విడుదల చేసి పే స్కేల్ అమలు చేయడంతో ఉద్యోగుల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని ఏపిఎం దుంపేటి కిషన్ అన్నారు. సోమవారం మండలం సెర్ప్ ఉద్యోగులు పే స్కేల్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, సెర్ప్ జేఏసీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లిదయాకరరావు, ఎంఎల్ఏ చల్లా ధర్మారెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపియం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట కట్టుబడి సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 3,794 మంది సెర్ప్ ఉద్యోగులకు భద్రత కల్పిస్తూ, కొత్త పే స్కేల్ ఇవ్వడంతో సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు అనిపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగులు కమ్యూనిటి కో ఆర్డినెటర్స్ గుండేటి కుమారస్వామి,స్వరూపరాణి,కష్ణ మూర్తి,బొజ్జ సురేశ్,సదిరంరాజయ్య,మండ కష్ణ,తండసుజాత తదితరులు పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్ గ్రామ తైబజార్ వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామపంచాయితీ కార్యాలయం లో సోమవారం ఎంపీఓ పాక శ్రీనివాస్ ఆధ్వర్యం లో తైబజార్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నారు. అత్యధికంగా షేక్ అంజాద్ పాషా రూ.28,02,000లు పాటపాడి వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యశోద, పంచాయతీ కార్యదర్శి మోహినోద్దిన్,వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామాల అభివద్ధి లక్ష్యంగా సంక్షేమమే ఆలోచనగా గ్రామాల అభివద్ధికి బాటలు వేస్తున్నారని వైసిపి కంది కష్ణారెడ్డి, మండల నాయకుడు కంది కష్ణ చైతన్యరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని 9వ వార్డులో ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ కింద రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జెడ్పీకో-ఆప్షన్ సభ్యులు ఎంపీ రఫీ, మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధికంగా నిధులు మంజూరు చేయిస్తున్నారని గ్రామాల్లో పూర్తిగా అంతర్గత రహదారులు సిసిరోడ్లుగా మారుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, వార్డుసభ్యుడు గుడి శాల సురేందర్, సుదర్శన్ రెడ్డి, రాజు, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెర్కవేడు కాంప్లెక్స్ వేలం వాయిదా

నవతెలంగాణ-రాయపర్తి

పెర్కవేడు గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వేలం వాయిదా పడ్డట్లు సర్పంచ్ గారె చిన్నాల తారశ్రీ రాజబాబు తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వేలం ఏర్పాటు చేయగా టెండర్‌లో అప్సెట్ ప్రైజ్ రాకపోవడంతో ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే వారు పాటకు ముందు సీల్డు టెండర్లు దాఖలా చేయాలని వేలం పాట పూర్తి అయిన పిదప సీల్డు కవర్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ముఖ్యమైన కూడలిలో ఉన్న షెటర్లను వ్యాపారం నిమిత్తం ఉపయోగించుకోవడానికి అనువుగా ఉన్నాయని తెలిపారు. ఉత్సాహమంతులు వేలంపాటలో పాల్గొని కాంప్లెక్స్ షట్టర్లను సంవత్సరం పాటు లీజుకు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ వేలం పాటలో ఎంపీటీసీ బండి అనూష రాజబాబు, ఉప సర్పంచ్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కరోబార్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్సీ,ఎస్టీ డబ్ల్యుజేఏ జిల్లా కన్వీనర్‌గా మహేష్

నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణ ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ వరంగల్ జిల్లా కన్వీనర్‌గా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఈదునూరి మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ తెలిపారు. శనివారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా మల్లేష్, రాజశేఖర్ లు పాల్గొని, సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయవలసిన అవసరంఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన జర్నలిస్టులు తప్పక సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా, సామాజికంగా అభివద్ధి చెందాలని, దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని ప్రతి ఎస్సి జర్నలిస్టుకు అందించి, ఎస్టి జర్నలిస్టుల కోసం గిరిజన బంధును ప్రవేశపెట్టి, డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ప్రత్యేక వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం కోకన్వీనర్లుగా నర్మెటయాదగిరి, అలువాల సైదులుకు భాధ్యతలను అప్పగించారు.

ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 25 నుండి సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పోరుయాత్ర ను జయప్రదం చేయాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. సోమవారం శివనగర్‌లోని తమ్మెరభవన్‌లో గన్నారపు రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో మేకల రవి మాట్లాడుతూ శ్రామిక జన విముక్తి కోసం, పీడిత ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాదిమంది అమరుల త్యాగాల వారసులుగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 సందర్భంగా పార్లమెంటులో చట్టం చేసి అందులో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పక్షపాత వైఖరిని ప్రజా ఉద్యమాల ద్వారా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 నుండి ఏప్రిల్ 5వరకు బయ్యారం నుండి హనుమకొండ వరకు వందలాది మంది రెడ్‌షర్ట్ వాలంటరీ దళంతో పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధికై గ్రామ గ్రామాన ప్రజలను భాగస్వామ్యం చేస్తూపాదయాత్ర కొనసాగుతుందన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, సంగీ ఎలేందర్, చంద్రకళ, చెన్నకేశవులు నాయకులు తాళ్లపల్లి రహేలా, సంద్ర కుమార్, పరికరాల రమేష్,రమేష్, వెంకన్న, సువర్ణ, యాకాంబర చారి, యాకూబ్, రాజు, చిరంజీవి, కుమార్ పాల్గొన్నారు.

పేపర్ లీకేజీల బాధితులను భర్తరఫ్ చేయాలని బీజేపీ దీక్ష

నవతెలంగాణ-పరకాల



ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలు నిర్వహించగా ఆపరీక్షల్లో అవినీతి, అక్రమాలు జరగడంతో పాటు పేపర్ లీకేజీ కావడం అందుకు బాధ్యులైన వారిని బర్తరఫ్ చేసేలా చర్యలు చేపట్టాలని పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్టాండ్ కూడలిలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి రతన్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 30లక్షల నిరుద్యోగ యువకులతో ప్రాణ చలగాటం ఆడుతుందని ఎన్నో ఏళ్ళు కష్టపడి ఉద్యోగమే ఏకైక లక్ష్యంగా గ్రూప్ వన్ పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న యువత ఒకేసారి చావుకాబర్ను వినడం ఆశ్చర్యానికి గురి చేయడమే కాకుండా వారి జీవితాల్లో సర్వనాశనం చేసేలా చూడడం దారుణమైన సంఘటన అన్నారు. అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి పదవుల నుండి, హోదాల నుండి బర్తరఫ్ చేశారని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన బాధ్యులు ఎవరినైనా వదిలిపెట్టకూడదని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఒక్కొక్కరికి లక్ష నష్టపరిహారం చెల్లించి పరీక్షలను మళ్లీ రాసేలా, అవినీతి జరగకుండా చూడాలన్నారు. జగిత్యాల జిల్లాలోని ఓ మండలం ఓ గ్రామానికి 50మంది గ్రూప్-1 లో క్వాలిఫై కావడం లో అంతర్యం ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని నిలదీశారు. రూ.3 లక్షల నుండి రూ.5లక్షల వరకు డిమాండ్ చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడిన టిఆర్ఎస్ నాయకుల బంధువులు మంత్రుల బంధువులను గుర్తించి అట్టి వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి, నాయకులు మేఘనాథ్ ,గురు ప్రసాద్ ,సత్యనారాయణ, ఎర్రం రామన్న, ఆర్పి జయంతిలాల్, మేకలరాజవీరు, మార్క బిక్షపతి మార్త రాజభద్రయ్య, వెంకటస్వామి ,శ్రీనివాస్‌5, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పట్ల నిర్లక్ష్యం వహించలేదు : చైర్మన్ ముద్దసాని



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 66వ సాధారణ మహాసభలను సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన 66వ సాధారణ మహాసభను సోమవారం నిర్వహించారు. మొదటగా సహకర గీతం పాడిన తర్వాత సీఈఓ చిట్టే రవి మహాసభ నివేదిక, సమావేశ తీర్మానంల ఆమోదం, జమ చెల్లింపులువరి శీలించి ఆమోదించారు. 2023 , 2024 అంచనా బడ్జెట్ ఆమోదించుట గురించి అధ్యక్షుడి అనుమ తితో రైతులకు వివరించారు. ఈ సంద ర్భంగా చైర్మ న్ మాట్లాడుతూ రైతులకు అందించే యూరియా అంచనాలకు మించి తెప్పించానని రైతులపట్ల నిర్లక్ష్యం వహించలేదన్నారు. రైతు తొగరు చెన్నారెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు అల్లాడుతున్నారని సహకార సంఘం ద్వారా ఒక ఎకరానికి ఎన్నిబస్తాల యూరియా రైతువేసినాడో కనీసం యూరియా ఖర్చులు కట్టించి రైతులను సంఘం ఆదుకోవాలన్నారు. అదేవిధంగాన్యాయంగా సొసైటీ వ్యవస్థాపకులు కంది వీరరెడ్డి అయితే సంఘం ప్రతిపాదనలో అర్శనపెల్లి వెంకటేశ్వరరావు పేరును ఎలా ప్రస్తావిస్తారన్నారు.త్వరలో వ్యవస్థాపకులుకంది వీరారెడ్డి కాం స్య విగ్రహాన్ని స్థాపించాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో జెడ్పిటిసి పత్తి నాయక్, సర్పంచ్ కుండే మల్లయ్య, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, మహిళ డైరెక్టర్లు, రైతులు, పీఏసీఎస్ పాలకవర్గం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : కొండేటి



నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల కురుస్తున్న అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో సోమవారం బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డితో కలిసి చింతనెక్కొండ, ఏనుగల్, చౌటపల్లి గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్ట పాయిన రైతులను పరామర్శించి, పాడైపోయిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంతో చేస్తున్నట్టు బూటకపు మాటలు తప్పా చేసింది ఏమి లేదని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాగే రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని గనక అమలు చేసుంటే ఇలా ఆకాలంగా పంట నష్ట రైతులకు పరిహారం వచ్చేదని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఈ అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.లేదంటే రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్మాణం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు తౌడోజు శ్రావణ్ చారి, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్,మండల ఉపాధ్యక్షులు వినోద్ ఆయా గ్రామాల రైతులు, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు : నాయిని



నవతెలంగాణ-కాజీపేట

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలనుమరచి పాలన సాగిస్తున్నారని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రను సోమవారం కాజీపేట మండల పరిధిలోనీ బాపూజీ నగర్ నుండి నాయిని రాజేందర్‌రెడ్డి నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్లో కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ బాపూజీ నగర్ కాజీపేటలో ప్రారంభమై పాపడాల గల్లి, బూడిద గడ్డ, బెల్ట్ ఖాదర్ గల్లి, డీజిల్ కాలని, భవాని నగర్, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్, ఆదిత్య స్కూల్, బాలాజీ నగర్, ఇంపీరియల్ కాలని, ఏఆర్‌రెడ్డి కాలనీ, పోచమ్మ ప్రభుత్వ పాటశాల వరకు నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల చార్జ్ షీట్ ను, రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేరవేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. కాజీపేట ప్రాంతం అభివద్ధి ఆమడ దూరంలో ఉంటుందని, కాజీపేట అభివృద్ధి ఏంటో స్థానిక శాసన సభ్యులు ప్రజలకు వివరించాలన్నారు. కాజీపేట్ బ్రిడ్జి నిర్మాణం నత్త నడకన సాగుతుంది, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ మాటమరిచారని, 2018 నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులను, ఆసరా ఫించన్లను, మంజూరు చేయలేదు,నిరుద్యోగులకు ప్రతి నెల 3016 నిరుద్యోగ భ్రుతి చెల్లిస్తామంటూ 2018ఎన్నికల్లో ఇచ్చిన హామి ఇంతవరకు నెరవేర్చలేదు, నిరుపేదలకు అందాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలిందన్నారు. ప్రతి పనిలో కమిషన్‌లో అడగటంతో పనులు చేయటానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు.

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల పరం చేస్తూ ప్రజా వ్యవస్థను దెబ్బతీస్తుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలందరికీ కావాలని రానున్న ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, నాయకులు మేకల ఉపేందర్,రాజు, ఇప్పా శ్రీకాంత్, గరిగే శివకష్ణ, తుమ్మడి మానస మధు, గాజుల విజయ్, సంగాల ప్రశాంత్ కుమార్, అరూరి సాంబయ్య, రంగు సుదీర్, మహమ్మద్ హలీం, గుర్రం జ్యోతి అమర్ నాథ్, క్రాంతి భరత్, కొండా శివ, డివిజన్ అధ్యక్షులు పోగుల సంతోష్, బంక సతీష్ యాదవ్, నాగపురి లలిత, మహమ్మద్ రహమతుల్లా, తారల శేఖర్, తోల పవన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్,జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వప్న , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి



సంగెం గవిచర్ల గ్రామంలో ఉగాది పర్వదినం రోజున జరిపే గుండయ్య బ్రహ్మయ్య జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, లేదంటే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వివిధ పార్టీల నాయకులతో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పర్వతగిరి సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ జాతర ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని ఆయన వివిధ పార్టీల నేతలకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎస్సై భరత్, సర్పంచ్ రమా శ్రీనివాస్,ఎంపీటీసీ సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ యాకయ్య,గుడి చైర్మన్ కొంతం యాదగిరి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్నాపత్రాలు

నవతెలంగాణ-రాయపర్తి

పదవ తరగతి ప్రశ్నా పత్రాలను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసులకు అప్పగించి భద్రపరచినట్లు రూట్ ఆఫీసర్ డి అశోక్ కుమార్ తెలిపారు. మొదటి విడతలో వచ్చిన ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్ కారాగారంలో ప్రతిష్ట భద్రత నడుమ ఉంచినట్లు వివరించారు. రెండవవిడత ప్రశ్న పత్రాలు రానున్నట్లు పేర్కొన్నారు. వచ్చేనెల మూడవ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని విధాలుగా సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఉపోద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఎస్ఎస్ పాఠశాల చీఫ్ సూపరెంటెంట్ రావుల భాస్కర్ రావు, గురుకుల ఆశ్రమ పాఠశాల చీఫ్‌సూపరింటెండెంట్ రవికుమార్, అధికారులు శ్రీనివాస రావు, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని పదవ తరగతి ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్లో స్థానిక ఏఎస్ఐ ఎన్ లక్షణామూర్తి సమక్షంలో సోమవారం స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారని ఏఎస్ఐ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ లో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలు సెట్ వన్ పత్రాలను పోలీస్ స్టేషన్లోనే భద్రపరిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూట్ 2 ఆఫీసర్లు కొర్ర సారయ్య మరియు రమేష్ బాబు ఎస్కర్ట్ పోలీసులు విద్యా సాగర్ రెడ్డి, రాజు, చీఫ్ కస్టోడీయన్‌లు వెంకటరాం నర్సయ్య,ప్రసన్న లక్ష్మి,డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు ఉమా మహేశ్వర్,రజిని ,స్థానిక పోలీస్ సిబ్బంది స్వామి,రాజు, సీఆర్పీ సంపత్ ,మెసెంజర్ యాదగిరి ,సిబ్బంది స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మహిళ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ

24వ డివిజన్ మహిళల కోసం నిర్వహించే క్రీడలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 24వ డివిజన్ కార్పొరేటర్ రామ తేజస్విని ఆకుతోట శిరీష్ డివిజన్ మహిళలను కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తూర్పు నియోజకవర్గం లో నిర్వహిస్తున్న మహిళ క్రీడోత్సవాలను పురస్కరించుకొని 24వ డివిజన్‌లో నిర్వహించే 11 రకాల క్రీడల నిర్వహణపై సమావేశాన్ని సోమవారం డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు పని భారం నుండి ఉపశమనం పొంది మానసిక ఉల్లాసాన్ని కలిగించాలని ఉద్దేశంతో వరంగల్ తూర్పులో నిర్వహిస్తున్న మహిళా క్రీడోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆదేశాల మేరకు 24వ డివిజన్లో ఈనెల23 ,24, 25వ తేదీలలో 11 రకాల క్రీడలను నిర్వహించడం జరుగుతుందని కావున డివిజన్లోని మహిళలు క్రీడలలో పాల్గొని క్రీడా ఉత్సవాలను విజయం వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఓ రామ ఆర్పీలు రాణి పుష్ప ఉమా రజియా డివిజన్ అధ్యక్షులు శివరాజు బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు దాచంపల్లి సీతారాం, కిరణ్ కుమార్, సద్దాం, మదన్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ ఆసియా స్థాయి క్రీడా పోటీలకు రిషి ఎంపిక

నవతెలంగాణ-వేలేరు



జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మల్లికుదుర్ల 8వ తరగతి విద్యార్థి మోడెరిషి దక్షిణ ఆసియా స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం దుర్గా భవాని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొదల రాజిరెడ్డి, జెడ్పిటీసి చాడ సరితరెడ్డి, ఎంపీటీసీ బాల్లే వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గోవింద సురేష్, యువజన సంఘ సభ్యులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థి మోడెరిషిని అందుకు కృషిచేసిన పీఈటీ ఆరూరి సుమలతను అభినందించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మా గ్రామ పాఠశాల విద్యార్థి దక్షిణాసియా స్థాయికి(ఇంటర్నేషనల్) ఎదగటంఎంతో సంతోషకరమని, నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన అబ్బాయిని ప్రోత్సహించిన పీఈటీ, ఉపాధ్యాయులు అభినందనీయులున్నారు. జెడ్పిటీసీ చాడ సరితారెడ్డి మాట్లాడుతూ మేమంతా ఈ పాఠశాలలోనే చదువుకున్నామని, మా పాఠశాల విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎదగటం మా పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఈ అబ్బాయి భూటాన్ దేశంలో జరిగే సాఫ్ట్ బేస్ బాల్ క్రీడా పోటీలకు వెళ్లి విజయంతంగా తిరిగి రావాలని, అబ్బాయికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని ఉపాధ్యాయ బృందం సహకారంతో సమకూర్చగలమని అన్నారు. ఈ సదర్భంగా గ్రామపెద్దలు, విద్యార్థి తల్లిదండ్రులను విద్యార్థిని అభినందించారు.

నాటుసార తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వ నిషేధిత నాట సారాను అక్రమంగా రవాణా చేస్తున్న వారి వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె. జగన్నాధరావు తెలిపారు. ఎక్సైజ్ సీఐ కథనం ప్రకారం.. మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామం నుండి నాటుసారాను అక్రమంగా రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం మేరకు సోమవారం ఎక్సైజ్ పోలీసులు రూట్ వాచ్ చేస్తుండగా గుగులోతు సదర్‌లాల్ తన ద్విచక్ర వాహనంపై 10 లీటర్ల నాటు సారా రవాణా చేస్తూ పట్టుపడ్డాడు. భూక్య మొగిలి తన ద్విచక్ర వాహనంపై పది లీటర్ల నాటుసారా రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. రెండు ద్విచక్ర వాహనాలను, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సూర్య నాయక్ తండ కు చెందిన గగులోతు సదర్ లాల్, భూక్య మొగిలి, సురేష్, మాలోతు బిమ్ నాయక్ ను శాయంపేట తహసిల్దార్ ముందు రెండేళ్ల కాలానికి, రూ.2 లక్షల కూచికత్తుపై బైండోవర్ చేసినట్లు తెలిపారు. నాటు సారా తయారుచేసిన, విక్రయాలు జరిపిన పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ పద్మ, సిబ్బంది లక్ష్మణాచారి, శ్రీనివాస్, రవీందర్, సత్తయ్యలు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-పర్వతగిరి





మండల కేంద్రంలోని రిజర్వాయర్ పనుల్లో సరైన నాణ్యత లేదని సంబంధిత కాంట్రాక్టర్ కు అమ్ముడు పోయిన అధికారులు పనుల్లో నాణ్యతను పాటించలేదని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రం లోని రిజర్వాయర్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలతో మరమ్మతు చేసినామని చెప్తున్నా ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం పనులుచేసి నెల గడవకముందే మొన్న కురిసిన వర్షాలకు రిజర్వాయర్ తూము కూలిపోవడానికి సిద్ధంగా ఉందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ దీన్ని సందర్శించి సంబంధిత కాంట్రాక్టర్,అలాగే ఈ రిజర్వాయర్ పనులు జరుగుతున్నప్పుడు ప్రేక్షక పాత్ర పోషించిన అధికారుల పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారులకు, నాయకులకు ఏటీఎం లాగా మారిందని విమర్శించారు. ఈ అవినీతి నిర్మాణం పై విజిలెన్స్ కమిటీ క్వాలిటీ కంట్రోల్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, సుధాకర్, కూసం రామచందర్, నరకుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ యూనియన్ అధ్యక్షునిగా ఎల్లేష్

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పెయింటర్ యూనియన్ నూతన అధ్యక్షునిగా గబ్బెట ఎల్లేష్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకంతో సభ్యులు యూనియన్ అధ్యక్షులు గెలిపించినందుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. పెయింటర్స్ యూనియన్ కార్మిక సంఘానికి అభివద్ధి చేస్తూ, కార్మికులపక్షాన పోరాడుతూ సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లి ముందుంటానన్నారు. ప్రధాన కార్యదర్శిగా కనకం శివకుమార్, ఉపాధ్యక్షులుగా దార్ల రాజ్ కుమార్, ఆవారి లక్ష్మణ్, బొల్లె శ్రీనివాస్ సదరం తిరుపతి ఎస్.కె బషీర్ కార్యదర్శి కనకం శివకుమార్, కోశాధికారిగా ఎస్.కె జలీల్, కీర్తిసురేష్, ముఖ్యసలహా దారులుగా ఇనుగాల సతీష్, బస్కే రాజు, కొలువుల ప్రభాకర్, అలిబిలి బిక్షపతి, ఎస్ మల్లికార్జున స్వామి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ మంద రాజ్‌కుమార్, తిరుపతయ్య,ఇనుగాలరాజు, కుమ్మరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

స్నేహితుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పాలకుర్తి

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఏడు నెలలు చికిత్స పొందుతూ ఇటీవలే మృతి చెందిన చిలకమారి వెంకటేష్ కుటుంబానికి స్నేహితులు సోమవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్రంలో గల విద్యా జ్యోతి హై స్కూల్లో 2009-10 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబానికి 45,000 ఆర్థికసహాయాన్ని అందించారు. మృతుడి చిన్న కుమార్తె బాన్విక శ్రీ పేరున ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు బండి ప్రశాంత్, జంపాల శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు బండి సోమయ్యలు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ కవిత



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేయడం జరిగింది. కేసముద్రం మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన గోసుల పద్మకు 36,000, గోసుల ఐలమ్మకు 16,000, గుగ్గిళ్ళ ఎల్లయ్యకు 12,000 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మైనారిటీ ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు



నవతెలంగాణ-లింగాలఘనపురం


ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల నిధుల మంజూరు పథకాలు పంపిణీలో భాగంగా లింగాలగణపురం మండలంలోని నెల్లుట్ల మైనార్టీ ఈద్గా కబరస్థాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణంకు ఐదు లక్షల సిఎంఆర్ఎఫ్ ఫండ్స్ కడియం శ్రీహరి ముస్లిం మతపెద్దలకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి, ఎండి, ఫక్రుద్దీన్, షరీఫ్, యూసుఫ్,అహ్మద్,ఉమర్, బాబుమియా,ఇక్బాల్,మక్బూల్, హనీఫ్, కమర్, ఆజం, రిజ్వాన్, రియాజ్, ఆసిఫ్, ముజాహిద్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ నిధులు పంపిణీ

మండలంలోని పలు గ్రామాల్లో దళిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు మార్పు శ్రీనివాస్ రెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, విజయ భాస్కర్, నాగరాజు, వెంకటరెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

తొరూరు పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని 12,15, 3వ వార్డులలో కలియ తిరుగుతూ శానిటేషన్, వాటర్ సమస్య పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఖాళీ ప్లాట్లలో ప్లాస్టిక్ కవర్లు ఉండడం వలన ఖాళీ ప్లాట్ల యజమానులు ఎవరి ప్లాట్లలో వారు చెత్త లేకుండా చేసుకోవాలని వారం రోజుల లోపల ఖాళీ ప్లాట్ల యజమానులు తమ ప్లాట్లను క్లీన్ చేసుకోవాలన్నారు. లేనియెడల మున్సిపల్ సిబ్బందిచే తొలగించి అట్టిఖర్చులను ప్లాటు యజమానుల నుండి వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఏమైనా తాగునీటి సమస్యలు ఉన్నట్లయితే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. అలాగే ఇంటి పన్నులు, దుకాణా లైసెన్స్ ఫీజులు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. లేనియెడల పెనాల్టీ విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, మహేందర్, వాటర్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

నక్కప్రాణాలను కాపాడిన సుమ - సహకరించిన రైతులు



నవతెలంగాణ-మహబూబాబాద్

వ్యవసాయ బావిలోపడి బయటకు రాలేక చావు బతుకులతో పోరాడుతున్న నక్కను మహబూబాబాద్ పట్టణానికి చెందిన జంతు ప్రేమికురాలు, 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు మహ్మద్ సుమ కాపాడారు. మహబూబాబాద్ మండలం, గడ్డిగుడెం తండాలోని భూక్యా విష్ణు అనే రైతుకు సంబంధించిన వ్యవసాయ బావిలో ఆదివారం రాత్రి ఓ నక్క పొరపాటున పడిపోయింది. సోమవారం తెల్లవారుజామున గమనించిన రైతు.. దానిని కాపాడే మార్గం కానరాక గ్రామపంచాయితీ, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించినా స్పందించక పోవడంతో 'నేనుసైతం' సంస్థ సభ్యురాలు సుమకు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియపరిచారు.గడ్డిగుడెం గ్రామంలోని వ్యవసాయబావివద్దకు చేరుకున్న సుమ మరికొంతమంది రైతుల సహకారంతో నక్కను ప్రాణాలతో బయటకు తీసి అటవీ ప్రాంతం వైపు వదిలేశారు.దీంతో గడ్డిగుడెంకు చెందిన రైతులు, మహిళలు హర్షం వ్యక్తంచేశారు.నక్కను కాపాడటంలో సుమకు సహకరించిన వారిలో భూక్యా విష్ణు, కసనబోయిన కొమరయ్య, దారావత్ జ్యోతి, దారావత్ బిచ్చ, ఈసం వెంకటేష్, ఆంగోత్ లోకేష్ ఉన్నారు.


మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన బానోత్ బిషిని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం వెంకటాపురం సేవా ట్రస్టు వ్యవస్థాపకులు కొండ యాకన్న ఆధ్వర్యంలో గ్రామస్తులు, మిత్రుల సహకారంతో బిషిని బంధువులకు సోమవారం రూ. 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కొండ యాకన్న మాట్లాడుతూ గ్రామస్తులు, మిత్రుల సహకారంతో సేవా ట్రస్టు ద్వారా గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చిన ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. కరోనా సమయంలో దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని పేద ప్రజలకు సేవా ట్రస్టు ఎప్పుడు అండగా ఉంటుందని, అదే విధంగా గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, బతుకమ్మ సంబరాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక సహాయం చేసిన దాతలకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ హుస్సేన్, యాకూబ్, వెంకన్న, భద్రు, వీరన్న, శ్రీను, వెంకట్ రాములు, పెద్దబిచ్చతండా, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం సెర్ప్ ఉద్యోగులు కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.సెర్ప్ ఉద్యోగులకు కొత్త పేస్కేల్ అమలుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఉద్యోగులంతా కేసిఆర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.


ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మహిళా సమాఖ్యలో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పేస్కేల్ వర్తింపజేస్తూ, ఉద్యోగ క్రమబద్దీకరణ జీఓ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ, సోమవారం రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యను తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సమ్మక్క, వరలక్ష్మి, ఏపీఎంలు కవిత, సారయ్య, శంకరయ్య, రమేష్, సీసీలు సంపత్, రీనావతి, ఉమ, రమా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగస్తుల హర్షం



నవతెలంగాణ-చిన్నగూడూరు

సెర్ప్ ఉద్యోగస్తులకు పేస్కేల్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఏపీఎంలు శంకర్, కిరణ్ కుమార్, రాములు, వీరయ్య, పాపయ్య, వెంకన్న, సీసీలు మల్లేష్, శ్రీరాములు, స్వర్ణలత, నలిని, కృష్ణయ్య, రమణమ్మ, ఇందిరా, రుక్మిణి, మంగమ్మ, సమ్మయ్య, భీముడు పాల్గొన్నారు.

కష్టపడే వారికి తప్పక స్థానం దక్కుతుంది

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య


నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పార్టీలో కష్టపడే వారికి తప్పక స్థానం దక్కుతుందని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన గుండె అనిల్‌ను నియోజక వర్గ సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. తన రాజకీయ ప్రగతిలో ముఖ్య భూమిక పోషిస్తూ, పార్టీ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, నాయకులకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జులుకుంట్ల రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ యూత్ ఇంచార్జి మారేపల్లి ప్రసాద్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బొంకూరి మహేష్, బొంకూరి దయాకర్, వార్డ్ సభ్యులు దైద లెనిన్, యూత్ నాయకులు చాగంటి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్


నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. తాను నిరుపేద ఒంటరి మహిళనని, జీవనోపాధి కోసం అంత్యోదయ రేషన్ కార్డును మంజూరు చేయాలని బచ్చన్నపేట మండలానికి చెందిన ముద్రకోల కవిత ధరఖాస్తు చేసుకున్నారు. తాను వంద శాతం వికలాంగుడినని, కిరాణం, జనరల్ స్టోర్స్ పెట్టుకునేందుకు దివ్యాంగులకు కల్పించే సబ్సీడీ రుణాన్ని మంజూరు చేయాలని రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన బిట్ల విఠల్ కలెక్టర్‌ను కోరారు. అదే మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కండ్లకోల బుచ్చయ్య అనే రైతు తన కబ్జాలో ఉన్న భూమిపై ధరణి ద్వారా పాసు బుక్కు ఇప్పించాలని కోరారు. తాను గతంలో ప్రభుత్వ కార్యాలయంలో స్వీపర్‌గా పని చేశానని, ప్రస్తుతమున్న కొత్త కాంట్రాక్టర్ పనిలో నుండి తీసి వేశాడని, జీవనోపాధి కోసం ఏదైనా కార్యాలయంలో స్వీపర్ ఉద్యోగం ఇప్పించాలని జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన గుండె రేణుక వినితిపత్రం అందజేశారు. తనకు తెలియకుండా తన భూమిని ఇతరులు అక్రమంగా పట్టా చేయించుకున్నారని, సదరు పట్టాను రద్దు చేసి తన పేరిట ఇప్పించాలని లింగాలఘణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన ఆర్ లక్ష్మి ప్రజావాణిలో ధరఖాస్తు చేసుకున్నారు. తన స్వంత భూమిని కబ్జా చేసేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారని, అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని బచ్చన్నపేట మండలానికి చెందిన మార్క అంజయ్య అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో మొత్తం 56 ధరఖాస్తులు రాగా అందులో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నందున ఆ శాఖ అధికారులు ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పి.డి. రాంరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఒ కృష్ణవేణి, పిఆర్ ఈఈ చందశేఖర్, జనగామ తహాసీల్దార్ రవీందర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



బీజేపోల్లు... ఏ మొఖం పెట్టుకుని గ్రామాల్లోకి వస్తున్నారు...

తప్పు చేయను.. క్షమాపణ చెప్పే పరిస్థితుండదు - రూ. 25కోట్లతో నియోజకాభివృద్ధి పనుల మంజూరీ - డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణా ప్రజలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజేపి పార్టీ, ఆపేరు చెప్పుకుని తిరుగుతున్న నాయకులను అడుగడుగునా అడ్డుకోవాలని,ఊర్లోకొస్తే తరిమికొట్టాలని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ధ్వజమెత్తారు.సోమవారం నియోజక వర్గ పరిధిలో 7మండలాలకు చెందిన రూ. 25కోట్ల విలువైన అభివద్ధి పనుల నిధుల మంజూరీ పత్రాలు, రూ. 44లక్షల విలువ సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు, రూరల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడియం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రాజకీయంగా ఎదిగి ఉమ్మడి రాష్ట్ర గుర్తింపుతో సుదీర్ఘకాల మంత్రిగా వ్యవహరించి అవకాశాన్ని, అధికారాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి నీతి, నిజాయితీతో చేయిచాచకుండా , నియోజక వర్గ ప్రజలకు ఏలాంటి తలవంపులు తేకుండా చిత్తశుద్ధితో పనిచేశానని అన్నారు. దేవాదులపై నాటి పాలకుల నిర్లక్ష్యంతో వలస వెళ్లి ఈ ప్రాంతం, కాళేశ్వరం, దేవాదులతో జిల్లాను సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. మల్లన్నగండి కుడికాలువతో ఏడు గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు నీరందించే పనులు జూలైలోపు పూర్తవుతాయని, చిల్పూర్, ధర్మసాగర్ మండలంలో పలు గ్రామాలకు సాగునీరు అందించే దిశగా మల్లన్నగండి, నష్కల్‌లో లిఫ్టులు ఏర్పాటుకు రూ. 105కోట్ల టెండర్ అయిందని, అలాగే ఎడమ కాలువతో నాలుగు వేలఎకరాలకు సాగునీరు అందించే వీలుందని, గతంలో మంజూరై, భూసేకరణ జరిగినప్పటికీ ఎవరికీ ఆలోచన రాలేదని, త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. కేసీఆర్ భగీరథ ప్రయత్నంలో మిషన్ భగీరథతో ప్రతీ ఇంటికి తాగునీరు వచ్చిందని, నియోజక వర్గంలో రిజర్వాయర్లు ఉన్నాయని, వాటి కెపాసిటీ, ఆ తెల్వని వారు కూడా నేనే తెచ్చామని మాట్లాడుతున్నారని ఆగిన పనుల్ని పూర్తిచేస్తే బాగుంటుందని అన్నారు. సమగ్ర సమీక్ష తో రెండు పంటలకు, ప్రతీ ఎకారకు సాగునీటిని అందించే దిశగా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరష్కరించే బాధ్యత తనదేనన్నారు.తాను ఏనాడు పదవులు, ప్రభుత్వ పథకాలను అమ్ముకోలేదని,తనకంఠంలో ప్రాణమున్నంత వరకు తప్పు పనిచేసే ప్రసక్తే లేదని, ఒకరి దగ్గరికెళ్లి క్షమాపణ చెప్పే పరిస్థితి ఉండదన్నారు. ఉన్నత చదువుతో ర్యాంకులు సాధించి, ఫీజులు కట్టలేని పేద ఆడ బిడ్డలకు కడియం ఫౌండేషన్ ద్వారా 18 మంది ఆడ పిల్లలకు స్వయంగా ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. మోడీ విభజన హామీలు అమలు నెరవేర్చలేదని, మోడీ దగ్గర ఈప్రాంత బీజేపీ నాయకులకు పలుకుబడి అధిక నిధులు, ప్రాజెక్టులు తేవాలని కనీసమైనా కాళేశ్వరం జాతీయ హెూదా,బయ్యారం ఉక్కు కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలోగ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మారుజోడు రాంబాబు, రాపోలు మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి,ఉద్దేమారి రాజ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు జగన్మోహన్ రెడ్డి, అన్నం బ్రహ్మ రెడ్డి, మారేపల్లి శ్యాం రెడ్డి, రాజేష్ నాయక్, వైస్ ఎంపీపీ సరితానర్సింహ, సర్పంచులు ఉద్దేమారి రాజ్ కుమార్, కోతి రేణుకా రాములు, రుప్లా నాయక్, లొడెం రజిత, రవీందర్, అనితబాబు, ఎంపిటీసీలు బూర్ల లతా శంకర్, రజాక్ యాదవ్, దేవేందర్, కడియం యువసేన నాయకులు ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, హఫీజ్, పొన్న రాజేష్, గడ్డమీది కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



నవతెలంగాణ - నర్మెట్ట

నర్మెట్ట మండలం వెల్దండ గ్రామానికి చెందిన నిరుపేద దళితుడైన బక్క మల్లు నర్సింగరావు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వారి కుమారుడు బక్కమల్లు ప్రశాంత్ 8 సంవత్సరాలు బాలుడికి ప్రమాదవశాత్తు ఒంటికి నిప్పంటుకొని తీవ్ర గాయాలు కావడంతో బాలుడిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్సను కొనసాగిస్తున్నారు. గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే స్పందించి, వారి నివాసంలో బాలుడిని పరామర్శించి ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాగపురి కిరణ్ కుమార్ బాలుడికి పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో బాలుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, నర్సింగరావు, అనిల్‌లు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి : సోమ రాజశేఖర్

నవతెలంగాణ-తొర్రూరు


మండలంలో అకాల వర్షాలు, వడగండ్ల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో అకాల వర్షాలు, వడగండ్ల వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల వరి, మొక్కజొన్నమిరప, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ఆరుగాలం కష్టించిన రైతులకు అకాల వర్షాలు తీవ్ర నష్టం చేశాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపి త్వరగా రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని కోరారు.కేంద్రంలో నరేంద్ర మోడీ,రాష్ట్రంలో కేసీఆర్ మొండి వైఖరి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకోవాలని కోరారు.

చైల్డ్ లైన్ వారిచే అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో మహబూబాబాద్ జిల్లా చైల్డ్ లైన్ 1098 వారి ఆధ్వర్యంలో సోమవారం పిల్లలకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డిఎస్‌విఎస్ మాధురి అధ్యక్షత వహించారు. ముందుగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చైల్డ్ లైన్ పై అవగాహన కలిగి ఉండాలని, బడి ఈడు పిల్లలపై ఎలాంటి వేధింపులున్న 1098కు ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలని చెప్పారు. ముఖ్యఅతిథులు చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఉన్న వారిని పిల్లలు అంటారని, పిల్లలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కులు ఉంటాయని చెప్పారు. పిల్లలను వేధించినట్టయితే పోక్సో చట్టం కింద కేసులు పెడతారని తెలిపారు. ఈ సమావేశానికి సమన్వయ కర్తగా రామ్మోహన్ బయగాని వ్యవహరించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ స్టాఫ్ అరుణ, కళ్యాణి,సాయి, పాఠశాల ఉపాధ్యాయ బందం శ్రీశైలం, శౌరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


సిమెంటు బెంచీలు వితరణ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

నోముల శ్రీనివాసరావు యొక్క తండ్రి నోముల కొండయ్య స్మారకర్థం సోమవారం ఇనుగుర్తి గ్రామానికి ఐదు సిమెంటు బెంచీలు బహుకరణ చేయడం జరిగింది. వాటిని గ్రామంలోని ప్రధాన కూడలిలలో అమర్చడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పింగిలి శ్రీనివాసు, పప్పుల వెంకన్న, గోగుల ఉమేష్, యనమల దర్గయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి : పెండెం ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-పెద్దవంగర


విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలని దాత పెండెం ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం తన భార్య పెండెం లావణ్య జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పదోతరగతి భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. సమయాన్ని వృథా చేసుకోకుండా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒత్తిడికి గురి కాకుండా, విద్యార్థులంతా ఇష్టపడి చదవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిరుపేద విద్యార్థులకు తమకు తోచిన సహాయం అందించాలన్నారు. అనంతరం దాతల సేవా గుణాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, కళ్యాణి, సంధ్యారాణి, సైదమ్మ, శ్రీలత, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, బొమ్మకల్ సర్పంచ్ కేతిరెడ్డి దీపిక నరసింహారెడ్డి అన్నారు. సోమవారం చిట్యాల, బొమ్మకల్ గ్రామాల్లో పోషణ పక్వాడ్, మానుకోట మహిళా శిశు మాసోత్సవాలను ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చిరుధాన్యాల ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. చిరుధాన్యాలలో పోషకాలను గుర్తించి అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయమన్నారు. చిరుధాన్యాలలో లభించే పోషకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వాటి విలువను ప్రజలకు వివరించాడనికే ఇలాంటి కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, శిరీష, అంగన్వాడీ టీచర్లు రంగు అంబిక, రాజేశ్వరి, శోభ, కనకదుర్గ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.


వడగండ్ల వానకు నష్టపోయిన పంటల పరిశీలన



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని బత్తులపల్లి, కార్లాయి, తాటి వారి వేంపల్లి, గోపాలపురం మొదలైన గ్రామాలలో అకాల వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న ఇతర పంటలను సోమవారం మహబూబాబాద్ ఆర్‌డిఓ కొమురయ్య పరిశీలించారు.గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానల వల్ల తీవ్రంగా నష్టపోయిన పంటల వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. పంట నష్టంపై సరైన నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా వడగండ్ల వర్షాలకు ధ్వంసమైన విద్యుత్ స్తంభాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఆయన వెంట విద్యుత్ శాఖ ఎస్ఈ జనగాం నరేష్, ఎంపీడీఓ భారతి, ఏఈ సురేష్ నాయక్, తహసీల్దార్ నర్సయ్యమండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, హార్టికల్చర్ అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలు దేశానికి ఆదర్శం : ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం చిట్యాల గ్రామానికి చెందిన ఆవుల కవితకు మంజూరైన రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీపీ ఈదురు రాజేశ్వరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అనారోగ్యాలకు గురై ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం తీసుకున్న పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పేరిట ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఆవుల సోమన్న, నాయకులు గజ్జి శివయ్య, ఆవుల సత్యనారాయణ, కోతి రాజు, గజ్జి వెంకన్న, యాదవ సంఘం నాయకులు ఆవుల వెంకన్న, ఆవుల సోమేశ్వర్, ఆవుల ఐలయ్య, ఎల్తూరి మహేష్, ఆవుల మల్లమ్మ ఆవుల భారతమ్మ, ఆవుల కేతమ్మ, లింగంపెల్లి శోభ తదితరులు పాల్గొన్నారు.


నల్లబెల్లం పట్టివేత



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్టంలో నిషేధించిన నల్లబెల్లం రవాణా చేసినా, సారా తయారు చేసిన కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ మధు వర్మ అన్నారు. సోమవారం వారు వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, అసిస్టెంట్ కమీషనర్ నాగేందర్ రావు ఆదేశాల మేరకు మరిపెడ మండలంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్వసనీయ సమచారంతో ప్రత్యేక బృందం మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెం నుండి సోమ్లు తండా గ్రామంనకు వెళ్ళే దారిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈక్రమంలో ఓ ట్రాలిలో సుమారు 2,100కిలోల నల్లబెల్లం రవాణా చేస్తుండగా పట్టుకోవటం జరిగింది. ఈ ఘటనలో సోమ్లు తండకు చెందిన గుగులోతు నవీన్, నెల్లూరు జిల్లాకు చెందిన పుల్లారెడ్డి లపైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారి తెలిపారు. ఈ దాడులలో కానిస్టేబుల్స్ సత్య ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రవణ్, మధర్ పాల్గొన్నారు.


రైతులకు నష్టపరిహారం అందించాలి : ఏఐకేఎంఎస్



నవతెలంగాణ-గూడూరు

వడగండ్ల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారంఅందించాలని ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకొని ఎకరాకు 50వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించాలన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు సర్వేలు నిర్వహించి నష్ట పరిహార సహాయక చర్యలను వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, నాయకులు వజ్జన్న, నర్సయ్య, రామనాథం, భద్రయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న, వరి, మిర్చి, అరటి తోటలు భారీగా దెబ్బతినడం వలన రైతులు బోరునా ఏడ్చే పరిస్థితి వచ్చింది. దీనికి ఎకరాకు 40 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు వేసుకుంటే కోతల సమయంలో వడగండ్ల వాన ముంచెత్తిందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సర్వేలు చేసి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ ఆమలు చేసి రైతుల పక్షాన నిలబడి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కూరపటి చంద్రమౌళి, మండల సహాయకార్యదర్శి రాడపక సత్తయ్య, రాడపక యాదగిరి, మల్లయ్య రైతులు పాల్గొన్నారు.


పంటలను పరిశీలించిన సీపీఎం నాయకులు



నవతెలంగాణ-దంతాలపల్లి

అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సిపిఎం పార్టీ నాయకులు గునిగంటి మోహన్, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, సోమవారం పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి,మొక్కజొన్న, మిర్చి, ఇతర పంటలు వేసిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్, గుగ్గిల వీరభద్రయ్య, వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పంటలను నాశనం చేయడం బాధాకరం




నవతెలంగాణ-గూడూరు

అకాల వర్షాలు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను నాశనం చేయడం బాధాకరమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గుండెంగా, పొనుగోడు, రాములు తండా గ్రామాలలో పర్యటించి వడగండ్ల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంట క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులు ఆందోళన చెందవద్దని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపించి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి రైతులకు తోడ్పాటు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. తమ ప్రాథమిక అంచనా ప్రకారం 1500 ఎకరాల మొక్కజొన్న పంట నష్టపోయారని తెలిపారు. మండలంలో సుమారు 6850 ఎకరాల మొక్కజొన్న పంటను యాసంగి సాగు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో అల్లే రాకేష్, ఏఈఓ విజేందర్, రైతులు పాల్గొన్నారు.

చిన్న ఎల్లాపురంలో పంటల పరిశీలన

మండలంలోని చిన్న ఎల్లాపురం గ్రామంలో వడగండ్ల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న పంటలను ఆర్డీవో కొమరయ్య సోమవారం సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దార్ అశోక్ కుమార్ ఎంపీడీవో, ఏఈఓ, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.


పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-బయ్యారం

గత 4 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన మొక్కజొన్న, పత్తి, మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పెట్టుబడులు పెట్టి పంట చేతి కొస్తుందనుకొన్న సమయంలో అకాల వర్షం, వడగండ్లు, ఈదురు గాలుల వలన పంటలు నేల మట్టమయ్యాయని, పంటలు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల ఏజన్సీ గ్రామాలలో అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంటచేలను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ ప్రతినిధి బృందాలు పరిశీలించాయి. పొమ్మయ్య నేతృత్వంలోని బృందం అల్లిగూడెం, ఇసుకమెది గ్రామాలలో పరిశీలన చేసింది. ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి బానోత్ నర్సింహ ఆధ్వర్యంలోని బృందం కొత్తగూడెంలో నష్ట పోయిన పంట చేలను పరిశీలించింది. ఈ సంధ్బంగా పొమ్మయ్య మాట్లాడుతూ నష్టపోయిన మొక్కజొన్న రైతులకు ఎకరానికి 25వేలు, మిర్చి ఎకరానికి 50వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ వెంటనే పంటనష్టం అంచనాలను తయారు చేసి ప్రభుతానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. గత 4 రోజులుగా వర్షాలు కురుస్తున్నా అధికారులెవరు గ్రామాలకు రాలేదని, పంటనష్టాన్ని పరిశీలించ లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకపోతుల నాగేశ్వర రావు, సనప పరమయ్య, భూక్యా రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




నవతెలంగాణ-కొత్తగూడ

వడగండ్ల వర్షాల మూలంగా నష్టపోయిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బూర్క బుచ్చిరాములు, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్‌లు డిమాండ్ చేశారు. వడగండ్ల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐఎంఎస్ మండల కమిటీ అధ్వర్యంలో తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి మండలంలో ఈదురుగాలులు వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతులందరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, మొక్కజొన్న పంటకు ఎకరాకు 50 వేల రూపాయలు, వరికి 40 వేల రూపాయలు, మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్ట పరిహారం చెల్లించి ఇతర చిరుధాన్యాల పంటలకు ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులచే వెంటనే సర్వేలు నిర్వహించి నష్ట పరిహార సహాయక చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం, ఏఐకేఎంఎస్ నాయకులు చేరాలు, పసునూరి రాజమల్లు, సువర్ణపాక నర్సయ్య, కూసనూరయ్య, రాయపురి కొమురయ్య, భూక్య పూర్ణ, గొగ్గెల రాంబాబు, సదానందం, రాంరెడ్డి, హచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

నవతెలంగాణ-గంగారం

చిరుధాన్యాల ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రామలక్ష్మి సోమవారం అన్నారు. గంగారం మండల కేంద్రంలో సమావేశంలో గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు చిరుధాన్యాల తినిపించడం వల్ల మెరుగైన ఆరోగ్యం సమకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, మండల సర్పంచ్ బి.సారక్క, అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




నేడు మండలంలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండలంలో మంత్రి సత్యవతి రాథోడ్ విస్తృతంగా పర్యటించనున్నారని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మండలంలోని పసర గ్రామంలో అభ్యుదయ కాలనీలోని ఎంపీపీ ఎస్ స్కూల్ మన ఊరి మనబడి పనులు పూర్తయిన సందర్భంగా నూతన పాఠశాలను ప్రారంభించనున్నారు. అనంతరం దుంపలగూడెం మరియు చల్వాయి గ్రామాలలో భేటీ రోడ్లకు శిలాఫలకం ఆవిష్కరించనున్నారు. అనంతరం ములుగు వెళ్తారని తెలిపారు. ఆయా గ్రామాల పర్యటనలో ప్రజాప్రతినిధులు ప్రజలు సూచించిన సమయంలో పాల్గొనాలని తెలిపారు.

'మొబైల్ ఫోన్ తరంగాలు- పక్షులపై ప్రభావం'పై

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాజు ఆధ్వర్యంలో సోమవారం 'మొబైల్ ఫోన్ తరంగాలు- పక్షులపై ప్రభావం'అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ప్రిన్సిపల్ డాక్టర్ రహత్ ఖానం పాల్గొని మాట్లాడుతూ జీవన శైలిలో వెనువేగంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా పిచ్చుకలు అంతరించి పోతున్నాయన్నారు. పట్టనికరణ,రే ‌డియేషన్, అంతరిస్తున్న పచ్చదనం రసాయనలతో పళ్ళు, ఆహార దాన్యాల ఉత్పత్తి పిచ్చుకలు అంతరించి పోవడానికి కారణాలు అని తెలిపారు. అనంతరం డాక్టర్ రాజు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో పిచ్చుకల మనుగడకు శాపంగా మారిందన్నారు. జన అవాసం లో మధ్య నివసిస్తున్న పిచ్చుకల మనుగడకు ప్రమాదం ఏర్పడితే, అది మానవ మనుగడకు ప్రమాదం అని అన్నారు. అందరూ పిచ్చుకల పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజిత,పరుశురాం ,మున్నయ్య, రాజేందర్ , డాక్టర్ శ్రీనివాస్ రవీందర్, ఆశ, మహేష్ అధ్యాపకేతర బందం వేణుగోపాల్, రవీందర్, వెంకటయ్య, శివ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ -తాడ్వాయి



మండల కేంద్రంలో వివిధ గ్రామాల కు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు సోమవారం రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్ సింగ్ గ్రూప్ - 2, గ్రూప్ - 4కు సంబంధించిన 60 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సేవకులు భూక్య దేవ్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం తన శక్తి వంచన లేకుండా భవిష్యత్తు పుస్తకాలు, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకత్వం గుర్తించి ములుగు నియోజకవర్గ శాసనసభ టికెట్ తనకు ఇస్తే, నాకు నెల నెలకు వచ్చే జీతం మొత్తం విద్యార్థుల భవిష్యత్తుకే అంకితం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజయేందర్ రెడ్డి, సేవాలాల్ రాష్ట్ర నాయకులు రాహుల్ రాజకుమార్, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు సానుభూతిపరుల కేసులో

అందె మానస అరెస్ట్

నవతెలంగాణ-మంగపేట

జిల్లా కేంద్రంలో సీపీఐ మావోయిస్టు సానుభూతిపరుల అరెస్టు కేసులో మండలంలోని విద్యాశాఖలో సమగ్ర శిక్షా అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తురాలు అందె మానస సోమవారం అరెస్టు కావడం కలకలం సృష్టించింది. 2016లో రాజీవ్ విద్యా మిషన్‌లో బాగంగా మండలంలోని విద్యాశాఖలో ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్(ఐఈఆర్పీ) గా అవుట్ సోర్సింగ్ లో చేరిన మానస సుమారు 7 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తోంది. సోమవారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మావోయిస్టు సానుభూతిపరుల అరెస్టు కేసులో మానస ఏ-14గా అరెస్టు కావడంతో విద్యాశాఖలోని సిబ్బంది నివ్వెర పోయారు. 7సంవత్సరాలుగా పని చేస్తూ మావోయిస్టులకు సానుభూతిపరు రాలుగా పని చేస్తుందా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక్కడ విధులు నిర్వహించిన మానస పని తీరుపై ఎలాంటి అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకుందని చెవులు కొరుక్కుంటున్నారు. మానస అరెస్టుతో మండలంలో మావోయిస్టులకు అనుకూలంగా ఏమైనా సమాచారం ఇచ్చిందా అనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. ములుగులో జరిగిన అరెస్టులో ఆమెతో పాటు భర్త బంధువులు కూడా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు ఆందోళన చెందవద్దు

ఆయుష్ ఇన్చార్జ్ డాక్టర్ తనుజారాణి

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్యార్థినిలు ఆందోళన చెందవద్దని ఆయుష్ ఇన్చార్జ్ డాక్టర్ తనిజరాణీ సూచించారు. ఆయుష్ మిషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆయుష్ కిట్స్ అందజేశారు. ఈ క్రమంలో పదవ తరగతి విద్యార్థులకు రాగి లడ్డూలను సైతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుష్ మెడిసిన్ పిల్లల జ్ఞాపకశక్తి మరియు మానసిక ఆందోళనలను దూరం చేస్తుందని , విద్యార్థినులు చక్కగా చదువుకోవడానికి దోహదపడుతుందని వివరించారు. ఆయుష్ ఇన్చార్జ్ డాక్టర్ తనుజరాణి తెలిపారు. కేజీవీబీ పాఠశాల ప్రిన్సిపల్ జయ వసంత లక్ష్మి, ఏఎన్ఎం విద్యార్థినిలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి సెర్ప్ ఉద్యోగుల పాలాభిషేకం

నవతెలంగాణ-భూపాలపల్లి



సెర్ప్ ఉద్యోగులకు పేస్కేల్ వర్తింప చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో నెంబర్ 11ను విడుదల చేసిన సందర్భంగా సోమవారం జిల్లా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జయశంకర్ విగ్రహానికి , గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం డిఆర్డిఓ పురుషోత్తమును కలిసి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ జిల్లా జేఏసీ నాయకులు ప్రవీణ్ , శ్రీనివాస్, అడిషనల్ డీఆర్డిఓ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను భర్తరఫ్ చేయాలి : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ క్యాబినెట్ నుంచి మంత్రి కేటీఆర్ ను తొలగించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం టీఎస్ పిఎస్సి పేపర్ లీకేజ్ అక్రమణపై ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ముఖ్య అతిథిగా బలరాం హాజరై మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం తెలంగాణ టీఎస్పిఎస్సీ లో గ్రూప్ వన్ నోటిఫికేషన్లు లీకేజీ కి కారణం ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కారణమని అన్నారు. నష్టపోయిన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కష్ణవేణి నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కష్ణ, పాలసీ అండ్ రీసెర్చ్ తెలంగాణ ఇన్చార్జి రాజునాయక్, జిల్లా నాయకులు జవహర్, జిల్లా ఉపాధ్యక్షుడు అడప బిక్షపతి, జిల్లా కార్యదర్శి రవీంద్ర చారి, జిల్లా సీనియర్ నాయకులు ఉత్తంకుమార్, మండల అధ్యక్షులు రాకేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజ్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

టీఎస్‌పిఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పట్ల కీర్తి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో నిరసన దీక్ష నిర్వహించారు. స్థానిక మున్సిపాలిటీ లో ఇటీవల నియమించిన 44మంది నిరుద్యోగుల నుంచి రూ.3 లక్షల ముడుపులు బీఆర్ఎస్ తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు సుంకరి మనోహర్, దొంగల రాజేందర్,మడప అశోక్, రామకష్ణ,సత్యవతి,రాజు నాయక్, పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనకు పక్కా కార్యాచరణ అమలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



2025 నాటికి టీబీ రహిత భారతదేశం గా తయారు చేయడమే లక్ష్యంగా మనమంతా పక్కా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. టీబీ వ్యాధి నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి నయం చేయవచ్చని, టీబీ ని విస్మరిస్తే మరొకరికి సోకే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు. టీ.బీ లక్షణాలు గల వారిని గుర్తించేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. టీబీ నిర్మూలన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొనాలని, జిల్లాలో ఉన్న 241 గ్రామ పంచాయతీలు, 30 మునిసిపల్ వార్డులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. టీబీ వ్యాధి లక్షణాలను వివరిస్తూ తెలుగు భాష లో, బొమ్మలతో కూడిన పోస్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,అంగన్వాడి భవనం, పాఠశాల, ముఖ్యమైన కూడళ్లలో, జన సంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో అతికించాలని సూచించారు.జిల్లాలో ఉన్న మహిళా సంఘాల సభ్యులు, పాఠశాలలో చదివే విద్యార్థులకు టీబీ వ్యాధి లక్షణాలు పట్ల అవగాహన కల్పించి ఆ వ్యాధి లక్షణాలు గల వారి వివరాలు సేకరించాలని, గ్రామంలో మున్సిపల్ వార్డులలో సమావేశాలు నిర్వహిస్తూ టీబీ పట్ల ఉన్న సామాజిక రుగ్మత నిర్మూలించేలా కషి చేయాలని లక్షణాల గల వారికి గుర్తించి పరీక్ష నిర్వహించి చికిత్స అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో గత రెండు, మూడు సంవత్సరాల రికార్డులను పరిశీలించి టీబీ కేసులు నమోదయ్యే గ్రామాల పట్ల అధిక శ్రద్ధ వహించాలని, టీబీ వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి, ఆన్లైన్ లో నమోదు చేసి, చికిత్స అందించాలని, ప్రతి మాసం వారికి 500 ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిఆర్‌డిఓ పురుషోత్తం, సిపిఓ శామ్యూల్ ,డిఈఓ రామ్‌కుమార్, డీపీఆర్ఓ శ్రీధర్, డీపీఓ ఆశాలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో పని చేయని స్కానింగ్ యంత్రం

పట్టించుకోని ఆసుపత్రి సూపరింటెండెంట్

తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ

నవతెలంగాణ- ములుగు



జిల్లా ఆస్పత్రిలో స్కానింగ్ సెంటర్ పని చేయకపోవడంతో జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ పట్టించుకోవడంలేదని, దీంతో సుదూర ప్రాంతం నుంచి వచ్చే పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మకంటి రమేష్ వర్మ ఆరోపించారు. సోమవారం ములుగు జిల్లా ఆసుపత్రిలో పేషంట్ల ఇబ్బందులను తెలుసుకున్న రమేష్ వర్మ స్కానింగ్ సెంటర్ గురించి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్లక్ష్యం వహిస్తున్న సూపర్డెంటు స్కానింగ్ ఉందన్న పేరుకే గాని స్కానింగ్ తీయడం లేదనీ గత పది రోజులుగా ప్రభుత్వ హాస్పటల్ లో ఇబ్బందులు పడుతున్నట్లు పేషెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పేషెంట్లు 120 కిలోమీటర్ల దూరం నుండి వస్తున్నామని వచ్చిన మాకు ఎలాంటి సదుపాయం లేదని చాలా ఇబ్బంది పడుతున్నామని బోరున ఏడ్చారన్నారు. ఈ రోజు హాస్పిటల్ కి వచ్చి స్కానింగ్ తీసుకుందామని వస్తున్నామనీ, వెళ్ళి పోతున్నామని తమకు రావడానికి డబ్బులు బస్సు కిరాయి లేక ఇబ్బంది పడుతున్నామని బాధితులు చెప్పారన్నారు. ఎక్కడి నుండో వచ్చి ప్రజలు మాకు గవర్నమెంట్ హాస్పిటల్ ఉంది అన్న ధైర్యంతో వచ్చిన ప్రజలకు సరైన ట్రీట్మెంట్ అందక ఇబ్బంది పడుతున్నారని సూపర్డెంట్ తో తక్షణమే దీనిపై స్పందించి ఎవరైతే లీవ్ పెట్టారో వారి స్థానంలో ఇంకొకరిని చేర్పించాలని, సరైన వైద్యం ప్రజలకు అందాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం

మండలాలకు చేరిన యూనిఫామ్ క్లాత్

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

జిల్లాకు 80,350 మీటర్ల క్లాత్ పంపిణీ

మండల కేంద్రాల నుంచి

హెచ్ఎంలకు అందిస్తున్న అధికారులు

వచ్చే విద్యాసంవత్సరం

పునః ప్రారంభం నాటికి దుస్తులు సిద్ధం

నవతెలంగాణ - ములుగు




ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన యూనిఫాం క్లాత్ ముందస్తుగానే మండలాలకు చేరిందని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సోమవారం తెలిపారు. ఈ సారి ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా ఆకర్షణీయమైన యూనిఫామ్ ను విద్యార్థులకు అందించనున్నారు. యూనిఫామ్ క్లాతు పాఠశాలలకు పంపించి, హెచ్ఎం ఆధ్వర్యంలో కుట్టించి పాఠశాలల పునఃప్రారంభం రోజునే అందజేయనున్నారు. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యూనిఫామ్లను అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మండల స్థాయిలో యూనిఫామ్స్ కుట్టడం కోసం తగు ఏర్పాటు చేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రస్తుత విద్యాసంవతర్సంలో చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంతో ఎంపిక చేయబడిన పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయనీ,ఈ క్రమంలో ఆకర్షణీయమైన యూనిఫాం కూడా ముందస్తుగా అందించబోతున్న నేపథ్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్య కూడా భారీగా పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 466 ప్రభుత్వ పాఠశాలల్లో బాలురు 12,014, బాలికలు 11,097.. మొత్తం 23,111మంది విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించుటకు 80,350 మీటర్ల యూనిఫామ్ క్లాత్‌ను ప్రభుత్వం మండలాలకు పంపించిందనీ, అక్కడి నుంచి పాఠశాలలకి పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం ఏకరూప దుస్తులు ఆకర్షణీయంగా కుట్టించేందుకు ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలను తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు విద్యార్థుల యూనిఫాం క్లాత్ చేరుకుందనీ, మండల కేంద్రాల నుంచి అన్ని పాఠశాలలకు కూడా ఇప్పటికే యూనిఫామ్ క్లాత్ చేరిందనీ, వేసవి చివరి నాటికి విద్యార్థుల కొలతలు తీసుకుని దర్జీల వద్ద ప్రభుత్వం చే ఎంపిక చేయబడిన నూతన పద్ధతిలో కుట్టించేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులను కోరడం జరిగిందన్నారు. జి. సాంబయ్య కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి మన ఊరు-మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ బడుల రూపు రేఖలు మారుతున్నాయి. ఉచిత పాఠ్య పుస్తకాలు, నూతన యూనిఫాం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలతో పాఠశాలలు ప్రగతి బాటన నడుస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం విద్యా ర్థుల యూనిఫాం ఆకర్షణీయంగా ఉండనుందన్నారు.

టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ వెనుకాల

బిజెపి, బీఆర్ఎస్ నాయకుల హస్తం ఉంది : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు



టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వెనుకాల బీజెపి, బీఆర్ఎస్ నాయకుల హస్తం ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవి చందర్ అన్నారు. పేపర్ లీకేజీ వెనుకాల ఉన్న వారిని శిక్షించాలని కోరుతూ ములుగు కలెక్టర్ కార్యాలయం ఎదుట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ ఆధ్వర్యములో దోషులను శిక్షించాలని కోరుతూ ధర్నా నిర్వహించి ఆర్డీఓ కుతాటి రమాదేవికి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బానోత్ రవి చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్విస్ కమిషన్ లో వెలుగులోకి వస్తున్న పేపర్ లీకేజి కుంభకోణం వల్ల నేడు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది నిరుద్యోగులు ఈ రోజు తమ విలువైన సమయాన్నికోల్పోయారని అన్నారు. అందుకు కారణమైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్విస్ కమిషన్ చైర్మన్ ను వెంటనే విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. నైతిక బాధ్యత వహిస్తూ కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజి విషయంలో నిందితులను శిక్షించాలని శాంతి యుత పోరాటం చేయాలన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ములుగు మండల అధ్యక్షులు చాంద్ పాషా,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి,కాన్సాయి గూడెం మండల అధ్యక్షులు అప్సర్ పాషా,ఎన్ ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు కోటి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి అంగోత్ వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దంచి కొట్టిన గాలివాన

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆదివారం రాత్రి సుమారు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన గాలివానకు మండలం అంతా అతలాకుతలం అయింది. ప్రతి గ్రామంలోనూ విద్యుత్ స్తంభాలు విరిగిపడి లైన్లో తెగిపడి విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. లక్ష్మీపురం గ్రామంలో ఒకటి చల్వాయి గ్రామంలో ఒకటి ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఆహార ధాన్యాలు బియ్యం తదితరవి తడిచిపోయాయి. కాగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పంచనామ నిర్వహించినట్టు తాసిల్దార్ అల్లం రాజకుమార్ తెలిపారు. లక్నవరం పర్యాటక కేంద్రానికి వెళ్లే మార్గంలో చల్వాయి కూడలి వద్ద నిర్మించిన రాణి రుద్రమదేవి విగ్రహం కూలి రెండు ముక్కలైంది. మామిడి తోటల్లో కాయలు రాలి రైతులు కౌలు రైతులు లబోదిబోమంటున్నారు. చేతికి వచ్చిన వరి పంట కూడా రాళ్ల వాళ్లకు గింజలు రాలిపోయాయి. వెంటనే సర్వే నిర్వహించి పంట నష్టం అంచనా వేసి పరిహారం అందించాలని రైతు సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నారు. పలుచెట్లు చెట్టు నేలకొరిగి రహదారులకు అడ్డంగా పడడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. మరికొన్ని గ్రామాల్లో చెట్లు ఇండ్లపై కూలిన సంఘటనలు నెలకొన్నాయి.

మధ్యాహ్న భోజనంలో వెంట్రుకలు !

నవతెలంగాణ-రేగొండ



మండలంలోని రంగయ్యపల్లి ప్రైమరీ స్కూల్లో విద్యార్థులు తినే మధ్యాహ్నం భోజనంలో వెంట్రుకలు వచ్చిన సంఘటన సోమవారం జరిగింది. వివరాల్లోకెళ్తే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలుపరు స్తున్న మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వాహకులు పౌష్టికమైన ఆహారం అందించాలని లక్ష్యంతో ప్రభు త్వం పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనిని నిర్వాహకులు నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నట్టు ఎస్ఎంసి చైర్మన్ మోరే నరేష్ అన్నారు. గతంలో విద్యార్థులకు అందించే ఆహారంలో రాళ్లు పురుగులు వచ్చిన సంఘటనలు ఎన్నో ఉన్నా యని, మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు శుభ్రమైన పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని చెప్పారన్నారు. అయినా తీరు మారడం లేదని అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నీళ్ల చారు తో పాటు అపరిశుభ్రత మైన ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వాహకులపై చర్యలు తీసుకుని విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

నర్సరీని ఎంపీడీవో తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి, కుదురుపల్లి గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీ పని సోమవారం ఎంపీడీవో ఏ రవీందర్ నాథ్ తనిఖీ చేసినారు. పాలిథిన్ బ్యాగులలో నాటిన విత్తనాలు మొలకెత్తిన శాతంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొన్ని బెడ్ల లోని బ్యాగులలో విత్తిన విత్తనాలలో కొన్ని మొలకెత్తనందున అటువంటి వాటిని గుర్తించి బ్యాగులను షిఫ్టింగ్ చేసి తిరిగి మార్కెట్లో లభ్యమయ్యే విత్తనాలను కొనుగోలు చేసి తిరిగి నాటాలని గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు.నర్సరీ టార్గెట్ మేరకు మొక్కలను పెంచాలని ప్రతిరోజు వన సేవకుల ద్వారా మొక్కలకు నీటిని పట్టించాలని సూచించారు. ఉపాధి హామీ ఏపీఓ రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు

వడగండ్ల వాన.. రైతన్నకు తీరని నష్టం

నవతెలంగాణ-రేగొండ



రేగొండ మండలంలో 2 రోజులుగా కురిసిన వడగండ్ల వర్షానికి రైతులకు పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలను లోని పంటలను ఆయన పరిశీలించారు. ప్రాథమిక అంచనా ప్రకారం మొక్కజొన్న 455 ఎకరాలు, మిరప 175 ఎకరాలు మామిడి 25 ఎకరాలు విస్తీర్ణాన్ని పై అధికారులకు నివేదిక అందజేయడం జరిగింది అని తెలిపారు. మండలంలోని ప్రధానంగా కోటంచ, పొనగండ్ల, మడతపల్లీ, రేపాక, భాగిర్తిపెట్, రామన్నగూడెం రెవెన్యూ గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పై అధికారుల ఆదేశానుసారం పంటలు పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు.

గాలివానతో ప్రజలకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన గాలివానకు ఏనుగుల సాంబశివరావు ఇంటి పైకప్పు రేకులు ఎగిరి దూరంలో పడ్డాయి. ఇంటిలోని బియ్యం బస్తాలు వర్షానికి పూర్తిగా తడిసిపోయాయి. స్థానికుల సమాచారం మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ పంచినామా నిర్వహించారు. బాధితుడు సాంబశివరావును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తినేందుకు ఆహార పదార్థాలను తక్షణ సహాయాన్ని రెవెన్యూ అధికారులు సమకూర్చాలని బీఆర్ఎస్ చల్వాయి గ్రామ అధ్యక్షులు నాం పూర్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొల్లం ప్రసాద్ రేండ్ల సంతోష్ వార్డు సభ్యులు రామ్ రెడ్డి బురెడ్డి మధు సుధన్ రెడ్డి బుడిగే రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ దంపతులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో నివసిస్తున్న వికలాంగ దంపతుల కు పర్యాటకులు ఐదువేల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. సోమ వారం హైదరాబాదుకు చెందిన బోరబండ మాజీ కౌన్సిలర్ వెంకట్ రామ్ కూల్ డ్రింక్స్ కొనే నిమిత్తంలో ఆగి ఖరీదు చేస్తున్న సమయంలో అక్కడున్న వికలాంగ దంపతులను చూసి చెలించి పోయారు. వారి విషయాలను అడిగి తెలుసుకుని వెంటనే తనవంతు సహాయంగా 5000 రూపాయలు సర్పంచి సింగం శ్రీలత చంద్రయ్య ద్వారా అందించారు. గతంలో సీనియర్ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న వీరిని చూసి కిరాణం పెట్టుకునేందుకు ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుతం వెంకట్రావు అందించిన ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రతి కంఠం రవీందర్ రాజు కంసాని మహేందర్రెడ్డి ఎండి యాకూబ్ సూడి ఇంద్రారెడ్డిలు ఉన్నారు.

'మోహన్‌రావు' పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆర్యవైశ్య హెూటల్ ప్రొప్రైటర్ భూపతి సాంబమూర్తి కుటుంబాన్ని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, జీసీసీ డైరెక్టర్ పులుసు పురుషోత్తం, బీరెల్లి పిఏసిఎస్ డైరెక్టర్ కాయితి లింగచారి, అంకంపల్లి మాజీ ఎంపీటీసీ మంకిడి నరసయ్య సోమవారం పరామర్శించారు. రూ.3వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. సాంబమూర్తి పేద ప్రజలకు చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో, బీఆర్ఎస్‌లో సీనియర్ నాయకులుగా పని చేశారని, ఆయన సేవలు మరువలేని కొనియాడారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'జ్వాలా' ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట



ఆదివాసీ నిరుపేద కుటుంబానికి చెందిన 4 సంవత్సరాల వజ్జ రోషన్ అనే బాలుడు కంటి ఆపరేషన్ కోసం జ్వాలా యూత్ అసోసియేషన్ సభ్యులు దాతల సహకారంతో సుమారు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి నట్లు అధ్యక్షుడు కోడెల నరేష్ తెలిపారు. మండలంలోని అబ్బాయిగూడెంకు చెందిన వజ్జ పూర్ణ-రాజేష్ దంపతుల కుమారుడైన వజ్జ రోషన్ వారం రోజుల కిందట అంగన్వాడీ స్కూల్ లో తోటి పిల్లలతో ఆడుకుటుండగా ప్రమాదవశాత్తు కంటిలో పెన్సిల్ గుచ్చుకోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. తల్లితండ్రులు వెంటనే ప్రభుత్వ ఆసుప్రతికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం వరంగల్ తీసుకెళ్లాలని వైద్యులు చెప్పారు. రెక్కాడితే డొక్కాడని రాజేష్ దంపతులు విషయాన్ని జ్వాలా యూత్ అసోసియేషన్, ట్రస్ట్ సభ్యుల దష్టికి తీసుకురావడంతో సుమారు 50 వేల రూపాయలను దంపతులకు అందజేసినట్లు తెలిపారు. దాతల రుణం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, ఆత్మకూరి సతీశ్, సయ్యద్ వాహీద్, అన్నారపు రమేష్, వెంకట్, నవీన్, నాగార్జున్, నాగరాజు పాల్గొన్నారు.

క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

హైదరాబాద్ లోని క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్యని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ఆరోపించారు.సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు జర్నలిస్టులు, కార్యాలయం,సిబ్బందిపై భౌతిక దాడులు చేసి ఫర్నిచర్ ధ్వంసం చేయడం సరికాదన్నారు. దుండగులను గుర్తించి వారిపె చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భద్రాచలం సీతారాముడి కళ్యాణ తలంబ్రాలు బుకింగ్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈనెల 30న జరిగే సీతారామ కళ్యాణ మహెూత్సవంలో భాగంగా భద్రాచలం నుండి ముత్యాల తలంబ్రాలను నేరుగా కస్టమర్లకు అందించే విధంగా టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ (కార్గో) ఏర్పాట్లు చేసింది. సోమవారం కాళేశ్వర దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్‌రావు భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవ తళం బ్రాలు ఆర్‌టిసి ద్వారా బుకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ సజ్జనార్‌కు ధన్యవాదాలు తెలిపారు. శ్రీనివాస్ రావు శ్రీ భద్రాచలం సీతారాముల కల్యాణ మహెూత్సవ తళంబ్రాలు తమ డైరెక్టర్ లకు కూడ బుకింగ్ చేశారు. ఎంపీపీ రాణి బాయిరామారావు, ఆర్టీసీ సిబ్బంది వేల్పుల చంద్ర మౌళి పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో యాగాలు

నవతెలంగాణ-గణపురం

లోక కళ్యాణం కొరకు తెలంగాణ రాష్ట్ర హనుమాన్ ప్రచారకులు గాదెపాక శ్రీరాములు స్వామి ఆధ్వర్యంలో సోమవారం శ్రీరామ యాగాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు . 1008హనుమాన్ దేవాలయాలలో శ్రీరామ యాగాలు చేయుటకు గణపురం మండలం బుద్దారం గ్రామ శ్రీరామలింగేశ్వర దేవాలయంలో 300 యాగం పూర్తి చేసిన సందర్భంగా శ్రీరామ యాగానికి పూనుకొన్న శ్రీరాములు స్వామిని బుద్దారం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు శేషం శేషచార్యులు సన్మానించారు

మిత్రుల కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని 2002- 03 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు అన్నారు. సోమవారం మండలంలోని పస్రా గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి మసిక సుభాష్ జనవరి 29వ తారీన ప్రమాదంలో చనిపోయాడు. అతనికి భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి ఉండగా పేద కుటుంబాన్ని సుభాష్ బ్యాచ్ మిత్రులు స్పందించి ఇద్దరు ఆడపిల్లల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఒక్కొక్కరి కి 15 వేల రూపాయల చొప్పున డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ మిత్రులు బిరెడ్డి సాంబశివ, దేవరపల్లి సతీష్‌రెడ్డి భూక్య సారయ్య, గొంది రాజేష్, జిట్టబోయిన రమేష్, వద్దులే సతీష్, మసిక రమేష్ ఉన్నారు.

భద్రయ్యకు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా నివాళి

నవతెలంగాణ - ములుగు

బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన భద్రయ్య పార్థివ దేహానికి ములుగు, భుపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సోమవారం నివాళులర్పించారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి భద్రయ్య బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా సోమవారం వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. భద్రయ్య మరణించిన అతని అవయవాలు మరొకరి జీవితంలో వెలుగులు నింపుతాయని,అవయవ దానం చేసి అతని కుటుంబ సభ్యులు ఔన్నత్యాన్ని చాటారని తస్లీమా అన్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ఇటీవల శనివారం వ్యవసాయ పనుల నిమిత్తం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై కోతుల ను తప్పించబోయి ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి గాయాల పాలై అరెపల్లి ఎస్ఎస్ ఆర్ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న రమణయ్యను రైతు సమన్వయ కమిటీ నాయకులు, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, జిసిసి డైరెక్టర్ పులుసు పురుషోత్తం, మాజీ ఎంపిటిసిలు మంకిడి నరసయ్య, దానక నరసింహారావు, బ్రహ్మచారి సోమవారం పరామర్శించారు. రైతు సమన్వయ కమిటీ నాయకుడు దిడ్డిమోనరావు, డైరెక్టర్ పులుసం పురుషోత్తం, నవ చైతన్య యూత్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రాజ్ కుమార్, కాయితి శ్రీను, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీలు, మంకిడి నరసయ్య, దానక నరసింహారావు, టిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ కార్యదర్శి, కాటాపూర్ యూత్ అధ్యక్షులు బహ్మాచారి పాల్గొన్నారు.

నేడు కొత్తూరు అంగడి వేలం

నవతెలంగాణ-రాయపర్తి

చిరు వ్యాపారుల ఆర్థిక ప్రగతికి బాసటగా.. కూరగాయలు పండించే రైతులకు విక్రయ అడ్డాగా నిలుస్తూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతి ఆదివారం సేవలు అందిస్తున్న కొత్తూరు అంగడి వేలం పాటను నేడు స్థానిక గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నట్లు సోమవారం గ్రామ సర్పంచ్ కందికట్ల స్వామి తెలిపారు. వేలంలోపాల్గొనే వారు, వారి కుటుంబ సభ్యులు కానీ గ్రామపంచాయతీకి ఎలాంటి బాకీ లేకుండా చూసుకోవాలన్నారు. అంగడి రహదారి, తైబజారు వేలంపాట పాడుటకు 10 వేల రూపాయలను డిపాజిట్ చేయవలసిందిగా వివరించారు. వేలంపాటలో డిపాజిట్ ధరలు మాత్రమే పాల్గొనాలని రూ.1000లు మించకుండా పాటను కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రతి ఆదివారం జరిగే అంగడి వేలంపాటను ఆశావాహులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





గీత కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-రాయపర్తి

కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలైనఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లో స్థానికుల కథనం మేరకు.. మండలం లోని కొలనుపల్లికి చెందిన పల్లెశ్రీనివాస్ కులవృత్తి అయిన కల్లుగీత పైన ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమవారం గ్రామ శివారులోని తాటి వనానికి వెళ్లి చెట్టుపై కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తునాట్లు వివరించారు.

కేటీఆర్ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టి డబ్ల్యూ ఎంసిబిఆర్‌టియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు నద్దునూరి రాజేష్‌ఖన్నా ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగ కార్మికులు రాష్ట్ర మున్సిపల్, ఐటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హనుమకొండ జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ శాసనసభ్యులు గౌరవ దాస్యం వినయభాస్కర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఉద్యోగ కార్మికులతో కేటిఆర్ సభకు భారీఎత్తున మున్సిపల్ ఉద్యోగ కార్మికులు తరలిరావాలని పబ్లిక్ గార్డెన్ వద్ద ఉదయం సభ పెట్టి సభ అధ్యక్షతన నద్దునూరి రాజేష్ ఖన్నా ముఖ్య అతిథులుగా మేకల బాబురావు, కార్మిక విభాగం బి ఆర్ టి యు హనుమ కొండ ఇంచార్జ్ నాయినిరవి, ముఖ్య అతిథులుగా పాల్గొని సభను జయప్రదం చేయాలని కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో అన్ని వింగ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి రూ.2లక్షల బీమా పరిహారం



నవతెలంగాణ-కాజీపేట

బిఆర్ఎస్‌పార్టీ కార్యక ర్తలకు అండగా ఉంటామ ని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండకు చెందిన ముస్కుల రాజయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాగా, బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న రాజయ్యకు పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2 లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బాధిత కుటుంబ సభ్యులైన ముస్కుల రాజమ్మకి అందజేశారు. 46, 64 డివిజన్లకు చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.4.60 లక్షలచెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో 64 డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి, అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, నాయకులు పేపర్ రవి, అల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ఉద్యమ కళాకారుడు బరిగల వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డుప్ర మాదంలో గాయపడగా సోమవారం రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగిలి బాబు, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు దబ్బెట యాలాద్రి,బోట్ల భాస్కర్, నాయకులు మునిగే శ్రీకాంత్, హర్షం దర్గాస్వామి,గాడిపెల్లి చేరాలు, రాపాకరమేష్, చిన్నపెల్లి యాకూబ్, అంబేద్కర్ సంఘం సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

24న శాయంపేట తైబజార్ వేలం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కూరగాయల సంత, షాపింగ్ కాంప్లెక్స్ గదులకు 2023-24 ఏడాదికి గాను బహిరంగ వేలం ఈనెల 24న ఉదయం 10:30 కు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు సర్పంచ్ కందగట్లరవి, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ సోమవారం తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ లో ఆరుగదులకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు విధిగా రూ.20 వేలు ఈనెల 23 సాయంత్రం 5గంటల లోపు గ్రామపంచాయతీ కార్యదర్శికి చెల్లించాలని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు 25వేల విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. డిపాజిట్ దారుడు మాత్రమే వేలంపాటలో పాల్గొనాలన్నారు. వేలం పాటలో దక్కించుకున్న వారు ఈ నెల 29 సాయంత్రం 5 గంటలలోపు 50 శాతం మొత్తాన్ని గ్రామపంచాయతీకి చెల్లించాలని, వేలంపాట నియమ నిబంధనలు పాటిస్తూ పాల్గొనాలని వారు తెలిపారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా ప్రణయ్ కుమార్

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలో నెక్కొండ తండాలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ప్రణయ్‌కుమార్ నియమితులయ్యారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉదయశ్రీ నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌ను అధ్యాపక బందం శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పాఠశాలకు ఉదయశ్రీ ఏడున్నర ఏళ్ళు ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నిరుపేదలకు కంటి వెలుగు ఒక వరం



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన కంటి వెలు గు నిరుపేదలకు వరం లాంటి దని కంటి వెలుగు కార్యక్రమా న్ని పేదలు వినియోగించుకో వాలని వరంగల్ తూర్పు ఎమ్మె ల్యే నన్నపనేని నరేందర్ అన్నా రు. 27వ డివిజన్ గోవిందరాజు గుట్ట కమాన్ ఎదురుగా ఉన్న బాపూజీ విజ్ఞాన కేంద్రం కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరానికి ముఖ్యఅతి థిగా హాజరై ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ కు వెళ్లలేని నిరుపేదలకు కంటివెలుగు ఒక వరంలా మారిందని అన్నారు.ఇతర రాష్ట్రాలు మన కంటి వెలుగు పథకాన్ని చూసి వారి రాష్ట్రల్లో అమలు చేస్తాననడం శుభపరిణామన్నారు. తెలంగాణ దేశానికే మోడల్ అని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని గొప్పగా అభివద్ది చేసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్,చింతాకుల అనిల్, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ టి.రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ జారతి రమేష్‌బాబు,డివిజన్ అధ్యక్షులు యాకుబ్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకశిలా హైస్కూల్లో ఉగాది సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏకశిల హైస్కూల్‌లో శుభకృ తునామ సంవత్సర ఉగాది స్వాగత వేడుకలు తెలుగువారి మొదటి పండుగ, హిందువులకు అ త్యంత శ్రేష్ఠమైన పండుగ ఉగాది పండుగ. రెండు రోజుల్లో రాబోతున్న శోభకృ తు నామ సంవత్సర ఉగా ది పండుగకు స్వాగతం పలుకుతూ సోమవారం రోజు కె.యు.సి. రోడ్, హన్మ కొండ నందు గల ఏకశిల హైస్కూల్ లో ఎంతో వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు కూడా సాంప్రదాయ దుసులతో ముస్తాబై వచ్చారు. తీపి, పులుపు, వగరు, చేదు, ఉప్పు, కారం వంటి ఆరు రకాల రుచులతో చేసిన మధురమైన ఉగాది పచ్చడిని మరియు అందరికి ఇష్టమైన ఉగాది భక్ష్యాలు పిల్లలందరికి పంచి పెట్టడం జరిగింది. ఆ తర్వాత పిల్లలచేత పంచాంగ పఠనం కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అంద రికి ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతికొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ శైలజా రెడ్డి,, వైస్ ప్రిన్సిపాల్ నీల సుష్మా రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకై బీసీ-ఏ కులాలు ఉద్యమించాలి

ప్రొఫెసర్ పాక వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మట్టెవాడ

హక్కులసాధన కోసం బీసీ-ఏ కులాలు ఐక్యంగా ఉద్యమించాలని ఇందుకు ఉద్యమ కార్యా చరణతో ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గంగపుత్ర సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రొఫెసర్ పాక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు నగరంలోని ములుగు రోడ్‌లోగల గంగా గార్డెన్స్ లో తెలంగాణ విద్యార్థులు, యువజనులు, రీసెర్చ్ స్కాలర్స్‌ల బిసి-ఏ ఐక్య కులాల ఉద్యమసమితి ప్రథమ సమావేశం గైని రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిసి-ఏ గ్రూపులో ఉన్న కులాలన్ని ఆర్థికంగా సామజికంగా రాజకీయంగా అత్యంత వెనుకబడి ఉన్నాయన్నారు. బి సి కమీషన్ ను ముదిరాజులు రాజకీయంగా ప్రభావితం చేస్తూ బి సి - ఏ గ్రూపులో చెరెందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇందుకు బి సి ఏ కులాలాన్ని ఏకమై ఉద్యమించాలన్నారు విద్యార్థులు, ఉద్యోగులు,యువత మహిళలు, కులవృత్తి సంఘాలు జిల్లా రాష్ట్ర స్థాయిలో సంఘాలుగా ఏర్పడి తమ హక్కుల సాధన కోసం కలిసి రావాలన్నారు.

పూసలసంఘం రాష్ట్ర నాయకులు సాయిబాబా మాట్లాడుతూ బిసి కులాల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి బిసి-ఏ కులం ఐక్యం కావాలన్నారు అనంతరం బిసి-ఏ కులాల పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రొఫసర్ గోపుసుధాకర్, ఐఎంఏ కోశాధికారి డాక్టర్ సనత్, పాక శ్రీనివాస్, చంద్రగిరి నర్సిం హా స్వామి, ఆనందం, పల్లెపు సమ్మయ్య, కొదిరిపాక ఆనంద్ ,కుర్న వెంకటేశ్వర్లు చందర్ రావు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి : జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-కాజీపేట

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని మాజీ డిసిసిబి చైర్మన్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ ఆధ్వర్యంలో హాత్ సేహాత్ జూడో యాత్ర కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి సమావేశ నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జంగా రాఘవరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాలలో ఇలాంటి అభివద్ది జరగలేదని, ఏదైనా అభివద్ది జరిగిందంటే కాంగ్రెస్ హయాంలో 2009 నుండి 2014 సంవత్సరంలో కాలంలో జరిగిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టించారని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నేటికీ జరగలేదన్నారు. కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ అంశం నేటికీ పార్లమెంటులో ప్రస్తావించలేదు, కాజీపేట కోచ్ ఫ్యాక్ట రీ రావడం వలన నిరుద్యోగులకు ఉద్యోగంతో స్థానికులకు చిరు వ్యాపారాలు చేసుకోవడానికి ఆసరా దొరుకుతుందని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కోచ్‌ఫ్యాక్టరీ కళ కలగానే మిగిలిందన్నారు. ఆనాటి కాంగ్రెస్‌హయాంలో 200 పింఛన్ రేషన్ లో 9 వస్తువులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ప్రభుత్వం ఉద్యోగకల్పన విషయం పక్కనబెట్టి బెల్ట్‌షాపుల మీద దష్టిసారించిందని రాష్ట్రం కాజీపేట ప్రాంతం అభివద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఏ అభ్యర్థి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్టీని గెలిపియగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ, నాయకులు ఈమ్మడి బాబు, రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్,గంగుల రాజిరెడ్డి, దొంగల కుమార్, సత్యవరం మధుకర్, బర్ల రాజకుమార్, అశోక్, ఇమ్మడి నాగరాజు, విలియమ్స్‌లు పాల్గొన్నారు.

రైల్వే రన్నింగ్ స్టాఫ్‌ను బానిసలుగా చూడవద్దు : ఆర్ఎంయూ

క్రూ లాబీ ఎదుట రైల్వే కార్మికులతో కలిసి కుటుంబాలతో నిరసన



నవతెలంగాణ-కాజీపేట

రైల్వే రన్నింగ్ స్టాఫ్ ఏఎల్పి, ఏఎల్పిలు, గార్డులను బోర్డు, జోనల్ అధికారులు కట్టు బానిసలుగా చూడడం సరికాదని రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్ అన్నారు. రైల్వే రన్నింగ్ స్టాఫ్ ఏఎల్పి, ఏఎల్పిలు, గార్డుల సమస్యల పరిష్కారం కొరకు ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ పిలుపుమేరకు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్రావు ఆదేశానుసారం సికింద్రాబాద్ డివిజన్లోని అన్ని క్రూ ల్యాబీల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించాలని కోరగా కాజీపేట క్రూ కంట్రోల్ కార్యాలయం ఎదుట రైల్వే కార్మికులు కుటుంబ సభ్యులతో కలిసి నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్ హాజరై మాట్లాడుతూ రైల్వే బోర్డు, జోనల్ అధికారులు రన్నింగ్ స్టాఫ్ నీ ఒక కట్టు బానిసలు లాగా భావిస్తూ, కార్మిక వ్యతిరేక ఉత్తర్వులతో తీవ్ర మనోవేదనకు గురి చేయడాన్ని వ్యతిరేకిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలపడం జరిగింది.

రన్నింగ్ రూంల యందు కార్మికుల కుటుంబ సభ్యులతో ఫోన్ మాట్లాడకుండా మొబైల్ ఫోన్ లు అప్పగించాలని ఒత్తిడి చేయడం వెంటనే మానివేయాలి, అధిక పని భారాన్ని తగ్గించి నిబంధనల మేరకు పని గంటలు ఉండేలా చర్యలు తీసుకోవాలి , సమయాను సారంగా ఏర్పడే ఖాళీలను వెంటనే భర్తీ చేసి, కుటుంబ వ్యక్తిగత అవసరాలకు తగినట్లుగా రెస్ట్, లీవ్ సదుపాయం కల్పింస్తు, లీవ్ రిజర్వ్ మెయింటైన్ చేయాలి, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలన్నారు. పాసింజర్, ఎక్స్ప్రెస్ లోకోపైలాట్స్ 6 గంటల పని నుంచకూడదు, రన్నింగ్ స్టాఫ్ పనిచేసే బీట్ లను నిర్ధారించి అమలు జరిగేలా చర్యలు చేపడుతు, ప్రమోషన్స్ త్వరిత గతిన అమలు చేయాలన్నారు.

రన్నింగ్ స్టాఫ్ మీద మానసిక ఒత్తిడి కలిగించే అన్ని ప్రక్రియలు ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కల్వ శ్రీనివాస్, రన్నింగ్ బ్రాంచ్ సెక్రెటరీ సాయికుమార్, చైర్మన్ సంగ రమేష్, జనరల్ బ్రాంచ్ సెక్రెటరీ బాలముని రాజు, చైర్మన్ శ్రీనివాస యాదవ్, ఆఫీస్ బేరర్స్ అనిల్, రమేష్, రఘు, కుమారస్వామి, ధనరాజ్, కష్ణ యాదవ్, విద్యాసాగర్, వేణు ఏఎల్పిలు దుర్గ భవాని, ఝాన్సీ రాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేయకుంటే బీజేపీని భూస్థాపితం చేస్తాం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే తెలంగాణలో బిజెపిని భూస్థాపితం చేస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ హెచ్చరించారు. చత్తీస్గడ్ దండకారణ్యం నుండి ప్రారంభమైన మాదిగల సంగ్రామ పాద యాత్ర సోమవారం కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి డప్పు చప్పుల మధ్య యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతికి బిజెపి చేసిన ద్రోహం చరిత్రలో మరువలేనిదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు గత 28 ఏళ్లుగా మద్దతు తెలిపి, కేం ద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపితొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండి మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి పార్టీకి నోబుల్ బహుమతి ఇవ్వవచ్చన్నారు. అనంతరం ఎంఎస్పి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం వల్ల మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాలలో జరుగుతున్న నష్టానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. బిజెపి మీద జరగబోయే యుద్ధానికి మాదిగ, మాదిగ ఉపకులాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఏప్రిల్ 4న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. యాత్ర బందానికి ఎం ఎస్ పి వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్, మహిళ జిల్లా కన్వీనర్ రాధిక, వరంగల్ మండల కన్వీనర్ గంగారపు మల్లన్న, ఎమ్మార్పిఎస్ వరంగల్ మండల కన్వీనర్ గజ్జి రాజు, నాయకులు మంద రాజు, కైత అశోక్, కవ్వంపల్లి రవి, ఎమ్మెస్పీ నేతలు భరత్, నారాయణ, తదితరులు స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో ఎమ్మార్పిఎస్ ములుగు, వరంగల్ జిల్లాల కన్వీనర్లు పుల్లూరు కరుణాకర్, కట్ల రాజశేఖర్ వరంగల్ జిల్లా కో కన్వీనర్ జన్ను మధుకర్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్, నాయకులు చైతన్య, బలరాం, సురేష్, నర్సింగరావు, సతీష్, ఈశ్వర్, విజయ్, రాంబాబు, పూర్ణయ్య పాల్గొన్నారు.

దళితుల విద్యుత్ బకాయిలను రద్దు చేయాలి

150 యూనిట్లు దాటితే బిల్లులు అడగాలి

దళిత సంఘాల నాయకుడు పరికి కొర్నేల్



నవతెలంగాణ-నల్లబెల్లి

దళితుల విద్యుత్ బిల్లుల బకాయిలను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని దళిత సంఘాల నాయకుడు పరికి కోర్నేల్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం దళిత సంఘ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోరనేల్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు దళిత జీవితాల్లో ఇప్పటివరకు మార్పు రాకపోవడంతో పాటు ఆర్థిక ఎదుగుదల లేక అనేకకుటుంబాలు చితికిపోయి జీవన విధానంలో దుర్భరంగా కొట్టుమిట్టాడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సభలకు, ఎన్నికల వాగ్దానాలకే పరిమితమై దళిత జీవితాల విధానంలో మార్పు చేసే విషయంలో ఏ ఒక్క పాలకుడు సైతం చేసింది ఏమి లేదని అన్నారు. ఇలాంటి అణగారిన వర్గాల్లో ఉన్న దళితులకు అన్ని సదుపాయాలు కల్పించవలసిన పాలకులు మరో మారు విద్యుత్ బిల్లుల రూపంలో తొక్కిపడేస్తున్నారని తెలిపారు. 2014వ సంవత్సరం ముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు దళితులకు సంబంధించిన విద్యుత్ బకాయి బిల్లులను వెంటనే ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు విద్యుత్ శాఖ నుండి దళితులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వ పాలకులపై ఉందన్నారు. ఇకనుండి దళిత కుటుంబాలకు ఉచితంగా 150 యూనిట్ల వరకు విద్యుత్తు వాడకాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. పాలకులు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని కోరారు. ఇప్పటికైనా దళిత కుటుంబాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, విద్యుత్ శాఖ కార్యనిర్వహణను అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పోడేటి సాగర్, నాగెల్లి ఏసేబు, కోయల కన్నయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పంటలను సందర్శించిన నాయకులు

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలో పంటపొలాల్లో పర్యటన చేసి నష్టపోయిన రైతులకు ఓదార్పు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శనివారం రాత్రి కురిసినా అకాల వడగండ్ల వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు అండగా నిలవాలని మండలంలోని ముల్కలగూడెంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షుడు కొనకటి రాఘవులు ఆధ్వర్యంలో పంట పొలాల్లో పర్యటిస్తూ నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామ పార్టీ అధ్యక్షులు జక్కుల రాజు యాదవ్, జిల్లా ఆత్మ డైరెక్టర్ కుసుమ దేవేందర్, మండల కో-ఆప్షన్ నెంబర్ మహమ్మద్ గుంషావళి, మండల పార్టీ రైతు అధ్యక్షులు కొనకటి రాఘవులు, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామోజ్ సతీష్, వలిగే లక్ష్మణరావు, డగే రామకృష్ణ, కందుల రాజేశ్వరరావు, ఏండిగే చంద్రరావు, భేతి రాము, రాజు, చిరంజీవి చాందయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైకులను అతివేగంగా నడుపుతున్న యువకులు అరెస్టు



నవతెలంగాణ-హన్మకొండ

రెండు రోజుల క్రితం నయీంనగర్ మెయిన్‌రోడ్‌లో అజాగ్రత్తగా,అతివేగంగా, ఇతరు ల ప్రాణాలకు హాని కలిగించే విధంగా బైకు పై విన్యాసాలు చేస్తున్న ముగ్గురు యువకులను సోమవారం హనుమ కొండ పోలీసులు అదుపులోకి తీసుకొని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు .గోదావరిఖని కి చెందిన ముగ్గురు యువకులు చదువు నిమిత్తం హాస్టల్లో ఉంటూ శనివారం నాడు తన మిత్రుడైన కాజీపేట కు చెందిన వ్యక్తి వద్ద కెటిఎమ్ బైక్ తీసుకొని నయీమ్ నగర్ రోడ్డులో విన్యాసాలు చేస్తు వీడియో తీసుకొన్న సదరు వ్యక్తులను గుర్తించి ఈరోజు హనుమకొండ పోలీసు వారు అదుపులోకి తీసుకోవడం జరిగింది ఇట్టి వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని సంబంధిత డిటిఓ కు సిఫారసు చేస్తున్నామని మరియు వీరు చదువుతున్న కాలేజీ వారికి వీరిపై చర్యల నిమిత్తం సిఫార్సు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రజలకు హాని కలిగించే ఏ చర్యలకు పాల్పడిన వ్యక్తు లు ఎంతటి వారైనా సరే ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా విద్యార్థులు ఇటువంటి ప్రాణాలకు హాని కలిగించే చర్యలకు పాల్పడి తమ విలు వైన జీవితాన్ని కోల్పో వద్దని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ జి , ఎస్సైలు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులు పక్కదోవ పట్టకుండా పక్కా ప్రణాళిక

మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు గ్రామ పంచాయతీల నిధులు పక్క దోవ పట్టకుండా గ్రామసభల్లో ప్రజలందరూ ఏకగ్రీవ తీర్మానం చేసిన పనులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు చేస్తే నిధులు వస్తాయని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయితీ గ్రామ సభలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులను ప్రజాప్రతినిధులు ఇష్టానుసారం వాడుకునే వారని దానితో నిధులు పక్కదోవ పడుతున్నాయని అంత్యోదయ మిషన్ కొత్త ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. ఈ నిబంధనల ప్రకారం 2023-2024 వార్షిక ప్రణాళికలో గ్రామసభ లో గ్రామంలో జరగవలసిన అభివద్ధి పనుల పై గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తేనే ఆపనులు చేయాలనీ అన్నారు. ఎలాంటి తీర్మాణాలు లేకుడా పనులు చేస్తే బిల్లులు రావని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు దుర్వినియోగం కాకుండా పక్క ప్రణాళికను రూపొందించిందని అన్నారు. ఈ నిబంధనలు అన్ని గ్రామ పంచాయితీలు పాటించాలని సూచించారు.ఈ గ్రామ సభలలో ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి,కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షులు మేడ యాదగిరి,ఉపసర్పంచ్ వంగల స్వాతి,వార్డ్ మెంబర్లు,అంగన్వాడీ టీచర్లు,ఆశావర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

గోదాంను సందర్శించిన నాబార్డ్ అధికారులు

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో నందనం ఎఫ్ఎస్సిఎస్ సంఘమును నాబార్డ్ డీజీమ్ శ్రీ సోమ సుందరము, సంఘ భవనం, సంఘ మార్ట్,1వేయి మెట్రిక్ టన్నుల గోధాం ను సందర్శించారు. చైర్మన్ మర్నేని రవీందర్ రావు పాలకవర్గ సభ్యులు ,సంఘం సీఈవో సిబ్బంది ,రైతులతో మాట్లాడి సంఘం యొక్క పనితీరును తెలుసుకున్నారు. సంఘం అభివద్ధి చెందాలంటే ఏమేం చేయాలని రైతులతో అడిగి తెలుసుకున్నారు. కొత్త లోన్లు మరియు డిపాజిట్లు సంఘం నుండి చేయాలని సూచించినారు. అదేవిధంగా నాబార్డ్ సిడిఎఫ్ నిధులు ద్వారా ఇచ్చిన ఫర్నిచర్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డిడియంలు చంద్రశేఖర్, రవికుమార్, బ్యాంక్ ఎజిఎం రాజశేఖర్, బ్యాంక్ ఇంజనీర్ కొంగ మోహన్, వర్ధన్నపేట సొసైటీ చైర్మన్ రాజేష్ కన్నా, సంఘ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చిట్టిమల్ల వినోద్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు.40 ఏళ్లుగా మండల కేంద్రంలో ఉంటూ పత్రికావిలేకరులకు, పోలీసులకు, రాజకీయనాయకులకు, మండలంలోని 33 గ్రామాల ప్రజలకు ఫోటోగ్రాఫర్ గా సేవలందించి అందరి మన్ననలు పొందారు. ఈ క్రమంలో మండలంలోని పోలీసు సిబ్బంది, జర్నలిస్టులు, యువకులు, రాజకీయ నాయకులు అందరూ కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయంతో రూ.1,21,000లు, 4 క్వింటాళ్ల బియ్యాన్ని పాత్రికేయుడు పులి రాజశేఖర్ ఆధ్వర్యంలో సేకరించారు. సోమవారం ఆ పేద కుటుంబానికి దాతల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలోమండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనాథ్, సర్పంచ్ గుండేటి బాబు, ఎంపీటీసీ మెట్టిపల్లి మల్లయ్య, వైస్ఎంపీపీ బుక్క మల్లయ్య సొసైటీ చైర్మన్ వేల్పుల కుమార్‌స్వామి, ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్, నాయకులు కోడూరు సదయ్య, మునుకుంట్ల మోహన్,ఇప్పకాయల గంగాధర్ యువకులు పాల్గొన్నారు.

నామమాత్రంగా ప్రజావాణి

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బల్దియా అధికారులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి నామమాత్రంగా నిర్వహించారు.ఇంటి పన్ను వసూలు మార్చి నెల చివరివారం కావున రెవెన్యూ విభాగం కు సంబంధించిన రెవిన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్‌లు హాజరు కాలేదు కావచ్చు కానీ మిగతా విభాగాలకు సం బంధించిన చాలామంది అధికారులు హాజరు కాకపోవడం వల్ల ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు లేకపోవడంతో ప్రజావాణిలో ఖాళీసీట్లు దర్శన ఇచాయి.

నిరాశతో వెనుదిరిగిన ప్రజలు

ప్రజావాణికి వచ్చిన వినతిదారులు ఫిర్యాదులను సంబంధించిన అధికారులకు అందజేసి నిరాశతో వెళ్లిపోయారు. మరి కొంతమంది ఫిర్యాదులను అధికారులకు ఇవ్వకుండా ఎవరికి చెప్పుకోవాలో తెలియక వెను తిరిగి వెళ్లారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదు చేస్తే సమస్యలు పరిష్కరిస్తాయ అనుకుంటే సంబంధించిన అధికారులు లేకపోవ డం వలన ఇదేమి ప్రజావాణి అని పలువురు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనాఅధికారులు స్పందించి ప్రజావాణిని సక్ర మంగా జరిగేటట్లు చూడాలని పలువురు అనుకుంటున్నారు. ప్రజావాణిలో మొత్తం 83 ఫిర్యాదులురాగా, విభాగాల వారిగా ఫిర్యాదుల వివరాలు ఇంజనీరింగ్ విభాగం 10, టౌన్ ప్లానింగ్ విభాగం 32, పన్నుల విభాగం 08 , ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 06, నీటి సరఫరా విభాగం 07 ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, ఎస్.ఈ కే. రావు, ప్రవీణ్ చంద్ర, సిహెచ్ ఓ శ్రీనివాస రావు, సిటీ ప్లానర్ వెంకన్న, డీ సీ శ్రీనివాస్ రెడ్డి, సిఎంహెచ్ఓ డాక్టర్‌రాజేష్, ఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.





నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తల్లిని మించిన ప్రేమమూర్తి ఈ ప్రపంచంలోనే లేదని అమ్మ రుణం ఎన్ని జన్మలెత్తిన తీర్చుకోలేదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు,అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం తన తల్లి గంజి ఉపేంద్రమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 265 విద్యార్థులకు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ఇనుగుర్తిలోని 600 మంది విద్యార్థులకు ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రాంమ్మూర్తి, గంజి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాంమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ విజయ లలిత, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం గోపీ, పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, కర్ర నర్సింహారెడ్డి, పప్పులవెంకన్న ,శ్రీనివాస్ రెడ్డి తండ్రి, సోదరులు క్రిష్ణా రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంగడి ఆదాయం 24.60 లక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి అంగడి ఆదాయం 24.60 లక్షలు వేలం ద్వారా వచ్చిందని సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన బహిరంగ అంగడి వేలంలో గొర్రెలు, మేకలకు నర్సంపేటకు చెందిన పాలకుర్తి ప్రభాకర్ రూ. 24 లక్షల 60 వేలు పాట పాడు కైవసం చేసుకున్నారని తెలిపారు. బహిరంగ వేలంలో తై బజార్‌తో పాటు పశువుల రహదారి వేలంలకు గత ఏడాది ఆదాయం కన్నా తక్కువ రావడంతో వాయిదా వేశామని, ఈనెల 27న తై బజార్, పశువుల రహదారి వేలం ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు టెండర్లు వేసి వేలంలో పాల్గొనాలని సూచించారు. గొర్రెలు,మేకల రహదారి వేలం ఆదాయం గత ఏడాది 23 లక్షల 55 వేలు ఉండగా ఈ ఏడాది లక్ష 5 వేలు అదనంగా అంగడి ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పురుషోత్తం, కమ్మగాని పుష్పలీల నాగయ్య, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, పంచాయితీ కార్యదర్శి వెంకటాచారి, కారోబార్ పూజారి సమ్మయ్య పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే పోటీ పరీక్షలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ కోసం స్థానిక ఎబివి డిగ్రీ కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. పరీక్షలకు హాజరయ్యేంత వరకు భోజన వసతి, స్టడీ రూం. స్టడీ మెటీరియల్ సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆయన సోమవారం ఆదేశించారు. అధికారులతో కలిసి ఆయన సోమవారం కళాశాల ప్రాంగణాన్ని సోమవారం పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 60 మంది ఎస్సీ అభ్యర్థులు, 6 గురు ఎస్టీ అభ్యర్థులు, 25 మంది బిసి అభ్యర్థులు, 5గురు మైనార్టీ అభ్యర్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే మరో వంద మంది అభ్యర్థులున్నారని, వారందరికి జూన్ 10 వరకు ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ, మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, ఎస్సీ కార్పోరేషన్ అధికారి కోర్నెలియస్, బిసి సంక్షే మ శాఖ అధికారి రవీందర్, జిల్లా అధికారి రామాచారి పాల్గొన్నారు.

అంధత్వ నివారణ ప్రభుత్వం ధ్యేయం

ఎంపీటీసీ సభ్యులు బానోత్ విజయ

నవతెలంగాణ-పెద్దవంగర

అంధత్వ నివారణ ప్రభుత్వ ధ్యేయమని పోచంపల్లి ఎంపీటీసీ సభ్యురాలు బానోత్ విజయ సోమన్న అన్నారు. సోమవారం రాజమాన్ సింగ్ తండాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'కంటి వెలుగు' శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. శిబిరానికి వచ్చిన ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ కోసం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాటోత్ హరిసింగ్ నాయక్, వైద్యులు హరికృష్ణ, నరేష్, ఆనంద్, సూపర్వైజర్ అనంతలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు మహేష్, పావని, ఏఎన్ఎంలు నాగజ్యోతి, సుంకరి ఈశ్వరి, ఆశ వర్కర్లు రాణి, జ్యోతి, ఐలమ్మ, సుజాత పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు సిమ్ కార్డులు పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆన్లైన్ చేయడానికి సౌకర్యం కోసం నూతన సిమ్ కార్డులను ఎంపీడీవో రవీందర్ రావు అందజేయడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికంగా ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ నర్సింగారావు, ఎంపీఓ ప్రసాద రావు, ఇన్చార్జి ఏపీవో ప్రదీప్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు మంచాల కుమార్, నానబాల రమేష్ ,రమ, తెహర, శ్రీనివాస్, ఉమా, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి



నవతెలంగాణ-గార్ల

త్వరలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో త్వరలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలు బిఆర్ఎస్ శ్రేణులు కలిసి కట్టుగా నిర్వహించాలని మానుకోట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు.మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో గంగావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన సోమవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనాల సన్నాహక సదస్సుకు హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్,స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అదేశాల మేరకు జరగనున్న ఆత్మీయ సమ్మేళనాలలో కలిసి కట్టుగా పని చేసి రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయానికి దోహదపడాలనీ సూచించారు. ఈ సన్నాహక సదస్సులో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు అజ్మీర బన్సీలాల్, భూక్య మోతీలాల్,శీలం శెట్టి రమేష్, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, దేవాలయ చైర్మన్ బి.అమర్ చంద్, నాయకులు పి.రాధాకృష్ణ, మీగడ శ్రీను,భాస్కర్ రావు,లింగయ్య,వి.వెంకటేశ్వర రావు, బి.మురళి, వీరారెడ్డి, రావూజీ, గణేష్, వి.వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఏడ్ల బండ్ల ప్రభలతో కొండలమ్మ జాతర

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ కొండలమ్మ దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాలు జరగనున్నాయి. సోమవారం మొదటి రోజున సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఏడ్ల బండ్ల ప్రభలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులు, గ్రామ పెద్దలు గ్రామంలో ఏండ్ల ప్రభలతో కొండలమ్మ దేవాలయం వరకు ప్రదర్శన నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కాకతీయ కాలంలో నిర్మించిన శ్రీ కొండలమ్మ దేవాలయంలో మొదటి రోజు ఎడ్ల బండ్ల ప్రభలతో ఊరేగింపు,21న పూర్ణ కుంభంతో దేవతారాధాన,22న నైవేద్యాల సమర్పణ, మహజాతర, 23న భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పెంట్యాల శ్రీనివాస్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.మేళతాళ్లలతో, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఈ ప్రదర్శనలో సర్పంచ్ నూనావత్ జ్యోతి నరసింహ నాయక్,ఉప సర్పంచ్ సిహెచ్. ఎల్లయ్య, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, బి.బిచ్చ, యం.సైదయ్య, బి.నాగ, ఎ.కిషన్, యూత్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చిరుధాన్యాల వేడుకలు

నవతెలంగాణ-మరిపెడ

మానుకోట మహిళ, శిశు మాసోత్సవాలు మరిపెడ మండలం అజ్మీర తండ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ దేవిక గారు మాట్లాడుతూ ప్రతిరోజు మనం తినే ఆహారంలో రాగులు,కొర్రలు,జొన్నలు,సజ్జలు,అరికెలు,మొదలగు చిరుధాన్యాలు ఉండేలా చూసుకుంటే రకరకాల జబ్బుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం టీచర్లు రకరకాల చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు చేసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ రాజ్యలక్ష్మీ గారు,కార్యదర్శి రామోజి గారు, అంగన్వాడి టీచర్లైన స్వర్ణ, విజయ, అచ్చమ్మ, విజయ, సుజాత, అంగన్వాడీ ఆయాలు, ఆశా వర్కర్ బుజ్జి, వార్డు మెంబర్లు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాసభ



నవతెలంగాణ కేసముద్రం రూరల్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం సంఘం మహాజన సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు దీకొండ వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. రైతు సంఘం మహాసభకు ముఖ్య అతిథులుగా డిసిసిబి మేనేజర్ సింధు, డిసిసిబి సూపర్వైజర్ రాజేష్, ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులందరూ రుణాలు పొంది ఉపాధి కల్పన కోసం రైతు సబ్సిడీల కోసం, ఎరువుల కోసం, రుణాలు పొంది సకాలంలో చెల్లించి సహకార సంఘం బ్యాంకును అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సబ్సిడీ సహకార సంఘం ద్వారా రైతులు సద్వినియోగపరుచుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని కోరారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక ఆధునిక వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేసుకొని రైతులందరూ పంట మార్పిడి చేసుకొని సరైనటువంటి దిగబడి పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, బీరం గోపాల్ రెడ్డి, తోట శోభ, బొడ్డు లక్ష్మి, కాలేరు లక్ష్మయ్య, మరి యాకన్న, కొమ్ము వీరయ్య, నునావత్ శ్రీనివాస్, సపవత్ నంద, ఇన్చార్జి సీఈవో వెలుగు సంతోష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తే ఊరుకోం

మాజీ టీపీసీసీ సభ్యుడు సోమేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో అకాల వర్షాలు, వడగండ్ల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాల వల్ల వరి, మొక్కజొన్న,మిరప, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఆరుగాలం కష్టించి పని చేసిన రైతులకు అకాల వర్షాలు తీవ్ర నష్టం చేశాయని అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్ట పరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపి త్వరగా రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన కుటుంబానికి చెందిన, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కుమారుడు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కాశ్మీర్‌లో దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదని మాట్లాడితే ఎవరు నీకు ఫిర్యాదు చేశారని రాహుల్ గాంధీని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బెదిరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశ అగ్ర నేత రాహుల్ గాంధీనే బిజెపి ప్రభుత్వం ఈ విధంగా బెదిరింపులకు గురి చేస్తే మామూలు మనుషుల పరిస్థితి ఎలా అని వాపోయారు. హిట్లర్ పాలన చేస్తున్న బిజెపిని రానున్న రోజుల్లో ఓడించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్, పార్టీ జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు నల్లమాస సమ్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

వడగండ్ల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎల్బీ తండా, రేఖ్య తండా, పోచారం గ్రామాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు, రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య తో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను వారు పరిశీలించి, రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలకు నీటి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటల వివరాలను సేకరించి, త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంటల నష్టాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, వెంటనే నిధులు మంజూరు చేయడానికి కృషి చేయాలన్నారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు బీజేపీ అండగాఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్య దర్శి, ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, బీజేపీ నాయకులు వీరెళ్లి లక్ష్మయ్య, పల్లె కుమార్, పెదగాని కళావతి, తళారి సోమయ్య, సాయిని రవి, శంకర్ నాయక్, ఎనగందుల శ్రావణ్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో... నిరుద్యోగులకు మోసం

నవతెలంగాణ - స్టేషన్ ఘన్ పూర్

కేసీఆర్ పాలనలో నిరుద్యోగులకు మోసం జరుగుతూనే ఉందని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండే విజయరామారావు అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట సోమవారం నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయ రామారావు పాల్గొని మాట్లాడారు. నోటిఫికేషన్ల పేరిట నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ ,బొక్క ప్రభాకర్,పార్లమెంట్ నియోజకవర్గం కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కో కన్వీనర్ వీరన్న,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్, అసెంబ్లీ కన్వీనర్ విజయ్, సురేష్ గౌడ్, రాజు యాదవ్, బిజెపి మండల అధికార ప్రతినిధి విష్ణు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్ రెడ్డి,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్, విద్యాసాగర్ రెడ్డి, పులి శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత... అందరి బాధ్యత

నవతెలంగాణ-దంతాలపల్లి

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కమిటీల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మూడు రోజుల శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాలలో గ్రామ పంచాయతీ వివిధ అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల వద్దకు వెళ్లి మరుగుదొడ్ల ను పరిశీలించి శుభ్రత పాటించాలన్నారు. ఇదే రీతిలో అన్ని గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వలసిందిగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఇంటింటా సేకరించిన చెత్తను వృథా చేయకుండా చూడాలన్నారు పరిసరాల పరిశుభ్రత ఉంచినప్పుడు రోగాలు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమామల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచులు ఏపిఎం సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

జనం(గామ) సమస్యలపై స్పందించలేరా..?

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కాంగ్రెస్ నాయకులెవరు పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పొచ్చు. వర్గ పోరులో ఎవరికి వారే ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవడంతో మెజార్టీ ఓటర్లు ఉన్న జనగామ పై ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ శీతకన్ను పెట్టిందనే విమర్శలున్నాయి. శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే అత్యధిక ఓటర్లు ఉన్న మున్సిపాలిటిని కాంగ్రెస్ నాయకులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అంతుపట్టడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు.మొదటి నుండి కూడా పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి పటిష్టమైన ఓటు బ్యాంకు ఉందని గతంలో చాలా సందర్భాల్లో నిరూపితమైంది. అలకార పార్టీ కార్యక్రమాల నిర్వహణ తప్ప ప్రజా సమస్యలపై పెద్దగా స్పందించిన దాఖలాలు లేవనే చెప్పొచ్చు. పట్టణంలో పారిశుద్యం, ట్రాఫిక్ నిర్వహణ, నత్త నడకన నడుస్తున్న అభివృద్ధి పనులు తదితర ప్రజా సమస్యలను కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. మాజీ మంత్రి పొన్నాల కాని, డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి కాని, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు ఆ దిశలో ప్రజలతో కలిసి వారి సమస్యలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ద్వితీయ స్థాయి నాయకులతో పాటు కార్యకర్తల అభిప్రాయం.

సమన్వయం మరిచిన కాంగ్రెస్ నేతలు



విచిత్రంగా నియోజకవర్గ నైసర్గిక స్వరూపం...

ప్రస్తుత జనగామ అసెంబ్లీ నియోజకవర్గ నైసర్గిక స్వరూపమే విచిత్రంగా ఉంటుంది. జనగామ, సిద్దిపేట జిల్లాల్లో విస్తరించి ఉంది. పేరుకే జనగామ నియోజకవర్గం అయినప్పటికీ మెజార్టీ ఓట్లు (పాత చేర్యాల నియోజకవర్గం) సిద్దిపేట జిల్లాలోనే ఉన్నాయి. ప్రస్తుతం జనగామ పట్టణం, మండలంతో పాటు పాత చేర్యాల నియోజకవర్గంలోని బచ్చన్నపేట, నర్మెట,మద్దూరు,చేర్యాలమండలాల్లో విస్తరించి ఉంది. 2009 లో నియోజకవర్గాల పునఃవ్యవస్థీకరణలో భాగంగా చేర్యాల నియోజకవర్గం మొత్తం కనుమరుగై ఆ నియోజకవర్గంలోని ప్రాంతాన్ని కలుపుకొని జనగామ నియోజకవర్గం ఆవిర్భవించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరువాత కొలువుదీరిన కొత్త జిల్లాల నేపథ్యంలో జనగామ ఆ జిల్లాతో పాటు సిద్దిపేట జిల్లాలో విస్తరించి ఉంది. కొత్త మండలాల ఆవిర్భావంలో భాగంగా నర్మెట మండలంలోని తరిగొప్పుల, చేర్యాల మండలంలోని కొమురవెల్లి, మద్దూరు మండలంలోని దూల్మిట్ట నూతన మండలాలుగా ఏర్పడ్డాయి.

సమన్వయం అవసరం...

జనగామ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ పోరును కాసేపు పక్కకు పెట్టి ముగ్గురు నేతలు సమన్వయంతో ముందుకు సాగితేనే వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు పార్టీకి పట్టం కట్టే అవకాశం ఉంది. పరిస్థితులు ఎంతగా కలిసి వచ్చినా నాయకులు కలిసి రాకపోతే ఫలితాలు ఆశించిన దానికంటే భిన్నంగా ఉంటాయనేది వాస్తవమని, ఇప్పటికైనా పొన్నాల, కొమ్మూరి, జంగా వర్గ పోరును పక్కకు పెట్టి సమన్వయంతో కలిసి రావాలని కార్యకర్తలు కోరుతున్నారు.



సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

పడమటి జగన్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

టిఎస్‌పిఎస్సి గ్రూప్‌వన్ పేపర్‌లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన దీక్ష కార్యక్రమానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం ఒక్క నియామకాన్ని కూడా నిబంధనల ప్రకారం చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సిట్టింగ్ జడ్జితో విచా రణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్‌లు నైతిక బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు వెచ్చించి శిక్షణ తీసుకొని కష్టపడి చదివి పరీక్షలు రాస్తే టిఎస్‌పిఎస్సి మాత్రం కోట్ల రూపాయలకు కక్కుర్తి పడి పేపర్ లీకేజ్ చేయడం సిగ్గుచేటని, లక్షల మంది నిరుద్యోగుల గురించి ఆలోచించకుండా సాంకేతిక శాఖ మంత్రి కేటీఆర్ తన చెల్లెలు కవితను లిక్కర్ కుంభ కోణం నుండి బయటకు తప్పించడం కోసం రాష్ట్రాన్ని గాలి కొదిలి స్పెషల్ విమానంలో ఢిల్లీకి పోవడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పరీక్షలు రాసిన నిరుద్యోగులకు లక్ష రూపాయల పరిహారం ఇచ్చి ఇప్పటి నుండి పరీక్ష నిర్వహించే వరకుఅయ్యే ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా ఉపా ధ్యక్షులు దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, పాలకుర్తి, కొడకండ్ల దేవరుప్పుల, తొర్రూర్ మండలాల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, ఉపేందర్, నవీన్ రెడ్డి, పల్లె కుమార్, అయ్యల్లేని రామారావు, పెనుగొండ సోమేశ్వర్,పెంతలమహేందర్, దుంపల సంపత్, అమరేందర్, మహేష్, ప్రతాప్ పాల్గొన్నారు.

జాటోత్ ఠాను నాయక్ 73వ వర్ధంతి వేడుకలు







నవతెలంగాణ-మహబూబాబాద్

భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన లంబాడీల ముద్దుబిడ్డ జాటోత్ ఠాను నాయక్ పోరాట స్ఫూర్తితో గిరిజనులు తమ హక్కుల కోసం ఉద్యమించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న పిలుపు నిచ్చారు. సోమవారం మహబూబాబాద్‌లో ఠాను నాయక్ 73వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నేటి జనగామ జిల్లా ధర్మపురం పడమటి తండాకు చెందిన హేము నాయక్ మంగ్లీ బాయ్ దంపతుల నాలుగవ సంతానం జన్మించారని అన్నారు.నాడు ఉద్యమకారులు తలదాచుకోవడానికి ఊరికి దూరంగా ఉన్న లంబాడీల తండాలలో దాచుకునేవారు. అప్పటి పోలీసులు తండాలకు వెళ్లి చిన్న పిల్లలను మహిళలను చిత్రహింసలు పెట్టినా కూడా వారి జాడ చెప్పక పోయేవారు అన్నారు. సింహం జాటోత్ ఠాను నాయక్ పడమటి తండాలో 85 ఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చిన గొప్ప మహానుభావుడన్నారు. అటువంటి ఠాను నాయక్‌ను మండ్రయి దగ్గర తండాలో అందరూ చూస్తుండగా ఎడ్ల బండికి కట్టివేసి 1950 మార్చి 20వ తేదీన ఎన్‌కౌంటర్ చేసి కాల్చి చంపడం జరిగిందన్నారు. చావుకు భయపడకుండా ఎదురొడ్డి పోరాడినటువంటి అమరుడు ఠాను నాయక్ ఆశయాలను సాధిస్తామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై ఠాను నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకావత్ పద్మాబాయి, అధ్యక్షులు గోడ దిలీప్, గుగులోత్ మాలు నాయక్, గుగులోత్ రాములు నాయక్, బొడ సుమన్ నాయక్, రవికుమార్ నాయక్, మోహన్ నాయక్, భీముడు నాయక్, వాలియా నాయక్ పాల్గొన్నారు.

తాను నాయక్ స్ఫూర్తిని యువత ముందుకు తీసుకెళ్లాలి

జాటోత్ తాను నాయక్ స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆంగోత్ వెంకన్న పిలుపు నిచ్చారు. సోమవారం తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఠాను నాయక్ 73 వర్ధంతి సభలో బానోత్ వెంకన్న నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు ఆంగోతు వెంకన్న మాట్లాడుతూ ఠాను నాయక్ భూమి కోసం భుక్తి కోసం వేటి చాకిరికి వ్యతిరేకంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకుల పట్టి పోరాడిన పోరాటంలో నేలకొరిగారని, అలాంటి ఠాను నాయక్ స్ఫూర్తితో ఈనాటి యువతరం ముందుకు సాగాలని, గిరిజనుల హక్కుల కోసం ఐక్యంగా ఉండి పోరాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు శ్రీను నాయక్, ప్రసాద్ నాయక్, ప్రకాష్ నాయక్, భీముడు నాయక్, లక్ష్మీబాయి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరీ విముక్తి కై పోరాడిన మహనీయులు...

గార్ల : నైజాం నిరంకుశ పాలనలో రాజ కార్లకు వ్యతిరేకంగా దోపిడీ పీడన వెట్టి చాకిరీ నుండి ప్రజలను విముక్తి చేయడానికి ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన మహనీయులు జాటోత్ ఠాను నాయక్ అని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా హరి నాయక్ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట గిరిజన యోధుడు ఠానునాయక్ 73వ వర్ధంతి ని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఠాను నాయక్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నిరంకుశ నిజాం నవాబుకు వ్యతిరేకంగా మొండ్రాయి, ధర్మాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న గిరిజన తండాలలో గిరిజనులను ఏకం చేసి తిరుగుబాటు చేసి ప్రజలకు విముక్తి కల్పించారని అన్నారు. ఠానునాయక్ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ వర్ధంతి సభలో నాయకులు భూక్య పుల్ సింగ్,ఆర్.వీరన్న,రాంబాబు, రాజేష్,రమేష్, సామ్యా తదితరులు ఉన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తొర్రూరులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచు నాయిని మల్లారెడ్డి, ఎంపీటీసీ మడిపల్లి కౌసల్య సోమయ్య, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, కంటి వెలుగు కార్యక్రమ వైద్యాధికారి లెనిన్, ఉప సర్పంచ్ సోమ నరసయ్య, పిహెచ్‌ఎన్ లిల్లీ డెబోరా, ఏఎన్ఎం స్వరూప, స్వాతి, అంగన్వాడి కార్యకర్తలు శోభ, అనసూర్య, పంచాయితీ కార్యదర్శి మహేష్,వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల మాజీ ఎంపిపి గుగులోత్ వెంకన్న కుమారుడు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ సోదరుని కూతురు వివాహం ఈ నెల 18న అంగరంగ వైభవంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగింది. అనంతరం సోమవారం మరిపెడ మండలం తండ ధర్మారంలో రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, యువనేత రవిచంద్ర హాజరై వధూవరులు గుగులోత్ రఘువీర్ నాయక్ లావణ్యలను ఆశీర్వదించారు. ఈ వేడుకకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు, కుడితి మహేందర్ రెడ్డి, షేక్ ఆయూబ్ పాషా, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, మంగపతి రావు, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, వైద్యాధికారి డా. గుగులోత్ రవి, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, తండ ధర్మారం సర్పంచ్ లక్ష్మి లక్పతి, లచ్చతండ సర్పంచ్ గుగులోత్ బీకు, బాలిని ధర్మారం సర్పంచ్ దారా ఆనంద్, జిల్లాకు చెందిన ప్రముఖులు, ప్రజా ప్రతినిదులు, అధికారులు తదితరులు హాజరైయ్యారు.

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమీ లేదు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్‌లో హాత్ సే హాత్ జోడోయాత్రను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను చెబుతూ ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకుంటూ యాత్ర చేయడం జరిగింది. తల్లి సోనియమ్మ విద్యార్థుల బలిదానాలను చూసి చలించిపోయి తెలంగాణను ఇస్తే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకొని బిఆర్ఎస్‌గా మారిందే తప్ప ప్రజల బతుకులు మారింది ఏమీ లేదు. కెసిఆర్ సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తానని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని, రైతుబంధు పేరిట, రైతులకు ఇచ్చేటువంటి సబ్సిడీని ఎత్తివేసి, ఎరువులను విత్తనాల ధరలను అధికంగా పెంచి రైతుల నడ్డి విరిచే కార్యక్రమాన్ని చేస్తున్నదని, రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని మాట ఇచ్చి ఆ మాటను మరిచారన్నారు. ప్రతి మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తానని మాట ఇచ్చి అది ఈనాటి వరకు కార్యరూపం దాల్చలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిఈనాటి వరకు ఇవ్వకుండా మోసం చేసి ఉద్యోగుల యొక్క రిటైర్మెంట్ 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు పెంచడం నిరుద్యోగులకు పాలిట శాపంగా మారిందన్నారు. రైతులకు రుణమాఫీ లక్ష రూపాయలు చేస్తానని చెప్పి ఈనాటి వరకు చేయకపోవడం వలన వారి ఖాతాలలో అప్పు మిత్తితో సహ పెరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వెంటనే రెండు లక్షల రూపాయలను రుణ మాఫీని చేస్తుందని, ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు కట్టుకునే అర్హుల అందరికి 5 లక్షల రూపాయలు ఇస్తుందని, ఇంట్లో అర్హులైన ఇద్దరి వృద్ధులకు 5వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని, రైతుబంధు ఎకరాకు 15వేల రూపాయలు, భూమిలేని నిరుపేదలకు ఉపాధి హామీ కార్డు ఉంటే సంవత్సరానికి 12వేల రూపాయలు ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాబట్టి రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ ఖాన్,చిరగాని సారయ్య, కూరెళ్ళి సతీష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంధసిరి శ్రావణ్, గ్రామ అధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ రెడ్డి, చిట్ల సంపత్, అజ్మీరా రమేష్, బైరు వెంకన్న, కొంతం కోటేశ్వర్, గుండు గోపాల్, సంకేపల్లి నారాయణరెడ్డి, కాటంరాం రెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, పందుల లక్ష్మణ్, కనుకుల రాంబాబు, బుర్ర ధర్మారెడ్డి, బుర్ర నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి, చిలుముల ఉపేందర్, కత్తెరశాల శ్రీను, లక్కాకుల నరసయ్య, పోలేపల్లి సంజీవరెడ్డి, ముంగిశెట్టి వెంకన్న, జల్లే అనిల్, కాటన్ ప్రభాకర్, ఏకాంబరం, ఐలమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పనిభద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ) జిల్లా సహాయ కార్యదర్శి కొడెపాక యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం జరిగినప్పుడు కార్మికులు ఎలాంటి బెనిఫిట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వెలిశాల రాజు, అధ్యక్షుడు ఆకుల శ్రీను, నాయకులు సాంబాబు, ఆంజనేయులు, శివ, తదితరులు పాల్గొన్నారు.

సుజాత విద్యానికేతన్‌లో వరల్డ్ వాటర్ డే వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం వరల్డ్ వాటర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుతోట శాంతారాంకర్ణ అక్సిలరేటింగ్ చేంజ్ టైం టూ (స్ప్రెడ్ ఎడ్యుకేషన్ అబౌట్ ద సిగ్నిఫికేషన్స్ ఆఫ్ క్లీన్ డ్రింకింగ్ వాటర్ అండ్ ద నీడ్ టూ మేనేజ్ ఇట్స్ సప్లై సస్టైనబుల్‌ను పురస్కరించుకొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నీటి బిందువు ఆకృతిలో చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ.వెంకట్, ఈ.ప్రవీణ్, ఎస్.పూర్ణచందర్, పి.వెంకటేశ్వర్లు, అరుణ, జ్యోష్ణ, సంధ్య, సుచిత్ర, శతి, సబిహ, మౌనిక, దేవిక, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.





సీఎం కేసీఆర్‌కు చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



సెర్ప్ సిబ్బందికి పేస్కేల్ జీవోను వి డుదల చేసిన సందర్భంగా మండల కేంద్రంలో శాంతి మండల సమాఖ్య హసన్‌పర్తి ఆ ధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేత పాక సునితరాజు, జడ్పీటీసీ రేణికుంట్ల సునిత ప్రసాద్, వీవోఅధ్యక్షులు, సెర్ప్ సిబ్బంది, వీవో ఏలు, ఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌పై పెట్రోల్‌పోసి చంపుతామని బెదిరింపులు

నవతెలంగాణ-నల్లబెల్లి



తాసిల్దార్ దూలం మంజులను పెట్రోల్ పోసి తగలబెట్టి చంపుతామని మండలంలోని జిల్లా తండాకు చెందిన కొందరు వ్యక్తులు బెదిరించగా రెవెన్యూ అధికారులు భయాందోళనకు గురయ్యారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయమై పత్రాలు సక్రమంగా లేకపోవడంతో తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఆగ్రహించిన కొందరు వ్యక్తులు మహిళ తహసిల్దార్ అని ఆలోచన లేకుండా దుర్భాషలాడుతూ పెట్రోల్ పోసి తగలబెడతామని, ఇప్పటికీ వీరితో నాలుగుసార్లు భూమి రిజిస్ట్రేషన్ గురించి గొడవ చేశారని తహసిల్దార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై రెవెన్యూ అధికారి స్థానిక పోలీసులకు సమాచారం అందించామని అన్నారు. పోలీసులు వచ్చినప్పటికీ వారి సమక్షంలో తహశీల్దార్‌ను చంపుతామని బెదిరించారని తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా మీలో మార్పు రావడం లేదని ఇక్కడి నుండి స్వచ్ఛందంగా వెళ్లిపోవాలని లేకపోతే అదేగతి మీకు పడుతుందని అన్నారన్నారు. ఈ సంఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-చెన్నారావుపేట

టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళం లో చేరుతున్నారని పార్టీలో చేరిన కార్యకర్తలకు అండగా ఉంటా అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ పేరుమండ్ల శ్రీధర్ రెడ్డి, తన అనుచరులు పోలాటి రాంరెడ్డి, పోలాటి రాకేష్,ఎండి.బందేల్లి, రాజనాల రాజిరెడ్డి, పేరుమండ్ల రఘుపతి లతో 200 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారికి కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో చెన్నరావుపేట మండల పార్టీ కన్వీనర్ కంది కష్ణారెడ్డి, ఎంపిపి విజేందర్, జెడ్పిటిసి విజేందర్ రెడ్డి, మహేందర్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, సర్పంచ్ కుండే మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్లు సత్యనారాయణ రెడ్డి, రవి, యువ నాయకుడు కంది కష్ణ చైతన్య రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు బుర్రి తిరుపతి, జున్ను తుల రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కా అశోక్, తూటీ శ్రీనివాస్, క్లస్టర్ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, చైర్మన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండలో సోమవారం శ్రీ చైతన్య మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రిన్సిపాల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజిమెంట్ వరలక్ష్మీ,55 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వరలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్య నందు అభిరుచి కలిగి ఆసక్తితో,క్రమశిక్షణతో ఒక లక్ష్యంతో, ప్రణాళికబద్ధంగా చదివి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వల్ల గత రెండు సంవత్సరాలుగా కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించలేదన్నారు.అనంతరం కళాశాల యాజమాన్యం అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రాజు, తిరుపతి, శివ, మహేందర్, సురేంద్రనాథ్, అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో పిచ్చికుక్కల స్వైర విహారం...

ఒక్కరోజే 10 మందిని కరిచిన పిచ్చి కుక్క

ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ లేక అవస్థలు

నవతెలంగాణ-ఆత్మకూర్



గ్రామాలల్లో పిచ్చి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో ఇళ్లలోకి వెళ్లి దాడి చేస్తూ కరుస్తున్నాయి. ఆత్మకూరు మండల కేంద్రంలో ఒక్కరోజే 10 మందిని కరిచి చికిత్స కోసం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే కుక్కకాటుకు మందులేదని ఎంజీఎం వెళ్లాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. వివిధ గ్రామాలలో రాత్రి వేళల్లో వాహనాల పై ప్రయాణం చేస్తున్న వారిని కుక్కలు వెంబడించి కరుస్తుండడంతో ప్రజలు రాత్రి వేళలో ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.కుక్కలను కంట్రోల్ చేయడంలో అధికారులు,గ్రామపంచాయతీ సిబ్బంది విఫలమవుతున్నారు. కుక్క కాటుకు మందులు సమకూర్చడంలో వైద్య సిబ్బంది పూర్తిగా విఫలం కావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయితీ సిబ్బంది చొరవ తీసుకొని కుక్కలను కంట్రోల్ చేయాలని కోరుకుంటున్నారు. ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు మందులు అందుబాటులో ఉండేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.అదేవిదంగా అన్ని గ్రామాలల్లో కూడా కుక్కలు సైన్య విహారం చేస్తున్నాయి. విద్యార్థులు పాఠశాల,వద్దులు బైటికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి ఏర్పడుతుంది.

ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ఉడుగుల సునీత అధ్యక్షతన ఈజీఎస్ 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో నవంబర్ 2020 నుండి మార్చి 2022 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీబృందాలు ఈనెల 9 నుండి 20వవరకు జీపీల్లో తనిఖీలను నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు పూర్తిచేసుకుని గ్రామంలోని జరిగిన పనులను గురించి ప్రజలకు పూర్తి వివరాలను తెలియజేశారు. ఉపాధి హామీ కార్యక్రమంలో అవకతవకలు చేసిన కార్యదర్శులకు, సహాయకులకు జరిమానా విధించారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యదర్శులు పనులను పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని డిఆర్డిఓ ఎం సంపత్ రావు కోరారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ వాసుమతి, ఎస్టీఎం వేణు, ఎస్పిఎంలు సాంబశివచారి, మౌనిక, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపిఓ కూచనప్రకాష్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు , శ్రమ శక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అంచనాలను వేగంగా రూపొందించాలి



పంటల సందర్శన..గొర్రెకాపరులకు పరామర్శ

నవతెలంగాణ-నర్సంపేట

వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని వేగవంతంగా సర్వే చేసి అంచనాలను రూపొందించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం దుగ్గొండి మండలంలోని రంగాపురం, చాపలబండ, మధిర, మందపల్లి, గోబ్రియాతండ, గిర్నిబావి గ్రామాలలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న, మిరప, మామిడి తోటలను సందర్శించారు. పంట నష్టపరిహారం ఇప్పించి ఆదుకుంటామని రైతులకు భరోస నిచ్చారు.పంట చేతికొచ్చే దశలో వడగండ్ల వాన కురిసి అపారంగా నష్టం వాటిల్లేలా చేయడం పట్ల తీవ్ర విచారణ వ్యక్తం చేశారు.

వెంటనే అధికారులు వెంటనే సమగ్ర సర్వే చేసి నష్టం అంచనాలను రూపొందించాలని వ్యవసాయ, ఉద్యానవన అధికారులకు ఆదేశించారు. ముగ్ధుంపురం గ్రామంలో వడగండ్ల వాన..బలమైన గాలులతో విద్యుత్ స్థంభాలు విరిగిపోయి తెగిపడిన వైర్‌లు మీద పడి గొర్రెలు మృతి చెందగా బాధిత గొర్రెల కాపరిని ఎమ్మెల్యే పరామర్శించారు.

నియోజక వర్గంలో దాదాపు 1500ల విద్యుత్ స్థంభాలు విరిగిపోయాయని, ట్రాన్స్‌ఫర్మర్‌లు కాలిపోయాయని తెలిపారు. విద్యుత్ స్థంభాలను పునరుద్ధరించాలని విద్యుత్‌లో చోటుచేసుకొన్న అంతరాయాన్ని తొలగించే చర్యలు చేపట్టాలని ఏన్పీడీసీఎల్ ఇంజనీరు అధికారుకు సూచించారు. కిందటేడాది కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలపై త్వరలోనే రైతు వేదిక వద్ద పంట నష్టపరిహారం చెక్కులను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్, సర్పంచ్, ఎంపీటీసీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల అభివద్ధి పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులును ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశహాలులో మన ఊరు-మనబడి కార్యక్రమం అభివద్ధి పనులపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్వనితానాజీవాకాడే, డీఈవో వాసంతి, సంబంధిత ఇంజనీరింగ్, ఎస్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రివ్యూ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివద్ధి పను లను మండల స్పెషల్ ఆఫీసర్స్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ ప్రతి పాఠశాల విజిట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా చాలా పాఠశాలల్లో ఖాళీ స్థలాల్లో స్థానిక సర్పంచ్,ఏఈ,హెడ్మాస్టర్ సజనాత్మకంగా ఆలోచించి వారికున్న రిసోర్స్ ఉపయోగించి మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దాలని చెప్పారు.26 మోడల్ స్కూల్స్ లలో ఈనెల 31 వరకు పనులన్ని పూర్తి చేయాలన్నారు.మిగతా పాఠశాలలో మౌలిక వసతుల పనుల్లో వేగం పెంచినట్లయితే ఏప్రిల్ చివరి దశ వరకు అన్ని పనులు పూర్తి చేసుకోవచ్చని కలెక్టర్ సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రం వద్ద యువకుడి న్యూసెన్స్

అమ్మాయితో అసభ్య ప్రవర్తన

మరదలితో అంటూ బుకాయింపు

డ్రగ్ మత్తే దుశ్చర్యకు మూలమనే ఆరోపణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంటర్ పరీక్షా కేంద్రం వద్ద ఓ యువకుడు చేసిన ఆకతాయి పనులతో అక్కడి వారునిశ్చేష్టులయ్యారు. బహిరంగ ప్రదేశంలో అందరూ చూస్తుండగా ఓ అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించడం చూసిన తోటి విద్యార్థులు సిగ్గుతో తలవంచుకున్నారు. అందరు చూస్తుండగా ఏకంగా పరీక్షాకేంద్రంలోకే ఆ అమ్మాయిని లాక్కెల్తూ సరసమాడిన తీరు అక్కడి తోటి అమ్మాయిలను, తల్లిదండ్రు లకు జుగుప్సాకరంగా అనిపించినతీరు అక్కడి వారిని నిశ్చేష్టులను చేసింది. విషయం తెలిసిన కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్ ఆ యువకుడిని అదుపులోకి కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఆ అమ్మాయి తన మరదలే అంటూ బుకాయించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎర్రగట్టుగుట్ట ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం మూడవ సబ్జెక్టు పరీక్ష జరుగుతోంది. అక్కడే ఎంతో మంది అమ్మాయిలు పరీక్ష రాసేందుకు పరీక్షా కేంద్రానికి వస్తున్నారు. అక్కడే ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన కొంత మంది విద్యార్థులు తోటి విద్యార్థినీ (అమ్మాయి)లను ఈవ్ టీజింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు మరో అమ్మాయితో పరీక్షా కేంద్రానికి హాజరై అందరూ చూస్తుండగా ఆ యువకుడు అమ్మాయితో పబ్లిక్‌గా ప్రవర్తించిన తీరు అక్కడి వారిని నిశ్చేష్టులను చేసింది. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్‌కు చేరింది.

దీంతో అప్రమత్తమైన కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్ ఎస్సై రాజుకుమార్‌ను ఘటన స్థలానికి పంపించి పరీక్షా కేంద్రం వద్ద న్యూసెన్స్ చేసిన ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చాడు. పబ్లిక్ ప్లేస్‌లో అదీ అక్కడ వందల సంఖ్యలో అమ్మాయిలు, వారి తల్లిదండ్రుల ముందు



చేసిన ఆ యువకుడి ప్రవర్తన న్యూసెన్స్ కిందకు వస్తుందని ఇన్‌స్పెక్టర్ దయాకర్ తేల్చిచెప్పాడు. అయితే ఆ యువకుడు తనతో ఉన్నది తన మరదలేనని చెప్పాడు. ఇన్‌స్పెక్టర్ ఆ యువకుడిని మందలించి పబ్లిక్‌లో ఇలాంటి ప్రవర్తన సరికాదని నీ ఇంట్లో ఇలాంటి చేష్టలు చేసుకోమని హితవు పలికాడు. ఇన్‌స్పెక్టర్ కౌన్సిలింగ్‌తో తనది తప్పేనని ఇంకో సారి ఇటువంటి చేష్టలు పునరావృతం కాకుండా చూసుకుంటానని ఆ యువకుడు ఇన్‌స్పెక్టర్ దయాకర్‌ను వేడుకున్నాడు. తనను క్షమించి వదలివేయమని కోరడంతో ఇన్‌స్పెక్టర్ వదలివేసినట్లు సమాచారం.

పబ్లిక్ న్యూసెన్స్ నేరం : కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్

జనావాస ప్రాంతాల్లో ఇతరులకు ఇబ్బందికరంగా ప్రవర్తించినా.. మహిళలు, అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన కేసులు తప్పవని ఇన్‌స్పెక్టర్ దయాకర్ హెచ్చరించారు. పరీక్ష రాసే విద్యార్థులు ఇటువంటి న్యూసెన్స్‌కు పాల్పడి తమ జీవితాలను దుర్భరం చేసుకోవద్దని హితవు పలికారు. పరీక్షా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమూహంగా ఉన్నా ఇతర తోటి విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా,హేళనగా మాట్లాడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రం లీక్ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి



బాపూజీ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు నిరసన

నవతెలంగాణ-కాజీపేట

టిఎస్పిఎస్సి ప్రశ్నపత్రం లీక్ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని అనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కాజిపేట్ బాపూజీ నగర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ లో పారదర్శకంగా పరీక్షలు జరుగుతాయనే నమ్మకం ఉండేది, ప్రశ్నా పత్రాలు లీకైనట్లు పోలీసులు గుర్తించడంతో నిరుద్యోగుల్లో నమ్మకం పోయింది.పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న యువత పుస్తకాలను పక్కనబెట్టి రోడ్లపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పే పరిస్థితి ఏర్పడింది. పేపర్‌లీకేజ్ వ్యవహారంలో పాలు పంచుకున్న బడా బాబులను కాపాడుకునేందుకు మంత్రి కేటీఆర్ చిన్న చేపలను బలి చేస్తున్నాడు. ప్రశ్నాపత్రం లీకేజీ విషయంలో ముఖ్యమంత్రి కేసిఆర్,కేటిఆర్ మంత్రులు స్పందించడం లేదను, లిక్కర్ స్కాం నుండి కవితను కాపాడటాని బిజీగా ఉన్నారన్నారు. వెంటనే టిఎస్ పిఎస్ సి బోర్డు ప్రక్షాళనచేసి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేయాలి. ప్రశ్నా పత్రం లీక్ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి, ఘటనపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ చేపట్టాలనీ.మంత్రి కేటీఆర్ ఘటనకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి.విద్యార్థులతో జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ భర్త్ రఫ్ చేయాలన్నారు.అనంతరం ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేసి కాజిపేట పోలీస్ స్టేషన్ కి తరలించారు. 23న హన్మకొండలో కేటిఆర్ పర్యటనను నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ప్రాజస్వామ్య యుతంగా నిరసిస్తూ అడ్డుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ఉపేందర్, రాజు, ఇప్పా శ్రీకాంత్, గరిగే శివ కష్ణ, తుమ్మిడి మానస మధు, గాజుల విజయ్, సంగాల ప్రశాంత్ కుమార్, అరూరి సాంబయ్య, రంగు సుదీర్, మహమ్మద్ హలీం, గుర్రం జ్యోతి అమర్ నాథ్, క్రాంతి భరత్, కొండాశివ, డివిజన్ అధ్యక్షులు పోగుల సంతోష్, బంక సతీష్ యాదవ్, నాగపురి లలిత, మహమ్మద్ రహమతుల్లా, తారల శేఖర్, తోల పవన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్, జిల్లా ఎస్సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థాపకత సమాజాన్ని ప్రోత్సహించాలి

డాక్టర్ బీబీఆర్ మోహన్ రెడ్డి ఉపన్యాసం

నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు సైయంట్ ఎంటర్ప్రెనుర్షిప్ పై ఉపన్యాస కార్యక్రమాన్ని సోమవారం అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ నందు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ బి వి ఆర్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. విశిష్ట ఉపన్యాసం నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి.రమణరావు ప్రారంభోపన్యాసం చేశారు. బివిఆర్ మోహన్ రెడ్డి రచించిన ఇంజినీర్డ్ ఇన్ ఇండియా ఫ్రమ్ డ్రీమ్స్ టు బిలియన్ డాలర్ సైయంట్ అనే పుస్తకం గురించి మాట్లాడారు. అనంతరం డాక్టర్ బివిఆర్ మోహన్ రెడ్డి మాట్లాడు తూ మూడు విషయాలపై ప్రసంగించారు. వ్యవస్థాపకత వ్యవస్థాపకులకు అవకాశాల కొరకు పుస్తకాన్ని రచించడం జరిగిందన్నారు.ఎంట్రప్రెన్యూర్‌షిప్ ద్వారానే ఉద్యోగావకాశాలు లభిస్తాయని, నిట్ వరంగల్ లాంటి మంచి సాంకేతిక సంస్థలు వ్యవస్థాపకతను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 30 వేల మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను సైయంట్ ఎలా దత్తత తీసుకుందనే ఉదాహరణను, వ్యవస్థాపకత సమాజానికి విలువను జోడించగలదో విద్యార్థులు తెలపడం జరిగిందన్నారు. ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడా నికి, ఐఐటి హైదరాబాద్‌లో స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ని ర్మించడానికి తమ సహకరిస్తున్నామన్నారు. అపజయాలు పునరావతం కాకుండా ఉండేందుకు తమ సహకారాలందిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న పలు అత్యాధునిక సాంకేతికతల గురించి మాట్లాడారు.

భవిష్యత్తు తరాల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం

నవతెలంగాణ-కాశిబుగ్గ



భవిష్యత్తు తరాల బాగుకోసం అహర్నిశలు కష్టపడుతున్నట్లు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్‌లో రూ 4 కోట్ల 18 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని తూర్పు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేసి ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో ఫామ్ హౌస్, కోళ్ల ఫారాల్లో పడుకున్నోళ్లకు ప్రజలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. 8ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివద్ధి సంక్షేమంలో దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా నిలబెట్టారని అన్నారు. రూ.1100 కోట్లతో తూర్పులో నిర్మిస్తున్న దేశంలోనే అతిపెద్ద మల్టీస్పెషల్టి హాస్పిటల్ మరి కొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది అన్నారు. నియోజకవర్గంలో ప్రతి కులానికి, మహిళా సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించి అందిస్తున్నట్లు తెలిపారు. రూ.3800కోట్లతో జిల్లాలోనే ఎక్కువ నిధులు తీసుకొచ్చి తూర్పు నియోజకవర్గాన్ని అభివద్ధిలో మొదటి స్థానంలో ఉంచామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు పేదల మధ్య కలెక్టరేట్ తీసుకొచ్చిన ఘనత తనదేనని 75కోట్లతో బస్ స్టేషన్, మోడల్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, మాంసాహారానికి ప్రత్యేక మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్, బిజెపి పార్టీ నుండి పలువురు ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వాస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షుడు గడ్డమీది రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ వెంటనే మంత్రి పదవీ నుంచి తప్పుకోవాలి

నిరసన దీక్షలో రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీపై ఐటీ శాఖ మంత్రి శాఖ మంత్రి కేటీఆర్ నైతిక బాధ్యత వహించి పదవీని నుంచి తప్పుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ గెస్టు ఎదుట ప్రశ్నాపత్రాల లీకేజీపై నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఎంతో ఆశతో రాత్రింభవళ్ల కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధపడగా వారి ఆశలను వమ్ముచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల బాధ్యతను కాంట్రాక్టు ఉద్యోగికి అప్పగించడం ప్రభుత్వం బాధ్యతాహిత్యమన్నారు. 2017లోనే టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నపత్రాల లీకేజీలో ప్రథమ నిందుతుడు రాజశేఖర్ రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగిగా చేరాడన్నారు. తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేయకుండా దానిని బీజేపీని కార్నర్ చేయడం దిగజారుడుతనమే అవుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అసమర్థత వల్లనే నిరుద్యోగ అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. చదువుకున్న యువత భవితవ్యం తేల్చనున్న ప్రశ్నపత్రాల బాధ్యత ఒక కాంట్రాక్టు ఉద్యోగికి అవకాశం ఇవ్వడం వెనుక మీ స్వార్థపూరితం నుంచే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్డెపెల్లి నర్సింగరావు, రేసు శ్రీనివాస్, చుక్క రమేష్, మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి, బాల్నే జగన్, శీలం సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్, గూడూరు సందీప్, పంజాల రాము తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-కాజీపేట



ద్విచక్ర వాహనం అదుపు తప్పి సైన్ బోర్డుకి ఢీకొనడంతో ప్రభుత్వ ఉపాధ్యా యుడు మృతి చెందిన ఘటన కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు క్రాస్లో చోటు చేసుకుంది. కేసుకి సంభందించి మడికొండ ఎస్సై నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, కొత్తూరు గ్రామానికి చెం దిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోజ్య కష్ణ (36) ప్రస్తుతం హనుమకొండ జిల్లా కా జీపేట మండలం మడికొండలో కుటుంబంతో పాటుగా ఉంటూ మహబూబా బాద్ జిల్లా కురవి మండలంలోని గవర్నమెంట్ స్కూల్లో టీచర్ గా విధులు నిర్వర్తి స్తున్నాడు. ఆదివారం రాత్రి వరంగల్‌లో తన బంధువుల ఇంటికి వెళ్ళిన కష్ణ రాత్రి 11గంటల ప్రాంతంలో తిరిగి మడికొండకు బయలుదేరాడన్నారు. మార్గమధ్యలో భట్టుపల్లి దాటి అమ్మవారిపేట శివారు క్రాస్ వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న సైన్ బోర్డ్ ని ఢీకొట్టడంతో బైక్ తో సహ పక్కనే ఉన్న చెట్ల పొదల్లో పడిపోయినట్లు తెలుస్తుందన్నారు. రాత్రంతా చెట్ల పొదల్లోనే పడివున్నకష్ణను ఉదయం స్థానికులు గుర్తించే సమయానికి మృతిచెంది ఉన్నాడని, వారు ఇచ్చిన సమాచారంతో మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కి తరలించామని తెలిపారు. మతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం : ఎమ్మెల్యే చల్లా





నవతెలంగాణ-దామెర

వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు . దామెర మండలంలోని దుర్గంపేట , ఊరుగొండ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వర్షానికి ధ్వంసం అయిన మొక్కజొన్న, వరి ,కర్బూజా ,పుచ్చా ఇతర కూరగాయ పంటలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షంతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని తెలిపారు రైతులు ఎవరు కూడా మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యంగా ఉండాలని రైతులను కోరారు రైతన్నలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని అన్నారు .జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయాలని కలెక్టర్ తో మాట్లాడానని తెలిపారు .పంటల నష్టాలను అధికారులు రైతుల వారీగా సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, పిఎసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, గ్రామ సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

సంగెం : ప్రకతి వైపరీత్యాల వల్ల సంభవించే కష్ట,నష్టాలకు రైతులు అధైర్య పడద్దని, గుండె నిబ్బరం చేసుకొని ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని వంజరపల్లి,పల్లారుగూడ గ్రామాలలో దెబ్బతిన్న వరి, మొక్క జొన్న, మిర్చి,మామిడి తోటలను సంబంధిత అధికారులతో ఆయన సోమవారం ఉదయం పరిశీలించారు.పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా కల్పించారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నారు. పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రాజరాజేశ్వర రైస్ మిల్లులో తడిచిన ఐకెపి వడ్లను పరిశీలించారు మిల్లు పైభాగం కొట్టుకపోవటంతో మిల్లులో ఉన్న వడ్లన్నీ తడిసి ముద్దయ్యాయి దాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మిల్లు యజమాని శంకర్రావును అధైర్య పడద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మండల రైతు సమన్వయకమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, సర్పంచులు పెంతల స్రవంతి అనిల్, కక్కెర్ల కుమారస్వామి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఏవో యాకయ్య, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : వీదురు గాలులతో కూడిన వడగళ్ల వాన దెబ్బకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకుంటాం అండగా నిలుస్తామని..ఎవరు అధైర్యపడద్దని పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. సోమవారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి,అక్కంపేట, చౌళ్లపల్లి, అగ్రంపహాడ్ గ్రామాలలో వందలాది ఎకరాలు మొక్కజొన్న పంట దెబ్బతిన్న వాటిని రైతులు, అధికారులతో కలిసి పరిశీలించారు. వెంటనే నష్టపోయిన పంటలను సర్వే చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.భారీగా ఆత్మకూరు మండలంలో మొక్కజొన్న,కీరాదోస, బొప్పాయి, టమాటా, మిర్చి పంటలు దెబ్బతిన్నాయని వాటిని అంచనా వేసి వెంటనే నివేదిక ఇవ్వాలని వ్యవసాయ శాఖకు సూచించారు. ముఖ్యమంత్రి దష్టికి తీసుకుపోయి ప్రభుత్వం నుండి పంటనష్ట పరిహారం అందేలా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.ఎవరు ఆందోళన చెందవద్దని మీకు నేను అండగా ఉంటా అన్ని విధాలుగా ఆదుకుంటానని రైతు కుటుంబాలకు హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంట సర్వేతో పటు పంటలకు వాడవలసిన క్రిమి సంహార మందులు,సూచనలు అందిస్తూ ఉండాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే వారి పై చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ అధికారులు మండలంలో సర్వే చేసి అకాల వర్షం దెబ్బకు ధ్వంసం అయిన గహాల బాధితుల వివరాలతో పటు పాక్షికంగా దెబ్బతిన్న గహాల వివరాలను కూడా అందించాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు.ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పూర్తి సమాచారం సేకరించి నాకు వెంటనే అందచేయాలని అన్నారు. ఎవరికీ ఏపద వచ్చిన నేను అందుబాటులో ఉంటానని నా దష్టికి తీసుకొచ్చిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ సుమలత రజినీకర్,మండల రైతు బంధు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ల రవీందర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి,ఏఎంసీ చైర్మన్ గొల్లపైన రాధ రవియాదవ్,స్థానిక సర్పంచ్ మాదాసి రజిత-రమేష్,జడ్పిటిసి కక్కెర్ల రాధికా రాజు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోల్లోజు కుమారస్వామి,అక్కంపేట సర్పంచ్ ఎన్కతాళ్ళ విజయఅంశాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కూస కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి దేవరాజు,మండల నాయకులు వేముల నవీన్, ముల్కరాజు, సుగుణాకర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.